
ఆంధ్రసచిత్రవారపత్రిక



9-8-74





రామారావు, నాగయ్యతో,
కాంతారావు, నాగేశ్వరరావు
ప్రభృతి నటులతో రంగారావు

శ్రీ ఎస్. వి. రంగారావు సినీమాలన్నీ మణి పూసలు. అందులో ప్రేక్షకులను మెస్మరైజు చేసిన మాయాబజారు ఉన్నాయి. చకితులను చేసిన బాలనాగమ్మ ఉన్నాయి. ముగ్ధులను చేసిన బంగారుపాప ఉన్నాయి. మెప్పించిన నమ్మిన బంట్లూ వున్నాయి. అదో ప్రత్యేకత. [తెరమీద తెర వెనుక 23-8-63 ఆంధ్ర సచిత్ర వార పత్రిక.]








నట సార్వభౌముని
తెర జీవితంలో
కొన్ని మరపురాని
దృశ్యాలు




మరపురాని క్షణాలు!
మీరెలా ఉండాలనుకుంటారో బిన్నీకి తెలుసు
మీ అభిష్టానికి
అనుకూలంగా మీ
పనులలో తోడ్పడే
ఉత్తేజపూరితమైన
రకరకాల టెరీన్
బ్లెండ్లను బిన్నీ
సమర్పిస్తోంది. ముఖ్యంగా
మరపురాని మధుర
క్షణాలకు అనువైనది.
బిన్నీ TERENE ® బ్లెండ్స్
® ఇది కేఫ యొక్క రిజిస్టర్డ్ ట్రేడ్‌మార్క్
మేము చాలా మారి పోయినాము—మీ లాగానే
మీరెలా ఉండాలను!

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 – 1972)
శుక్రవారం : 9–8–'74
శ్రీ ఆనందనామ సం. శ్రావణమాస బ. షష్ఠి
సంపుటము : 67 సంచిక 50
సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-3.
సంవత్సర చందా — రు. 31–20 పై.
ఆరుమాసాల చందా — రు. 15–60 పై.
విడి ప్రతి వెల 55 పైసలు

విషయానుక్రమణిక

ముఖచిత్రం : ... మూవీస్ చిత్రంలో ..., వాణిశ్రీ

కథలు :

బావా బావా పన్నీరు (పెద్దకథ)... 8
ఒక్క మనిషి నవ్వాడేం? ... 13
మధ్యరకం మనిషి ... 19
మట్టి గోడలు ... 32

సీరియల్ కథలు :

అన్నపూర్ణ ... 26
అతకని అనుబంధాలు ... 38

వ్యాసాలు, శీర్షికలు :

యస్. వి. రంగారావు తెర జీవితంలో కొన్ని దృశ్యాలు—2, ఉత్తరాలు, లోకం పోకడ—5, ధర్మపథం, అరుదైన మహానటుడు — 6, సౌలాక్షుని డైరీ, పారసలం—7, చిన్నారి చిలిపి చేష్టలు — 11, డాక్టర్ సలహాలు — 12, కాలిపోతున్నాను(గేయం)-14, ప్రశ్నావళి-18, సినిమా — 22, "స్ట్రైకింగ్" కాదు "స్ట్రింగ్"—28, ఆవేదన (గేయం)—33.

ఉత్తరాలు

రెండుపువ్వులు సీరియల్

నా నవల ప్రచురించినందుకు కృతజ్ఞతలు. ఈ ''రెండు పువ్వులు'' నేను యింతవరకూ వ్రాసియున్న నవలలన్నింటిలోకి ఆఖరి దైనప్పటికీ, ప్రచురింపబడిన వాటిలో మటుకు మొట్టమొదటిది. నా మొదటి నవలను, నా తల్లిదండ్రులు శ్రీ పోశినశెట్టి జగన్నాధం, శ్రీమతి సుబ్బలక్ష్మిగార్లకు ప్రేమతో, భక్తితో, అంతకుమించిన భాషకందని మరేదో భావనతో అంకితమిస్తున్నాను.

''రాధ'', హైదరాబాద్.

* * *

పత్రికలో వెలువడే ''రెండు పువ్వులు'' సీరియల్ చాలా బాగా సాగుతుంది. ఉద్యోగం నిమిత్తమై ఢిల్లీలో వుండి అక్కడి వాతావరణ మోజులోపడి, తల్లిదండ్రుల్నీ మన ఆచార వ్యవహారాలనీ అసహ్యించుకొనే మధును చూస్తువుంటే ''పొరుగింటి పుల్లకూర రుచి'' అన్న సామెత గుర్తు కొస్తుంది.

—కె. దుర్గా రవీంద్ర (హైదరాబాద్)

మరో తెలుగోడి గోడు

''19—7—74'' పత్రికలో పిప్పళ్ల సూర్య ప్రకాశరావుగారు వ్రాసిన ''ప్రవాసాంధ్రులు పొలిటిక్సు లేక మరో తెలుగోడిగోడు'' రూర్కెలాలోని ప్రవాసాంధ్రుల యొక్క ఇక్కట్లు కళ్లకు కట్టినట్లుగా వ్రాసినందులకు రచయితకు మా ధన్యవాదాలు.

పి. సుధాకర్, పి. రాధ, బి. బాల(కొవ్వూరు)

సి ని మా

మీ (మా) పత్రికలో శ్రీనివాస్ రాస్తున్న సినిమా విశేషాలు అంత పక్షపాత బుద్ధిగా ఎందుకుంటున్నాయో తెలియుటలేదు. దీన్నిబట్టి శ్రీనివాస్ శోభన్‌బాంబు (బాబు) అభిమాని అని తెలియుచున్నది. భారత్ ''కృష్ణ'' గూర్చి కొంచెం కూడ బాగా వ్రాయుట లేదు. శోభన్‌బాబు సినిమాలు అన్ని నెలరోజులలో వెళ్లిపోవుచున్నవి కదా! అయినా వాటిని పొగుడుటేమి? ఇకనుండి మీ పత్రికలో సినిమావిశేషాలు జాగ్రత్తగా ఉంటాయని తలుస్తాను. ఈ ఉత్తరం తప్పక ప్రచురిస్తారని ఆశిస్తున్నాను.


—జె. మోహన్‌కుమార్ (కాకినాడ)

ముఖ చిత్రం

''19—7—74 నాటి ఆంధ్రపత్రిక 'విధబాల' ముఖచిత్రంలో సర్వాంగ సుందరంగా వెలువడింది. ''ఇంటర్వ్యూ'' కథ నేటి యువకులకు

[46 వ పేజీ చూడండి]

—లోకం పోకడ— ఊమెన్—



నిజమైన అతిథి

ధర్మపథం

బులుసు వెంకటరమణయ్య



ఇంటికెవరయినా చుట్టాలు గాని, స్నేహితులు గాని, ఇతరులెవరయినా గాని వచ్చారంటే సామాన్యంగా "గెస్టు" వచ్చినట్లు చెప్పుకుంటాం. ఆ ఇంగ్లీషు మాటకు మనభాషలో అతిధి అని అర్థం!

మరో విధంగా ఆలోచిస్తే 'అ + తిథిః — అతిథిః' అంటే — అనుకోకుండా ఆ దినం వచ్చినవాడు "అతిథి" అని అర్థం. అనుకోకుండా వచ్చిన క్రొత్తవారిని 'అతిథి' అని పిలవడం పరిపాటి.

క్రొత్తగా ఇంటికి వచ్చినవారి ఊరూ, పేరూ మనకు తెలియవు. అతని గోత్రం యేమిటో, అతని పరిస్థితు లెట్టివో తెలియదు.

అట్టివాడే అసలైన అతిథి.

అతిథి లక్షణం ఇట్లు చెప్పబడింది—

'యస్య న జ్ఞాయతే నామ
న చ గోత్రం న చ స్థితిః,
అకస్మాత్ గృహ మాయాతః
సో తిథిః ప్రోచ్యతే బుధైః.'

ఎవరిపేరుగాని, గోత్రంగాని, స్థితిగతులు గాని, మనకు తెలియవో, అకస్మాత్తుగా — అంటే అనుకోకుండా మన యింటికి వచ్చిన ఆ వ్యక్తియే అతిథి అని పెద్దల నిర్ణయమని దీని అభిప్రాయం.

అట్టి అతిథిని మనం తప్పకుండా గౌరవించవలసి ఉంటుంది.

తెలిసినవారు ఇంటికి వస్తే వారిని గౌరవించడం, బంధుమిత్రులను ఆదరించడం గౌరవంలోకి లెక్కరాదు.

వారిని గౌరవించకపోతే ఏ మనుకుంటారో అని ఆ భయంవల్ల కూడా వారిని గౌరవించడం జరిగినా జరగవచ్చు.

అపరిచితులను గౌరవించడమే గొప్ప ఆదరణగా భావించాలి.

భారతీయుల సంప్రదాయాల్లో ప్రధానమైనది ఇదే!

అరుదైన 'మహానటుడు'

1946 లో వరూధిని చిత్రం విడుదలయినప్పుడు, అందులో ప్రవరాఖ్యుడుగా నటించిన కొత్తనటుడిని అందరూ ముఖ్యంగా నిర్మాతలు —నోరు చప్పరించారు. కాని అదేనటుడు ఆత్మవిశ్వాసంతో, స్వయం ప్రతిభతో ఒక్కోమెట్టు అధిగమించి దాదాపు మూడుదశాబ్దాలపాటు దక్షిణభారత చలన చిత్రరంగంలో దేదీప్యమానంగా వెలుగొంది, ప్రేక్షకుల హృదయాలలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకో గలిగాడు. అలాంటి మహానటుడు కన్నుమూశాడని విన్నప్పుడు, ఆయన అభిమానులకు, కళారాధకులకు, కళాభిమానులకు తాము ఏదో విలువయిన వస్తువును పోగొట్టుకున్నామని పించింది. ఆ విలువయిన వస్తువే ఎస్. వి. రంగారావు.

వెన్నతో పెట్టిన విద్య

కృష్ణాజిల్లా నూజివీడులో జన్మించిన శ్రీ రంగారావుకు పాఠశాల రోజుల్లోనే లలితకళల మీద మోజు అధికంగా వుండేది. ఇంట్లో పెద్దవారు తిడుతున్నాసరే చాటుమాటుగా నాటకాలు చూడటం, నాటకాలలో చిన్న చిన్న వేషాలు వేయడం అలవాటు చేసుకున్నాడు. ఒకసారి పాఠశాలలో ఒక నాటకంలో ఆయన ధరించిన పిల్ల మాంత్రికుడివేషం ఇటు విద్యార్థులనుంచే కాకుండా అటు అధ్యాపకులనుంచి కూడా ప్రశంసలకు గురిఅయింది విచిత్ర మేమిటంటే చలన చిత్రరంగంలో కూడా అదే రకమయిన వేషం ఆయనకు సుస్థిరమయినస్థానాన్ని సంపాదించి పెట్టింది. "జై పాతాళ భైరవీ" అనే నినాదాన్ని, ఆ నినాదంచేసిన వ్యక్తి విగ్రహాన్ని, తెలుగు ప్రజలు ఏనాటికీ మరచిపోలేరు. 1946 లో ప్రయత్నం అంతగా ఫలించకపోయేసరికి నిరాశచెంది ఇంటికి పోయిన శ్రీ రంగారావు మళ్లీ 1948 లో మద్రాసు చేరుకొని సినిమాలలో ప్రయత్నాలు ప్రారంభించారు. మిత్రులప్రోత్సాహంవల్ల నయితేనేమి, స్వయంకృషి వల్లనయితేనేమి ఆయనకు "షావుకారు"లో రంగడి పాత్ర లభించింది. ఆ పాత్రను ఆయన అమోఘంగా పోషించి మిగతా నిర్మాతల దృష్టిలోపడ్డారు. అప్పటి నుంచి ఆయన దశమారిందనే చెప్పాలి. 'బంగారు పాప' ఆయనకు అజరామరత్వాన్ని ప్రసాదించింది. మాయాబజారులో ఘటోత్కచుడిగా' వియ్యాలవారి విందు'తో ప్రేక్షకులకు తన నటనలో గల సత్తా ఏమిటో ఆయన చవిచూపించారు.

మంచి మనసుగల మనిషిగా, రవుడీగా, మధ్యతరగతి కుటుంబీకునిగా, సంపన్నునిగా ఆయన ఏ పాత్ర ధరించినా ఆ పాత్రకు సహజత్వం, సజీవత్వం సిద్ధించేది. రూపవాణినుంచి ఆయన డైలాగు విన్పించినప్పుడల్లా ప్రేక్షకులకరతాళ ధ్వనులకు లెక్కవుండేదికాదు.

పాక్షిక గ్రహణం

తెలుగుతెర కొన్నాళ్లపాటు ఆయనను దూరం చేసుకొన్నది. చాలామంది ప్రముఖ తెలుగు నటీనటుల మాదిరిగానే ఆయనకు కూడా ఒకదశలో పాక్షిక గ్రహణం పట్టింది. కాని అది కూడా ఆయనకు సదవకాశమే అయింది. తమిళ చలన చిత్రరంగంలో ఆయనకు ఆదశలో గిరాకీ పెరిగిపోయింది. లెక్కలేనన్ని తమిళ చిత్రాలలో ఆయన క్యారెక్టర్ యాక్టర్‌గా నటించి తమిళుల మన్ననలకు విశేషంగా పాత్ర మయ్యారు. గ్రహణం పోయి తిరిగి తెలుగుతెరకు వచ్చిన తర్వాత 'పోరా డింగరీ'' అంటూ ముందుకు ఛేదించుకొనిపోయి విజయంమీద విజయం సాధించిన రంగారావు చివరకు మృత్యువు చేతిలో ఓడిపోక తప్పలేదు. నటచక్రవర్తిగా పేరుపొందినా అంతకన్నా పెద్ద బిరుదుకు అర్హుడయినరంగారావు తన నటనతో, డైలాగులతో ఒక ప్రత్యేకతను సంతరించుకొన్నారు. ఇది నూటికి కోటికి ఒకరిద్దరికి సాధ్యమయ్యేపని. నటుడుగా ప్రజలనుంచి నూటికి నూరు మార్కులు సంపాదించుకున్న రంగారావు నిర్మాతగా ప్రభుత్వం నుంచి బంగారు (బాంధవ్యాలు), రజత (చదరంగం) నంది విగ్రహాలను పొంది అరుదయిన మహానటుడిగానే కాకుండా అరుదయిన చిత్రాల నిర్మాతగాకూడా పేరు తెచ్చుకున్నారు. ఆయన పేరు పొడి అక్షరాలలోయస్. వీ. అయినా, ఆయన యశస్వి.

—వి ఆర్

* పాలాక్షుని డైరీ *

వైద్య కళాశాల హాస్టల్‌లో అత్యాచారమా!


జూన్ 30 వ తేదీన సిమ్లాలోని ఓ మెడికల్ కాలేజికి చెందిన హాస్టల్లో ఓ రూములో 18 ఏళ్ల లతాదేవి అనే ఒకామెను పోలీసులు కనుగొన్నారట. ఆమె తననో ఆరుగురు వైద్య విద్యార్థులు బలవంతంగా ఎత్తుకుపోయి పాడుచేశారని పోలీసు రిపోర్టిచ్చి, జులై ఆరవతేదీన ఆ రిపోర్టు అబద్ధమనీ, పోలీసుల బలవంతంమీద తానావిధంగా రిపోర్టివ్వాల్సొచ్చిందని, తన నెవరూ ఎత్తుకుపోడంగానీ, బలాత్కరించడం గానీ చేయలేదనీ అన్నదట మరి 'ఆస్థితి'లోహాస్టలు రూములో ఎందుకున్నట్టు. గాడ్నోస్!

టికెట్టు లేని వారికి స్టేషన్!

టిక్కట్లు లేకుండా ప్రయాణించేసే వారివల్ల రైల్వేశాఖకు ఏటా 20 కోట్ల రూపాయలు నష్టం వస్తోందట. కాన్పూరుకు చెందిన జైహింగ్ అని వూరు సమీపంలో టిక్కట్టు లేని ప్రయాణికులు వాడిగ్గా రైలును ఒకచోటగొలుసులాగి ఆపేస్తున్నారట. అక్కడ టిక్కట్టులేనివారు ఎక్కడం, దిగడం జోరుగా జరుగుతోందట. ఈ విషయం ఇండియన్ రైల్వేల వాలంటరీ హెల్ప్ కమిటీ చైర్మన్ మిస్టర్ తులసీదాస్ జాదవ్ అన్నారట. అలాంటి స్టేషను మనం కూడా వోటిపెడ్తేనో!!

వంటనూనెలో మోటారుమడ్డినూనెకల్తీ!

ఉపయోగించిన మోటారు మడ్డి నూనెలను తీసి, శుద్ధి పరచి వంటకుపయోగించుకునే నూనెలలో కలుపుతున్నారని, కల్తీనూనెలు చాలా ప్రమాద కరాలుగా తయారయ్యాయనీ కన్స్యూమర్ కౌన్సిల్ (కొనే వారి సంఘం అనవచ్చా!) కేంద్ర ప్రభుత్వం పెట్రోలియం శాఖకు రాసిందట



తమ్ముని తుపాకిగురికి అక్కబలి

పొదనూరు మెట్టూరుకు చెందిన 17 ఏళ్ల మణికంధన్ అనే కుర్రాడు తనతండ్రిగారి తుపాకీ తీసుకుని గురినేర్చుకుంటుండగా ప్రమాద వశాత్తూ అది డామ్మని పేలిందట. అదే సమయానికి అటొచ్చిన అతని అక్క 20 ఏళ్ల వాసగి గుండెల్లో దూచుకుపోయిందట. వాసగి ఆసుపత్రిలో చన్నిపోయిందట—ఇది జులై 8 న జరిగింది.

ఎలుకల్ని తింటే ఉబ్బసం పోతుందా!

దక్షిణ తాయివాన్‌కు చెందిన 69 ఏళ్ల ఛాంగ్ సొయ్యు అని ఆయన తన ఉబ్బసరోగం తగ్గడానికి అప్పుడే పుట్టిన ఓ ఆరు బుజ్జి బుజ్జి ఎలుకలను గుటుక్కున మింగేశాడట. ఈ సంగతాయనో విలేఖరికి చెపుతూ మొదట్లో తాను ఎలుక పిల్లలను ఆకుల్లో చుట్టి గుటుక్కున మింగేవాడిననీ ఆ వెనువెంట బోలెడు నీళ్లు త్రాగాల్సి వచ్చిందనీ అంటూ "ఇప్పుడయితేనేరుగా మింగిస్తాను" అన్నాడట. తానేగాక, తన కొడుకు కూడా వుబ్బసం తగ్గడానికి ఎలుక పిల్లల్ని మింగుతున్నట్టు చెప్పాడట. అయితే యీ ఎలుక పిల్లల్ని గుటకాయిస్వాహా చేయడం మందు తమ కెవ్వరు చెప్పారో మాత్రం గుర్తు లేదన్నాడటాయన—హార్రీ! ఎలకల్నితింటే ఎందుకైనా మంచిది—లెట్స్‌స్టార్ట్!!

హత్యాకేంద్రాలు!

వీధుల్లో అరక్ (మద్యం) అమ్మడమేమిటని, నడిరోడ్డుమీద అమ్మడాన్ని ఆర్. యస్. పురంలో 52 ఏళ్ల మహాలింగం అనే ఆయన్ను ఆ వ్యాపారులు కొంతమంది చేరి మొన్న 5 వ తేదీన నడిరోడ్డుమీద పట్టీకున పొడిచి చంపివేశారట. తిల్లుంగపాలాయం అనే వూరిలో మూసేసున్న అరక్ కొట్టువద్దకుకొందరు వెళ్లేసరికా కొట్టు యజమాని తనషాపును మూసేసినట్టు ఆపూటకిక వ్యాపారంలేనట్టు చెప్పాడట. దాంతో కొనడానికి వచ్చిన వారికి కోపంవచ్చి ఆ షాపతన్ని పొడిచి చంపివేశారట.

లాభంకోసంచూస్తే రోగమొచ్చింది!

హిందూ దేశంలోని తేనెటీగలు చాలా ఆరోగ్యమయినవని అయితే ఒక సంవత్సరానికి ఓ తేనె పట్టులో నాలుగు కిలోల తేనె మాత్రమే యిస్తాయని, అదే యునైటెడ్ స్టేట్స్ తేనెటీగలయితే సంవత్సరానికి 15 కిలోల తేనె యిస్తాయని, అయితే యీ ఆశవల్ల మహారాష్ట్ర, పంజాబు రాష్ట్రాలు యీ యునైటెట్ స్టేట్స్ తేనెటీగలు దిగుమతి చేసుకున్నాయని, ఆ తేనెటీగలతోపాటు "బాసిల్లస్‌లార్వీ" అనే జబ్బును కూడా దిగుమతి చేసుకున్నారని మనదేశం ఎగ్రికల్చరల్ సైంటిస్ట్లు అన్నారట. మనదేశపు తేనెటీగలకు అస్సలు ఏరోగాలూ లేవట. యునైడ్‌స్టేట్స్‌నుంచి దిగుమతి అయిన తేనెటీగల

(46 వ పేజీ చూడండి)

వారఫలం

—మహేష్—

9–8–1974 శుక్రవారం మొదలు
15–8–1974 గురువారం వరకు

మేషం :— వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. ప్రయాణాలు బాగుంటాయి. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. సంతోషకరమైన వార్తలను వింటారు.

వృషభం :— మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. వారం మధ్యలో మీ కార్యక్రమాలు బాగుంటాయి. వృత్తిలో ఆదాయం బాగుంటుంది. ఇతరులతో కలసిచేసే వ్యాపారాలు లాభించగలవు స్త్రీలకు—కుటుంబవ్యవహారాలు బాగుంటాయి. మీ తాలూకు వస్తువులు పోవచ్చును.

మిధునం :— మీ కార్యక్రమాలు నిరాటంకంగా నెరవేరతాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు. వారం మధ్యలో వ్యతిరేకమైన వార్తలను వింటారు. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. వారం ఆఖరులో వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. స్త్రీలకు—ఆరోగ్యం బాగుండదు. సాహిత్య కళారంగాల్లో మీ కృషి రాణిస్తుంది.

కర్కాటకం:— అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. ప్రయాణాలు ఫలిస్తాయి. రావలసిన డబ్బు అందుతుంది. మిత్రుల సహాయం లభిస్తుంది. వారం ఆఖరులో మీ తాలూకు మనుష్యులే మిమ్మల్ని వ్యతిరేకిస్తారు. స్త్రీలకు కుటుంబ వ్యవహారాల్లో శ్రమకలుగుతుంది. సాటి వారిలో గౌరవం లభిస్తుంది.

సింహం :— వ్యాపారంలో అనుకూల వార్తలను వింటారు. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు. స్త్రీలకు ఆరోగ్యం బాగుంటుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

కన్య :— వృత్తిలో శ్రమ కలుగుతుంది. సాహసిక వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వారం మధ్యలో ప్రయాణాలు ఫలిస్తాయి. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. వ్యాపారంలో ప్రయోజనం గల వ్యక్తులను కల్సుకొంటారు. స్త్రీలకు—

వారఫలం

కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. పుణ్యకార్యాలు చేస్తారు.

తుల :— మీ ప్రయత్నాలు సులువుగా నెరవేరతాయి. పోటీవారిలో గౌరవం లభిస్తుంది. వారం మధ్యలో ఆందోళన కలుగుతుంది. చేజిక్కిన అవకాశాలు కూడా జారిపోవచ్చును. వారం ఆఖరులో మీ కార్యక్రమాలు బాగుంటాయి. స్త్రీలకు— ఆరోగ్యం బాగుండదు. విలాస వస్తువులు కొంటారు.

వృశ్చికం :— మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. రావలసిన డబ్బు అందుతుంది. ప్రయోజనంగల పరిచయాలు ఏర్పడుతాయి. వారం ఆఖరులో అనవసరమైన శ్రమ కలుగుతుంది. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు.

ధనుస్సు :— వృత్తి వ్యాపారాలు లాభదాయకంగా ఉంటాయి. ప్రయాణాలు ఫలిస్తాయి. పోటీవారితో వాద ప్రతివాదాలు తగవు. ఇతరుల నిమిత్తం శ్రమకు గురికాలగలరు. వారం ఆఖరులో ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. దైవకార్యాలు నెరవేరతాయి.

మకరం :— మీ కార్యక్రమాలు హడావుడిగా ఉంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. నూతన వ్యవహారాలు బాగుంటాయి. వారం ఆఖరులో మీరు తలచుకొనేది ఒకటి జరిగేది మరొకటి కావచ్చును. స్త్రీలకు పుణ్యకార్యాలు చేస్తారు. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

కుంభం :— వ్యాపార విస్తరణ ప్రయత్నాల బాగుంటాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. మీమంచితనమే మీకు ఇబ్బందిని కలిగిస్తుంది. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మీనం :— మీ శ్రమకుతగిన ఫలితం లభిస్తుంది నూతన వ్యవహారాలు బాగుంటాయి. మిత్రులు సహాయం చేస్తారు. సాహసిక వ్యవహారాల లాభిస్తాయి. వారం ఆఖరులో ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు స్త్రీలకు కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి దైవకార్యాలు నెరవేరతాయి.

బావా బావా పన్నీరు

పాలడుగు వెంకటేశ్వరరావు

(గత సంచిక తరువాయి)

'పెట్టుకో నాయనా. నాకేం భయం? మా రాజభూషణరావుగారు వస్తే నువ్వూ నీకేసు పునఃపుని ఎగిరిపోరూ ? నిన్నుచూస్తే నాకంటె అమాయకుళ్ళావున్నావు. లేకపోతే ఏమిటీ ప్రశ్నట ? ఇటువంటి వాడివి ఈ పట్నంలో ఎలా బ్రతుకుతున్నావు ?' అనుకుని నవ్వునాపుకున్నాను.

'ఏమండి ? ఏం మాట్లాడరు ? కేసు రాయనా ? సీరియస్ అవుతుంది'

ఫకాల్న నవ్వాను.

అతను తెల్లమొహంవేసి 'భలేవారిలా వున్నారే ?' అన్నాడు.

'మీరూ భలేవారిలా ఉన్నారండి' అన్నాను.

'ఏమిటీధైర్యం? నా పదిహేనేళ్ళ సర్వీసులో ఎప్పుడూ చూడలేదు. ఇంతకీ కేసు రాయమంటారా ? సీరియ...'

'రాయండి' అన్నాను మొండిగా.

'సరే చెప్పండి' అని అన్నీ అడిగాడు. చెప్పాను. పేరు, వూరు, చిరునామా అన్నీ అడిగి రాసుకుని కొన్ని కాగితాలు పూర్తిచేసి సంతకం పెట్టమన్నాడు. పరాపరా అడిగిన చోటల్లా పెట్టాను. నాకేం భయమా ?!

అతను జాలిగా నావంక చూసి, 'అక్కడ కూర్చోండి. మా తో చెప్పకుండా మీరు ఎక్కడికీ కదల్టానికి వీలులేదు. మీరు అదృష్టవంతులు. ఇవాళ మా ఆఫీసరుగారు లేరు. ఉంటే ఇప్పుడే మిమ్మల్ని జైలుకి పంపేవాళ్ళము' అన్నాడు.

'నీమాటలు ఎంతసేపులే. మా రాజభూషణంగారు రా రా ఇప్పుడు' అనుకుని అక్కడే కూర్చున్నాను మొండిగా. మొండివాడు రాజుకంటె బలవంతుడన్నారు.

పదయింది.

పన్నెండయింది. వాళ్ళు కాఫీలకి వెళ్ళిన్నారు.

ఏడీ సూరిబావ ! ?

నాలుగున్నరయింది.

'అతను' మరల పిలిచాడు. 'ఏమండీ?'

'ఏమండీ ?'

'మాఆఫీసు మూసివేస్తున్నాము. మరల ఉదయం వస్తాము. జామీను కట్టారా ? లేకుంటే రాత్రల్లా ఈ గదిలో కుర్చుంటారా ?' అన్నాడు.

'ఎంత కట్టాలి ?'

'యాభయి రూపాయలు.'

'లేకపోతే...'

'మిమ్మల్ని ఇందులో పెట్టి తాళం వేసి వెళ్తాము పాపం. మీరు ప్రొద్దుట్నించి మంచినీళ్లయినా ముట్టలేదు అనుకుంటాను.'

'ముట్టను.'

'మరి... !'

'అది నాపద్ధతి. ఆహారం.'

'మరిప్పుడేం చేస్తారు ?'

'ఏం చెయ్యమంటారు ? మీరే సెలవియ్యండి.'

అతను నవ్వుకొని 'యాభై రూపాయలు కట్టండి. మిమ్మల్ని వెళ్లనిస్తాము' అన్నాడు.

'ఇదేంట్రా దేముడా' అనుకుని జేబులోంచి తీసి బిళ్లపెంకుల్లాంటి యాభయిరూపాయలు కట్టాను. తీసుకుని రశీదిచ్చి 'ఇకవెళ్ళండి' అన్నాడు.

'మరల ఎప్పుడు రమ్మంటారు?' అన్నాను.

'వస్తారా? ఎందుకు?' అదోకలా చూశాడు.

'నా యాభై రూపాయలు, బియ్యంమూటా ఇవ్వరూ' అన్నాను...

అతను నవ్వి 'ఇస్తాంలెండి. మీకు త్వరలో తాకీదు పంపుతాము. అప్పుడువచ్చి తీసుకుందురుగాని' అన్నాడు.

'తాకీదు పంపుతారా ? ఇక్కడ వుండమంటారా?' అన్నాను.

అతను పకపక నవ్వి 'మీవూరుకే వస్తుంది. వెళ్లండి. మీరు భలే వారండి' అన్నాడు.

'మీరూ భలేవారండీ' అన్నాను నిజంగా ఇటువంటి భోళామనిషిని నేనూ ఇంతవరకు చూడలేదు. డబ్బుని, బియ్యం మూటని వదులుకుని పొమ్మంటాడేమిటి ? అందరూ తనవంటి అమాయకులే అనుకుంటాడా ?

ఆఫీసు మూసి అతను అటువెళ్ళాక సూరి వచ్చాడు, నీర్సపు మొహం పెట్టుకుని.

జరిగింది అతనికిచెప్పి 'ఇదంతా నీగురించే జరిగింది. పైసలు నువ్వే ఇవ్వాలి' అన్నాను.

'సరేలే' అన్నాడు ఏడ్పుమొహంతో.

'ఏంటి ? ఏడ్పుమొహం పెట్టావు ? రాజభూషణంగారేరి ?' అన్నాను.

'ఆయన వూళ్ళో లేరు' అన్నాడు. 'నీగురించి వుదయం నుంచి తిరిగి తిరిగి ప్రాణం శోషకొచ్చింది' అన్నాడు.

'నాపనీ అట్లాగేవుంది. ప్రొద్దున నుంచి పచ్చి మంచినీరుకూడా ముట్టలేదు' అన్నాను.

'సర్లేపద బాగానే జరిగింది ఇంతకీ నీ'రాజనాలు' కొంపముంచాయి.' అన్నాడు.

'ఇప్పుడేమయిందని ? వాడు మనకంటే అమాయకుళ్ళా వున్నాడు. పైగా రసీదులు పుచ్చుకున్నానుగద మన డబ్బు, వస్తువులు ఎక్కడికి పోతాయి? నువ్వేం దిగులు పడకు' అన్నాను ధైర్యంగా.

నాల్గు రోజులు హైద్రాబాదులో గడిపి కొండపల్లి చేరేను, అదప్పుడే. మర్చిపోయి.

ఆ సమయాన్కి ఇంటావిడ వచ్చింది. మీకేదో కాగితంవచ్చింది అంటు తెచ్చిఇచ్చింది. 'ఎవ్డ్రా వీడు ?' అంటు తీసిచూద్దును గదా— కోర్టు సమను !

'ఏమిటండి ?' అంది.

'సర్కారువారు పంపారు'

'ఏమన్నా వుద్యోగం ఇప్పించేడా సూరన్నయ్య హైద్రాబాదులో ?'

'ఆఁ' అంటు చూసేను కాగితాన్ని. ఏడా పెడా.

పదో తారీకున రైల్వే కోర్టుకి హాజరు కావాలని తాకీదు.

తిట్టుకుంటు తిమ్మకుంటు డబ్బు సమకూర్చుకొని రైలెక్కేను. తిన్నగా సూరి దగ్గర కెళ్ళి 'ఇది వచ్చింది ఏం చెయ్యాలి ?' అని నిలదీసేను.

సూరి అది పట్టుకుని హడావుడి పడ్డాడు. తెలిసిన నలుగుర్ని కలిసి విచారించేడు. ఆ మేజస్ట్రేటు మహారాష్ట్ర బ్రాహ్మడట చిటపట్లాడ్తాడట. నిర్దాక్షిణ్యంగా శిక్షలు వేస్తాడట. ప్రతివాడ్ని ఒకవూపు వూపుతాడట !

'ఇక లాభం లేదు బావా! నీకు శిక్ష తప్పేట్టులేదు. ఐదారు నెలలు జైల్లోకూర్చోవలసి వచ్చేట్లుంది'అన్నాడు సూరినిస్పృహగా.

'జైలా ! నాకెవ్డ్రా జైలుశిక్ష వేసేది ? ఏంతప్పు చేసానని ?' అన్నాను చిటపట్లాడి. జైలుశిక్షపడ్తే నా స్నానం సంధ్యా ఏంగాను? పూజా పునస్కారాలు ఏంగాను? అవే లేకపోతే నేను ఎట్లా బ్రతగ్గలను? అసలు జరిగే పనేనా అని ?'

'అసలు ఇదంతా నీ తెలివి తక్కువ తనం వల్ల జరిగింది' అన్నాడు సూరి. ఆ మాటకి నాకు ఉక్రోషం వచ్చింది.

'నిజమే బావా ముచ్చటపడి అడిగావని 'రాజనాలు' సికివ్వటం, తగుదునమ్మా అని నీవెంటపడి పట్నం రావటం నీమాటలు నమ్మి నువ్వు చెప్పినట్లుగా అంతా నానెత్తిన వేసుకోవటం — ఇదంతా నా తెలివితక్కువతనం గాదూ ?' అన్నాను.

'పైగా వాళ్ళు పెట్టమన్న చోటనల్లా సంతకాలు పెట్టి నెత్తిమీదకు తెచ్చుకున్నావు' అని నిష్ఠురించాడు, నన్ను దోషిగా నిర్ధారణ చేసి

'సరె. తర్వాత' అన్నాను.

'తర్వాత ఏముంది? జైల్లో పెడతారు!'

'ఇదిగో బావా ! ఉరిపోసుకుని చావనన్నా చస్తానుగాని నేనుమాత్రం జైల్లో కూర్చోను' అన్నాను ఖండితంగా. సూరి బిక్కమొహం పెట్టి 'ఇంతచేసి పైగా నాకు బ్రహ్మహత్యా పాతకం కూడా అంటగడతా వన్నమాట' అన్నాడు రోషంగా.

'నీ కెందుకు బావా ? ఆ పాపం కూడా నాదే. ఆ మాట నేనే వప్పుకుంటున్నప్పుడు ఇంకా ఆ విషయం గూర్చి నీకు దిగులెందుకు ?' అన్నాను దిగాలుగానె.

'అదిగాదు నా బాధ ?'

'మరి ?!'



'నిత్యాగ్ని హోత్రివి. నిప్పువంటి మనిషివి. బయట ఛస్తే మంచి నీరన్నా తాగని వాడివి. బ్రహ్మ తేజస్సుతో వెలుగుతున్న వాడివి. అటువంటి నువ్వు జైలు కెడితే పరువూ ప్రతిష్ఠా ఏంగాను? ఇది ఏమి ఖర్మ?'

'నువ్వే చెప్పావుగా బావా!' ఆ రోజు నా చెయ్యి చూసి; నెల రోజుల్లో నాకు జైలు ప్రాప్తి వుందని. ఇది నా కర్మ తప్ప మరొకటి కాదు, గీత అల్లా తగులబడి చచ్చింది. దాన్ని తప్పించటం ఎవరి వశం? అందుకు నువ్వు విచారించట మెందుకు?' అన్నాను.

కస్సు మన్నాడు సూరి.

'పోన్లే బావా! నేను మాత్రం జైలుకెళ్లి బ్రతకలేను. యజ్ఞోపవీతంతో వురి పోసుకు ఛస్తాను. నువ్వు విచారించకు. నువ్వుమాత్రం ఏంచెయ్యగలవు? నా గీతే అట్లావుంది. నేను జైలుకెళ్లిం తర్వాత మీ చెల్లెలికి ఉత్తరం రాయి. శ్రమనుకోక ఒకసారి వెళ్లిరా.' అన్నాను.

కళ్లవెంట నీరు పెట్టుకుని బావురుమన్నాడు సూరి. అని నన్ను కావిలించుకుని ఏడ్చాడు.

రాజభూషణంగారు వూళ్లో లేరట. సెలవు పెట్టి మద్రాసు వెళ్ళారట. అందు వలన తన ఇన్ఫ్లుయెన్సు ఎందుకూ పనికి రాకుండా పోయిందట. లేకపోతే ఇంతవరకూ వచ్చేదిగాదు అంటూ సాద వెళ్లబోసేడు సూరి.

బావా బావా పన్నీరు

మర్నాడే కోర్టు హియరింగు.

ఆ రాత్రి నిద్రపట్టలేదు నాకు. ఒకటే ఆలోచనలు!

నిద్రలేక కళ్లు ఎర్రబడినాయి.

స్నానాదికాలు ముగించుకొని పదింటికల్లా కోర్టు కెళ్లి బయట నుంచున్నాను సూరితో. సూరి మొహంలో జీవకళ లేదు. అతనికంటె నా పరిస్థితే మెరుగ్గా వుంది

అంతలో జనంలో కలకలం చెలరేగింది.

గుమస్తాలు, ప్లీడర్లు హడావుడి పడ్డారు.

మేజిస్ట్రేటుగారు వస్తున్నారట.

అంతలోనే మా ముందు నుంచి తల వంచుకుని టకటక మంటు ఒకరు మిలట్రీ వాడిలా వెళ్లారు. ఆయనే మేజిస్ట్రేటు గారట నేను వంచిన తల ఎత్తలేదు. భయంవల్ల ఆయన్ని చూడలేదు. కలకలం తగ్గింది, కాసే పటికి.

అంతలో ఆ వేళ నాచేత సంతకాలు పెట్టించుకున్నాయన కనపడ్డారు. దగ్గరకొచ్చి పలకరించాడు. నమస్కారం చేసాను.

జాలిగా చూసి నవ్వి 'మొదటి కేసు మీదే' అన్నాడు.

అని—'ఒక మాట చెప్తాను. మీ మంచికే. మేజిస్ట్రేటుగారు చండ ప్రచండులు. కోర్టులో ఏమడిగినా ఏం మ్లాడకండి. మాట్లాడితే ఆయనకి కోపం వస్తుంది. ఎక్కువ శిక్ష పడుతుంది. మెదలకుండా వూర్కుంటే దయ దల్చి శిక్ష తగ్గిస్తారు.' అన్నాడు.

తలూపాను.

'ఏం? అట్లా చేస్తారుగా. అమాయికుల్లా వున్నారు, అందుకని మీ మీద జాలి. అంతే.' అని నవ్వాడు. నేనూ నవ్వాను ఏడ్వలేక.

'అసలు ఈ పని మీరే చేసారా అని నాఅను మానం' అన్నాడు.

'మరేనండి' అన్నాను.

సూరి చిన్నబుచ్చుకున్నాడు.

'అమాయికుల్లా వున్నారు. పాపం. ఎలా తప్పించుకుంటారో?' అని జాలిపడ్డాడు.

కోర్టు మొదలయింది.

నా పేరు పిల్చారు. సూరి కళ్లు వత్తుకున్నాడు,

ఏమయితె అయిందని వెళ్లి బోనెక్కి తల వంచుకుని నిలబడ్డాను. మేజిస్ట్రేటుగారు పులిలా నా వంకే తీక్షణంగాచూసి సకిలించారు, భయంతొ వంచిన తల ఎత్తలేదు నేను.

నా తరఫు వకిలూ ఎవరూ లేరు.

తర్జన భర్జనలన్నీ ప్రాసిక్యూటరుగారు, మేజిస్ట్రేటుగారు పడ్డారు. నన్ను అడిగినా నేను మాట్లాడలేదు. దాదాపు పది నిముషాలు నడిచింది. అంతసేపూ నా కాళ్లు గజగజవణి కాయి.

స్వంత అవసరానికని మనిషి ఒక్కంటికి రెండు కిలోలు తీసుకుపోవచ్చునట. మా మూటలోపదికిలోలువున్నాయట. ఆయనఒక్కడే వున్నాడా లేక కూడా మరెవరన్నా వున్నారా?— అని అడిగాడు మేజిస్ట్రేటు. ప్రాసిక్యూటరు తెల్ల మొహం వేసేడు. 'అది విచారించి నోటు చెయ్యనప్పుడు బెనిఫిట్ ఆఫ్ డౌట్ నేను ఎందుకివ్వకూడదూ?' అని ప్రశ్న వేసాడు మేజిస్ట్రేటు.

చివరకి వందరూపాయలు జుల్మానాపడింది.

అది కట్టకపోతే జైలు శిక్ష! నెల రోజులు. డబ్బుకట్టటానికి నాకు ఆవేళ సాయంత్రం వరకూ గడువు ఇచ్చారు.

సూరి వెళ్లి వూరిమీద పడి డబ్బు పోగు చేసుకొచ్చి కట్టబోయేడు. తెల్లమొహంవేసుకుని తిరిగి వచ్చేడు. సాయంత్రం నాలుగయింది అప్పటికి!

'ఏంటి?' అన్నాను.

'ఏం లేదు. నీకు విధించిన జరిమానా ఎవరో ఇదివరకే కట్టేసేరట. చిత్రంగావుంది!



చిన్నారి చిలిపి చేష్టలు



మాకు ఇద్దరు బాబులు. బుజ్జిబాబుకి 5 సంవత్సరములు. చంటి బాబుకి 3 సంవత్సరములు. మా బుజ్జి బాబు సాయంత్రం స్కూలునుంచి ఇంటికి రాగానే లెక్కలు చేసుకొనేవాడు. ఒకరోజున లెక్కలు వాడికి తెలియలేదని నన్ను చెప్పమన్నాడు. అవి మైనస్‌లు. వాడికి అర్థం అయ్యేలా చెప్పాలని "ఒరేయ్‌బుజ్జి నీదగ్గఱ 5 బిస్కట్లు వున్నాయనుకో. 3 బిస్కట్లు తమ్ముడు తినేశాడు యింక ఎన్ని వుంటాయి?" అని అడిగాను. వాడు బిక్కమొహంవేసి అటూ ఇటూ చూసి యింక రెండే అన్నాడు. వెంటనే నేను రైట్ అన్నా. వాడికిమాత్రం సంతోషం కలగలేదు సరికదా పెద్దగా ఏడ్పు మొదలు పెట్టాడు.

మా చంటిబాబుకూడా శ్రుతి కలిపాడు. కొంచెం సేపయ్యాక "ఏరా బుజ్జి ఎందుకు ఏడ్చావు?" అన్నాను. "మరేమో తమ్ముడికి మూడు బిస్కట్లు నాకు రెండే కదా అందుకు ఏడ్చా" అన్నాడు మాబుజ్జి. "అన్నకి లెక్కలు చెపితే నువ్వు ఏడుస్తా వెందుకూ" అని మాచంటిబాబు నడిగాను. "అదికాదు మమ్మీ అన్న నాకుబిస్కట్లు అసలు పెట్టలేదు. ఎప్పుడూ అన్నే ఎక్కువ తీసుకుంటాడు. అన్నీ అబద్ధాలు మమ్మీ నేను మూడు తినలేదు." అని మళ్ళీ ఏడుపు మొదలు పెట్టాడు.

—కె.ఎస్. పార్వతి(హైదరాబాదు)

అన్నాడు'. ఎవరు కట్టేరో అడుగుతా వుండు అని కోర్టు ఆఫీసుకి వెళ్ళేడు.

అంతలో కోర్టు జవానువచ్చి పల్కరించేడు 'ఫలానా వూరికి చెందిన ఫలానావారుమీరేనా?'

అవునన్నాను.

'అయితే రండి'అన్నాడు.

'ఎక్కడికి?' అన్నాను కంగారుగా.

'మేజిస్ట్రేటుగారు రమ్మంటున్నారు.'

'ఏదేం గొడవ వచ్చిపడిందిరా బాబు! మరల ఏంపితలాటకం?'అనుకుని అతని వెంటవెళ్లేను, కాళ్లవణుకు అణచుకుంటూ.

ఛేంబర్సులో పైపు పీలుస్తున్న ఆ పెద్ద మనిషి నన్ను కూర్చోమన్నాడు.

'ఫరవాలేదండి'అని నిలబడే వున్నాను.

'ఫర్వా వుంది. కూర్చోండ'ని కూర్చోబెట్టి, 'నన్ను గుర్తు పట్టావా?'అన్నాడు. 'లేదండి' అన్నాను.

'సుమారు ఇరవై యేళ్ల క్రితం మనం ఇద్దరం కల్సి చదువుకున్నాము, మీ వూళ్లోనే. నువ్వు నాకు బాగాతెల్సు. అప్పుడు మీ ఇంట్లో 'కరండికర్'అన్న అనాథ బాలుడు వారాలు తిని చదువుకున్నాడు. నే నే ఆ కరండికర్‌ని గుర్తు వచ్చిందా?'

తల వూపాను.

'మరల ఇన్ని సంవత్సరాల తర్వాత నిన్ను చూసి నేను ఎంతో సంతోషించాను. కాని ఈ స్థితిలో నిన్నుచూసి నాకు నేనే చచ్చిపోయి నట్లుగా ఫీలయాను. చూపు మాత్రంతోనే అధర్మాన్ని కాల్చి మసి చేయగలశక్తిగలిగినవారు నీ తల్లి దండ్రాదులు. కాని సింహమూ! ఇదేం కర్మయ్యా?'అన్నాడు.

జరిగిందంతా వివరంగా అతనికి చెప్పేను.

అతను నవ్వుకుని 'మరల ఇటువంటి పన్లు చెయ్యమాకు'అని ఇంటికి తీసుకెళ్లేడు, బలవంతంచేసి ఆ పూట భోజనం చేసేకగాని వదిలి పెట్టలేదు.

ఎన్నో కబుర్లు చెప్పాడు. చెప్పించుకున్నాడు. అనుభూతుల్ని నెమరు వేసుకున్నాడు. చివరికి ఒదలలేక వదిలి పెట్టాడు.

ఆ రాత్రే నన్ను రైలెక్కించినప్పుడు సూరి చెప్పేడు. నాకు విధించిన జరిమానా కరండికర్‌గారే కట్టేసారట! ఆరా తీస్తే గుమాస్తా చెప్పాడట!

నేను కట్టిన యాభై రూపాయల డిపాజిట్టూ, రాజనాలమూటా తర్వాత తను విడిపించుకుంటానని నాచేత కాగితాలమీద సంతకాలు పుచ్చుకున్నాడు సూరి.

ఇల్లు చేరగానే కరండికర్‌కి వంద రూపాయలూ పంపుతూ ఉత్తరం రాసేను. వారం కల్లా డబ్బుతిరిగివచ్చింది. కరండికర్ నాల్గు పేజీల వుత్తరం రాసేడు.

'మిస్టర్ సింహం! నీ వంటి వుత్తముడ్ని నా కోర్టులో బోనులో నిలబెట్టిన నేరానికి ఆ జుల్మానా నాకు నేనే విధించుకున్నాను. నన్ను క్షమించు'అని ముగించేడు.

సంతోషమూకాని,విచారమూకాని—రెండూ కలిసిన అవస్థకి గురయేను నేను, అప్పుడు

ఆ రోజే సూరి బావ రాసిన ఉత్తరమూ అందింది. స్నేహానికీ, బంధుత్వానికి గల తేడా చిత్రంగా అవుపించింది నాకు!

సూరి ఆరాజనాల మూట,యాభై రూపాయలూ విడిపించి తెచ్చుకున్నాడట!

'ఓయి బావా నీ రాజనాలు' బంగారంగాను- నన్ను నానా అవస్థకి గురిచేసేవు గదోయి- ఇందుకు నీకు ఏశిక్ష విధించాలి అని? మొత్తానికి మనశాల్తీలు మనకిదక్కాయి, నీ పరువూ దక్కింది. నీ ఆత్మహత్యాతప్పింది. నీబండపడ. ఏంత థ్రిల్‌ని సృష్టించావు! బియ్యం వండించాను. ఇంట్లో వాళ్లందరూ తిని భేషుగ్గా వుందని మెచ్చుకున్నారు. వీలయితే నీ బాధ్యత మీద మరికాసిని పంపు. ఎడ్వాన్సుగా థాంక్సు!

పోతే; నీ యాభై రూపాయల సంగతి. అనుకోకుండా అదికాస్తా ఇంటికింద ఖర్చయిపోయింది. నిన్నుగురించి నేనెంత శ్రమపడ్డాను? అందువలన ఆ పైకం నా ఫీజు క్రింద జమ కట్టుకున్నాను. నువ్వు సరేనంటావని నమ్మకం. దాన్ని వమ్ము చెయ్యకు. ఏమయినా విశేషాలతో వుత్తరం రాయి' అనిముగించాడు.

అందుకు జవాబుగా నేనేం విశేషాలు రాయలేదుగాని—

'బావా బావా పన్నీరు
బావనుపట్టుకు తన్నేరు
మూలా మంచం వేసేరు
మూడూ గుద్దులు గుద్దేరు' అని ఒక కాగితంమీదరాసి సంతకంచేసి కవరులో పెట్టి సూరికి పంపేను.

అతను అర్థం చేసుకున్నాడో లేదోగాని, ఈ నాటివరకు సూరినుంచి సమాధానమే లేదు!

(అంకితం శ్రీ గండికోట లక్ష్మీనరసింహారావు పంతులు గారికి)

(అయిపోయింది)

డాక్టర్ సలహాలు!

డా॥ కె. వెంకటేశ్వరరావు

ఎస్. వి. —విజలాపురం.

నేను 10వ తరగతి చదువుతున్నప్పటి నుండి స్తనములు ఆడవారికి ఉన్నట్లుగా పెరుగుతూ ఉన్నవి. వీటిని నివారించటానికి ఏ మందులు వాడాలి?

మందులతో— 'గైనకోమాస్టియా' అనే ఈ వ్యాధి నయం అవటం కష్టం.

మానవుల శరీరంలో స్త్రీ, పురుష ధాతువులు రెండూ ఉంటాయి. అయితే స్త్రీలలో స్త్రీల సంబంధమైన హార్మోనులు, మగవారిలో పురుషులకు సంబంధించిన హార్మోనులు ఎక్కువగా ఉండి, ఇతరములయినవి నిర్మూలించబడుతాయి. ఇలా జరగనప్పుడు మగవారికి ఆడ లక్షణములు, ఆడవారికి మగ లక్షణములు రాగల అవకాశం ఉన్నది.

మీ వ్యాధికి శస్త్ర చికిత్స ద్వారా వాటిని నిర్మూలించటమే మంచి పద్ధతి.

ఆర్. పి. —హైదరాబాద్.

బట్టతల అయినవారు విగ్గును ఉపయోగించవచ్చునా ? ఎలా ఉపయోగించాలి ? దానివలన ఏమైనా సాధక బాధకాలు ఉన్నాయా ? . . .

ఈ ప్రశ్నను మీరు ఏ 'మేకప్' మాన్‌కో వ్రాయవలసింది. వైద్యునిగా నాకు వీటి సంగతి కూడా తెలిసి ఉంటుందనుకోవటం పొరపాటు.

మీరు ఏ "బ్యూటీ" క్లినిక్‌లోనైనా సంప్రదించండి. మీకు కావలసిన వివరాలు దొరుకుతాయి.

ఇ. డీ — సికిందరాబాద్.

నా చెవులకు రింగులు వాడినందువల్ల చిల్లి పెద్దదిగా అయింది. ఇంకా కొన్ని రోజులకు తెగిపోతుందేమో అన్న భయంగా ఉన్నది. దీనిని సరిచేసి తిరిగి రింగులు వాడేలా చేసుకోవాలంటే ఏం చెయ్యమంటారు ?

చిన్న శస్త్ర చికిత్స ద్వారా, ఈ రంధ్రమును, 2 3 కుట్లతోనే చిన్నదిగా చెయ్యవచ్చును. ఈ ఆపరేషన్ చాలా తేలిక అయినది. దీనికి పెద్ద స్పెషలిస్టు అవసరంలేదు. ఒకవారం, పదిరోజులలో పుండు మానిపోతుంది. ఇలా ఆపరేషన్ చేయించుకొన్న 1 నెల తర్వాత రింగులు వాడటం మంచిది. వెంటనే వాడకూడదు.

ఆర్. ఆర్. —భోపాల్.

నాకు 3 సం. లుగా సిఫిలిస్ వ్యాధి ఉన్నది. చాలా మందులు వాడినా రోగం అలాగే ఉన్నది.

సిఫిలిస్ రోగగ్రస్తమయినవారి, లైంగిక కలయిక వల్ల వస్తుంది.

ఇలా వచ్చిన వారు, వైద్యుల చేత క్రమం తప్పకుండా పి. ఎ. ఎం., లేక పెనిడ్యూర్ ఎల్. ఎ. 6 - ఇంజక్షనులు ప్రతి రోజూ కనీసం 10 రోజుల పాటు వాడాలి. నెత్తురులో వి. డి. ఆర్. ఎల్. పరీక్ష చేయించుకొని, నెగెటివ్ అయ్యేవరకూ ఈ మందులు వాడటం అవసరం.

ఎ. ఇ. కాకినాడ

బ్రెస్ట్ కాన్సర్ లక్షణాలు ఏమిటి ? ఎందువలన వస్తుంది ?

'కేన్సర్' రావటానికి ఇదీ కారణం అని ఇంత వరకూ తేలలేదు. కొన్ని కారణాలు దోహదం చెయ్య వచ్చునని అంచనా. అందులోనూ 'బ్రెస్ట్' కాన్సర్‌కి దోహదం చేసే కారణాలు కూడా ఎక్కువ లేవు.

ఈ కాన్సర్ ఎక్కువగా ఆడవారికే వచ్చినా, మగవారికి కూడా రావచ్చును. ఈ రోగం సాధారణంగా 35 సం. ల పైబడినవారికి వస్తుంది.

'ఒక్క మనిషి నవ్వడేం?'

విహారి & శాలివాహన

"ఈ ఉత్తరం మీది, నాసీటు కేం సంబంధంలేదు"

తలెత్తి చూసేను.

అప్పటికప్పుడే ఉత్తరాన్ని నా టేబుల్‌మీద పడేసి వెనక్కి తిరిగేడు రామ్మూర్తి.

లెటర్ తీసుకుని చదివేను. "రామ్మూర్తిగారూ"—పిల్చేను.

రామ్మూర్తి బూట్లు టకటకలాడించుకుంటూ నా దగ్గరసా వచ్చేడు. ఏవిటన్నట్లు నొసలు చిట్లించేడు. దట్టంగా మొహానికి పట్టించిన పౌడరు అతని నుదుట ఒకచోట చారగా ఏర్పడింది. రామ్మూర్తిని అలా చూడటం నాక్కొంచెం కష్టం కలిగిస్తుంది. దీనికి ఇంకోకారణం కూడా వుంది. అతను వస్తుతహా స్థూలకాయుడు. ప్రత్యేకించి మెడకండరాలు భుజాలమీద అటూ ఇటూ వెన్నముద్దలు నిలిపినట్లుంటాయి. అతను మొహం చిట్లించినప్పుడు ఈ వెన్నముద్దలు పైకీ కిందికీ కదుల్తుంటే—చూడటానికి అదోలా వుంటుంది నాకు. అందుకని వెంటనే చూపులు మరల్చుకున్నాను.

"ఏవిటి ?" అతనడిగేడు. అడిగేడనేకంటే గద్దించాడంటేనే బాగుంటుంది.

"ఈ ఉత్తరంలో మీ సీటుకు సంబంధించిన విషయం కూడా వుంది"— చెప్పేను.

"చూశాను. కానీ, అది రెండో పేరాలో వుంది. ముందు మీకు సంబంధించిన సబ్జెక్టు వుంది కనుక మీరే పూర్తిగా జవాబివ్వాలి."

నా కెందుకో ఒళ్ళు మండింది. "ఏం—అలా ఎక్కడన్నా రాసి పెట్టారా ?"

"అఖ్ఖర్లేదు నే చెప్తున్నానుగా, చూడండి. అదిక్కడి ఆచారం" తలబిరుసుగా సమాధానం చెప్పి వెళ్ళిపోయాడు.

అతను సీట్లో కూర్చుంటూ వుండగా అతనికేసి చూసేను. చిరాగ్గా మొహం పెట్టి, ఏదో గొణుక్కుంటూ నావైపు అదోలా చూస్తున్నాడతను.

రామ్మూర్తంటే నా కిందుకే కోపం. ఎప్పుడూ చిరచిరలాడుతూ, మొహం నరాలన్నీ ఉబ్బరించుకుంటూ బిగదీసుకుపోతూ వుంటాడు. అతను ఆఫీసులో చూపే 'డిస్పోజల్స్' అన్నీ ఈ బాపతే. ఆఫీసుటైమ్‌లో అతనుచేసే ముఖ్యమైన పని వేరే ఇంకొకటుంది మరి. పదో తరగతి పుస్తకాలు శ్రద్ధగా చదువుకుంటూ వుంటాడతను అహ్హహా—అతనా పరీక్షకేం వెళ్ళటంలేదు. వారు తమ ఇరవై రెండవ ఏటనే (టూ ఎర్లీయిన్ లైఫ్ !) బి. ఏ. పరీక్ష పాస్ చేసివున్నారు. ఇంటిదగ్గర రామ్మూర్తికో దుకాణంవుంది. అందులో వున్న సరుకులన్నీ 'ముడి' పదార్థాలు. వాటిని బాగుచేసి ఇంచక్కా వన్నె తెచ్చి దినపత్రికల్లో నెంబర్ల రూపేణా మెరిసిపోయేందుకు కృషి చేయటం రామ్మూర్తి 'హాబీ !' ఈ 'హాబీ' అంటే అతనికి చాలా ఇష్టంవూ, శ్రద్ధానూ. అవును మరి, అసలుకంటే వడ్డీ ముఖ్యంవూ, ముద్దూ కాదుటండీ !

అతనిచ్చి వెళ్ళిన లెటర్‌ని పూర్తిగా చదువుదామని తీసేను.

"సత్యం—నిన్ను మేనేజర్ పిలుస్తున్నాడు." కొట్టొచ్చినట్టు చెప్పి తన సీట్లో కూర్చున్నాడు బాబ్జి. అతని సీటు నా ప్రక్కనే.


బాబ్జి మొహంలోకి చూసేను పరీక్ష హాల్లో కాపీ కొట్టూ పట్టుపడ్డ విద్యార్థి మొహంలా వుంది. "ఎందుకో" యధాలాపంగా అన్నాను.

"సొదడుగు తెలుస్తుంది" బాబ్జి టేబుల్ సొరుగు టక్కుమన్నది.

"హోరి నీకోపం తగలడ. మేనేజర్ తిట్టినంతసేపూ ' యస్‌సర్, యస్ సర్' అంటూ నిలబడి, బయటి కొచ్చివేసవికాలపు ఎండలా మిటమిటలాడ్తావేరా నా చిట్టి తండ్రీ !"

బాబ్జికి అధికారులంటే విపరీతమైన కసి. వాళ్ళంతా సంఘ విద్రోహులనీ, ధనాంధకారులనీ వేలకువేలు ప్రజా ధనాన్ని తెగతింటున్న ద్రోహులనీ ఘట్టినమ్మకం. పొట్టి సంతకం ఎక్కడ పెట్టాలో, పొడుగు సంతకం ఎక్కడ పెట్టాలో తెలీని 'బచ్చా' గాళ్ళంతా—తనలాంటి 'జీనియస్'కి 'బాస్' లౌతున్నారనికోపం. అతనికున్న ఈ అభిప్రాయాలన్నిటితో నాకేం పేచీలేదు. కాకుంటే 'పిటీ' ఏవిటంటే ఇంగ్లీషు భాషకు 'ఆర్టికల్స్' ఉన్నాయనే సత్యం ఇవాల్టికీ బాబ్జికి తెలీదు. దీనికి తార్కాణం అతను రాసే ప్రతివాక్యంవూను. మరో విచారకరమైన విషయం—బాబ్జి భార్యకు పది సైకిల్ రిక్షాలున్నాయి. అవన్నీ అద్దెకిచ్చేవే. వాటి డ్రైవర్లు తరచుగా సమ్మె చేస్తూవుంటారు—రోజు అద్దెరేటు తగ్గించమని !

"అయ్యగారు రమ్మంటుంటే పోరేంసార్"—రెండుచేతుల్లోనూ పళ్ళేలూ కప్పులూ పుచ్చుకుని అలవోకగా అరవైమైళ్ళ స్పీడులో వడిచే హోటల్



సర్వర్‌లా—రెండుచేతుల్తో 'ప్యాడ్'లు తీసికొస్తూ! చెప్పేడు ఖాశిం. అతను మా 'క్లాస్ ఫోర్' మాట్లాడే తీరులో మాత్రం క్లాస్—ఏ—వన్!

అంతేకాదు. అతను వేషభాషల్లో కూడా ఏ—వన్నే! అతనెప్పుడూ టెర్లిన్ దుస్తులే ధరిస్తాడు. అతనిచేత యూనిఫారమ్ ధరింపజేసే ఆఫీసర్లు మా ఆఫీసులో లేరు. ఎప్పుడో ఏడాదికోసారి. 'ఇన్‌స్పెక్షన్' అని వో తిరుణాల జరుగుతుంది. ఆ సందర్భంలో మా ఆఫీసరు ఖాశింని పిల్చి, "చూడు ఖాశిం, ఇవ్వాళ్ట కొక్కరోజూ 'యూనిఫామ్' వేసుకురాగలవా?" అని అడుగుతాడు. అవును— మా ఆఫీసరు ఇలాంటి వ్యవహారాల్లో చాలా మర్యాదస్థుడులెండి. "నాకేం అభ్యంతరం లేదు సార్ కాని వాటికి బటన్స్ ఇప్పించండి" అంటాడు ఖాశిం. అంతే దాన్తో ఆఫీసరుగారి మాటపడిపోతుంది. ఆ బటన్స్ స్టేషనరీ డిపార్ట్‌మెంట్‌లో వుండవు. ఇచ్చిన బటన్స్ ఏమైపోయినై అని అడగలేడు ఆఫీసరు!

ఖాశింకి డిపార్ట్‌మెంటులో ఉండటమంటే గొప్ప కష్టం. అక్కడ చాలా ఇరుగ్గా, చీకటిగా వుంటుందతనికి. వరండాలో అయితే కావలసినంత గాలీ, వెలుతురూ. ఆఫీస్ పనికోసం వచ్చే 'విజిటర్స్ రూమ్' అక్కడేవుంది మరి!

ఒకసారి నేనిలాగే జోక్‌చేశాను. అతను సీరియస్‌గా అన్నాడు, "ఏం గాలీ, వెలుతురూ సార్. అందరం పంచుకుంటే ఆఁ— ఎంతుంటుంది— నావంతు రోజుకోపది." అవును పాపం—వరండా ఇంకొంచెం విశాలం కావాలి. 'ధరలు పైపైకి ఎదుగుతున్న కొద్దీ, ఇలాంటి వరండాలు విశాలం కాక తప్పదు మరి'— అంటూ వుంటాడతను.

'ప్యాడ్'ని టేబుల్‌మీద విసిరేసిన శబ్దానికి త్రుళ్ళిపడిలేచేను.

'ఛేంబర్స్'లోకి నడిచేను.

"రూల్స్ పాటించమని మీకెన్నోసార్లు చెప్పేను. ఈ ఫారమ్‌మీద పార్టీ సంతకంలో చాలా తేడా వుంది. మీరు దీన్నెలా 'పాస్' చేస్తున్నారో నాకర్థం కావటంలేదు. రేపేదన్నా వస్తే నన్నిరికిద్దామనా? ఇలాంటివి నేను చూసుకుంటున్నాను కనుక, కటకటాలు చూసే అవసరం కలగటంలేదు. లేకపోతే సరాసరి శ్రీకృష్ణ జన్మస్థాన ప్రాప్తి. ఆ—" గుక్కతిప్పుకోకుండా చెప్పేశాడు.

ఆయన అంతేలెండి. ఎవరితో ఎలా మాట్లాడాలో ఆయనకు బాగా తెలుసు. నిజానికి కరిగిన కొవ్వుతోనూ, మైనంతోనూ అడుకోవటం చాలా బాగుంటుంది కాదుటండీ!

నేను కుర్చీలో కూర్చుని ఆయనవైపుచూసేను.

బట్టతల నిగనిగలాడుతోంది. నూనెతో కలిసిన చెమట కుడివైపు చెంప మీదికి నెమ్మదిగా జారుతోంది. ఆయనమొహమంతా కందిరీగలు కుట్టినట్టుందసలు. నుదుట పైసా వెడల్పున కాలిన మచ్చ. పెదిమల్ని వెనక్కూముందుకూ ఆడిస్తూ గడ్డం ఎగరేస్తూవుండటం ఆయనకదోవింత అలవాటు. నిముషానికోపదిసార్లన్నా అవలాకదుల్తూ వుంటాయి. అయన్ని ఆ భంగిమలో చూస్తుంటే

ఒక్క మనిషి నవ్వడేం?

అప్పుడే ఎవడ్నో పొడిసేసొచ్చిన హంతకుణ్ణి చూస్తున్నట్లుంటుంది.

"మాట్లాడరేవండీ—" మొహం కండలుచించుకోవడమంటే ఇదే కాబోలు! "మీరు మాట్లాడటం పూర్తయిందో లేదోనని......"—ఇది నా నోట్లో మాట.

"పార్టీ సంతకాన్ని మన బ్రాంచి స్టాఫ్ 'ఐడెంటిఫై' చేశాడండి. అంతేగాక, సంతకంలో తేడావున్నది. ఇంటిపేరు రాయడంలోనే ఇదివరకేవో అతను "మజ్జిగ రాజారావు"అని పూర్తిగా రాశాడు. ఇప్పుడు

కాలిపోతున్నాను నేను

కాలిపోతున్నాను బాబోయ్
మాడిపోతున్నాను
రండి రండి రక్షించండి!
కానీ...రక్షించే ప్రయత్నంలో
ఫైరింజన్ని పిలవకండి
అదుకునే నెపంతో
యేంబులెన్సును రప్పించకండి
ఎండలకన్నా ఎక్కువగా
మండే ధరలలో కాలిపోతున్నాను నేను
ఉద్యోగంకోసం తిరిగి తిరిగి
నా కాళ్ళు కాలిపోతున్నాయి.
కడుపులోని పేగులన్నీ
ఆకలికి మాడిపోతున్నాయి
మానవత్వమున్న మనుషుల్లారా
రండి రండి! రక్షించండి!
నాకాలికి మూన్ "లేండర్" కొనివ్వద్దు మీరు
నా కడుపుకి గోల్డ్‌కోయిన్
యేపిల్ జ్యూసివ్వక్కరలేదు
కానీ...నాకూ నా వాళ్లకీ
ప్రతిపూటా గుక్కెడు గంజిప్పించండి
అదీ పూరికేవద్దు
నాకో పనిప్పించండి
నా డిగ్రీ విలువ నిలబెట్టండి
నావల్ల దాన్ని కాలిపోనివ్వకండి!

—ఆదూరి సీతారామమూర్తి.

"యం. రాజారావు" అని సంతకం చేశాడు. పైగా ఆ 'యం' అనే అక్షరం సరిపోతుంది. అందుకని...."

నా వివరణని మధ్యలోనే త్రుంచేస్తూ, "నో, నో. బిల్ త్రిప్పిపంపించండి" అన్నాడు.

"అది అన్యాయం సార్"టక్కున వచ్చేసిందిమాట.

"ఆఁ ....అన్యాయమా?" కళ్ళు పెద్దవి చేసి గ్రుచ్చి గ్రుచ్చి చూస్తూ అడిగేడు, "మీ వుద్దేశ్యమేవిటి? నువ్వొక్కడివేటయ్యా—న్యాయ పాలకుడివి. నీతులు చెప్పక చెప్పింది చెయ్యండి"ఫైల్లో ఏదోగికి నాముందు విసిరేడు.

నిజఁవే. కొంతమందికి నీతులుచెప్పి లాభంలేదు. గోతులు తీసి, "జు...జ్జు...జ్జు..."అంటూ లాలనగా పిల్చి వాటిల్లో తోసి; పైన వో బండెడు మట్టి పోసి పాతేస్తేనే గానీ ఇంచక్కా బుద్ధిరాదు. నాకు ఆయన నిజస్వరూపం తెలుసు. బిల్‌తాలూకు పెద్దమనిషి ఎవడోవాడు ఆయన దర్శనం చేసుకోక పోతే చాలా చిరాకు మా మేనేజరుకి. అలాంటి పెద్దమనిషి వచ్చి తన ప్రక్కన కూర్చుంటే బిల్‌లో చాలా లోపాలున్నట్లూ, అయినా తాను వాటన్నింటినీ త్రోసిరాజంటూ బిల్‌పాస్ చేసి మహోపకారం చేస్తున్నట్టూ—కంచుకంఠంతో "సొన" మొదలెట్టాడు మేనేజరు. అవతలివాడు వీరి మహోదారబుద్ధికి ఎంతగానో సంతోషపడిపోయి, వీరికి జీవితాంతం బుణగ్రస్థులై పోయినట్లు మొహంపెట్టి మొహమాటపడిపోతుంటే వీరికీ, వీరి "అహం"కి బోల్డంత సంతృప్తి. ఆనక వీరు వారితో "తిరుపతి ప్రయాణం పెట్టుకున్నామండీ—ఫామిలీతో. కారుకోసం చూస్తున్నాను..." అంటూ నసుగుతారు. వారు కుక్కిన పేనులా లోలోపల ఏడుస్తూ, పైకి భోళాగా నవ్వుతూ, "అంత ఇబ్బందెందుకుసార్...మన కారుంది గదా—నేను పంపుతాను. ఎప్పుడో చెప్పండి" అని ఆప్యాయంగా అడుగుతాడు. వీరి ముఖం, మబ్బు విడిచిన చంద్రుడిలా మారుతుంది.

నేను తనవైపు ఇంకా అలా చూస్తూకూర్చుని వుండటంతో అసహనంగా ఫైలు నాముందు నెట్టి "తీసుకువెళ్ళండి" అన్నాడు.

ఫైలుని కొంచెం ప్రక్కకిపెట్టి "థాంక్యూ" అంటూ కుర్చీలో నుంచీ లేచేన్నేను. దాన్ని ప్యూన్ ద్వారా పంపమని చెప్పక చెప్పిన నా చర్యకు విస్తుపోయి, ఆ క్షణంలో మరో పదిసార్లు ఎక్కువగా పెదిమలు కదిలించుకున్నాడు మేనేజరు.

"పిల్చింది ఎందుకో తెలిసిందా?" సీట్లోకొస్తుంటే అడిగేడు బాబ్జి. భార్య సంతకం వున్న "విత్‌డ్రాల్"ఫారమ్ పూర్తి చేస్తున్నాడతను.

సమాధానం చెప్పాలనిపించలేదు. నేను నా సీట్లో కూర్చున్నాను.

క్షణాల తరువాత నా వైపు గ్రుచ్చి గ్రుచ్చి చూస్తూ మళ్ళీ అడిగేడు, "ఎందుకోయ్ పిల్చింది"

"సోదడుగు తెలుస్తుంది"అనబోయేను, కానీ అనలేదు. నవ్వొచ్చింది. సన్నగా నవ్వేను.— అదే సమాధానమన్నట్టు. అతను ముఖం ముడుచుకున్నాడు.


"ఏ విటంటీ—సత్యంగారూ—ఈ బ్రహ్మరాత?"


(వచ్చావా మహాతల్లి, రా. నువ్వూ ఇదే వరస—మున మున, పెటపెట—పుట్టి మునిగిపోయినట్టు. పువ్వులాంటి ఆడపిల్లవుగదా—అందునా పచ్చగన్నేరు పువ్వులాంటి పిల్లవే—ఇంచక్కానవ్వుతూ, త్రుళ్ళుతూ ప్రసన్నంగా ప్రబంధ నాయికలా వుండరాదూ. ఎందుకిలా చిరచిరలాడుతూ రుసరుసలాడుతూ వుంటావ్? బ్రహ్మరాతే కారణమేఁవో! వయసొచ్చినా పెళ్ళికాకపోవటం వల్ల ఏదో అసంతృప్తి ఎదిగి ఎదిగి ఇలా చిర చిరలాడేటట్టు చేస్తుందిట. అంతేనా, శకుంతలా నీ అవస్థ)

"ఏవిటాలా చూస్తారు?"

కళవళ పడ్డాను. తేరుకుని, "బ్రహ్మరాతమారదు కదండీ" అన్నాను సన్నగా నవ్వుతూ.

శకుంతల మొహంచిట్లించుకుంది. లోలోపల


వెంకటరాఘవన్ కి
ప్రియమైన కాఫీ:
నెస్‌కాఫే!
"ఉత్తేజ భరితమయిన
టెస్టు ఆఖరున ఒక
కప్పు వేడి వేడి
నెస్‌కాఫే విలువ
తెలుస్తుంది. అలసట
తీరాలంటే
దానితోనే."
అతనికి తెలుసు కాఫీకి అలవ-
డినవారికి తెలిసినట్టు, ఇతర
ఇన్‌స్టంట్ కాఫీలన్నిటికన్న
నెస్‌కాఫే విశిష్టమని. దానిని
ప్రత్యేకం తనవంటి కాఫీ
కాముకులకోసం తయారు చేశారని
అత్యుత్తమమయి 100%
పరిశుద్ధమయిన దక్షిణాది
కాఫీ గింజలతో.
NESCAFE
instant
coffee
నెస్‌కాఫే
నెస్‌కాఫే ప్రియమైనవారికి అత్యంత ప్రియమైనది
ACIL-90(1) 233 TEL



మెటికలు కూడా విరుచుకుని వుండిపుంటుంది. "'వేదాంతం చాల్లెండి''అని సగివంకరలు తిరిగి,''ఇన్ని కొట్టివేతలూ, బాణం మార్కులూ, సున్నాలూ ఇంటూ గుర్తులూనా? ఎప్పుడైనా టైపిస్టునసు కున్నారా లేదా ? నాకూ 'వర్క్‌లోడ్' వుంది. మీ ఉత్తరం ఒకటొచ్చిందంటే ఆ వేళ నాలుగు 'డిస్పోజల్స్' పడిపోతాయ్‌నాకు.''

''శకుంతల గారూ—మీరే చెప్పండి. సజ్జలు తిని జొన్నలు విసర్జించే కోళ్ళుంటయ్యా?''

శకుంతల చాలా ఆత్రుతగా ముఖకవళికలుమార్చింది ''అంటే''అని రెట్టించింది.

''చిన్నప్పట్నుంచీ అలవాటైన రాత. ఇప్పుడు మారుతుందా''

''మారదుగానీ—ఈ వాక్యం ఎక్కడ తగ లెయ్యాలో చెప్పండి'' అని ''తలపగిలి పోతోంది'' అంటూ సుతారంగా కణతలు నొక్కుకుంది.

నేను ఆమె వైపు పరీక్షగా చూస్తున్నాను. ఎర్ర వాయిల్‌చీర, నల్లజాకెట్‌లో ఆమె ఆకర్షవంతంగా వుంది. ఒక ప్రక్కకి తిరిగి నుంచుని వుండటం వలన యవ్వనం ప్రకృతిలో కలుస్తోంది.

''సత్యంగారూ—''ఆమె కొట్టినట్టు అరిచింది పైట సరిచేసుకుంటూ.

ఉలిక్కి పడ్డాను. ''మేనేజరు నెత్తిన తగ లెయ్యండి'' తపీమని సమాధానం చెప్పేను. శకుంతల కనీసం తనలోతానన్నా నవ్వుకుని వుంటే బాగుండేది. ఉఁహూ— ఏ భావమూ వ్యక్తంకాని ముఖంతో విసవిసా వెళ్ళిపోయింది.

జోక్‌ని ఆనందించటం తెలియని మనుషులు!

నేను అలాగే చూస్తూ కూర్చున్నాను.''ఉద్యో గినులు — పెళ్ళికాని యువతులు'' 'సమస్యలు—సమాజం' నా బుర్రలో తిరగసాగేయి.

''నేను మీకు చాలాసార్లు చెప్పేను. నా వ్యవహారాల్లో తల దూర్చవద్దని''రంగనాధంవచ్చేడు.

రంగనాధం వచ్చేడంటే—మేనెలలో (ప్రత్యేకించి బందర్లో)తుఫానొచ్చినట్టు, రంగనాథం వచ్చేడంటే—బాగా కాలిన పెనం మీద నీళ్ళు చల్లినట్టు, రంగ నాధం వచ్చేడంటే— తెలుగు సినిమాలో నేపథ్య సంగీతం వచ్చినట్టు.

''నేను పనిచెయ్యటంలేదని రిపోర్ట్‌చేస్తావా ?

ఒక్క మనిషి నవ్వడేం ?

నిన్నగాక మొన్నొచ్చావ్—ఏమిటి నీ ధైర్యం ? అసలు నేనెందుకు పని చెయ్యాలీ అని అడుగుతున్నానయ్యా. చెప్పు. సమాధానం చెప్పవయ్యా. ఇరవై నాల్గేళ్ల సర్వీసున్న 'సీనియర్ మోస్ట్'ని నాకా తుక్కుసీటు అంటగట్తాడా ? అందులోనూ ఆసీటు కూడి కలూ, తీసివేతలూ వేయటానికి ఫస్ట్‌ఫారమ్ వాణ్ణి చూసుకుంటే పోయేదిగా.చీ. చీ. ఏం మేనేజుమెంటు? వీళ్లకి పని చెయ్యమని ఎవరయ్యా చెప్పింది ? స్టేట్ మెంటుకు ఫిగర్స్ ఇవ్వలేదనేగా నీ ఫిర్యాదు. అసలీ నెల ఇవ్వనయ్యా ఆ. అంతే... పోయి మళ్లీ డైరెక్టరు తోనో, మేనేజరుతోనే చెప్పుకో. ఏం చేస్తారో నేనూ చూస్తాను...'' దుమ్ము లేపుకుంటూ వెళ్లిపోయాడు రంగనాధం.

''అసలీనెల ఇవ్వనయ్యా'' అన్న అతనిమాటలు గుర్తుకొచ్చేయి. ఇవ్వనుగాక ఇవ్వను—అనవయ్యా స్వామీ మధ్య నాదేం పోయింది. పైవాడు పిలిచి అడిగినప్పుడల్లా నీఘనతే చెప్తూ వుంటాను.

రంగనాథం ఉద్యోగుల్లోని అసంతృప్తికి నిట్ట నిలువు నిదర్శనం అతను ఆఫీస్ టైమ్‌లో ఎక్కువ భాగం అగాథాక్రిష్టి ఎరల్‌స్టాన్లీ గార్డెనర్—లని చదువుకుంటూ వుంటాడు. మిగిలిన కొద్ది కాలాన్ని చక్కగా 'క్యాంటీన్'లో గడుపుతాడు. అది ఇతనికి రీడింగ్‌రూమ్‌గా ఉపయోగపడుతుంది. దినపత్రిక తీసుకుపోయి దాన్లోని ఏ అక్షరమూ వదలకుండా చదివే కార్యక్రమం అక్కడ సాగిస్తాడు రంగనాథం. అతనికి 'జూనియర్స్'ని చూస్తే ఆవకాయకలిపిన చేతులు మండినట్టు ఒకటేమంట ! అంచేతఆయన మొహం ఎప్పుడూ ఎర్ర కిరసనాయిల్ బుడ్డిలాగే వుంటుంది.

రామూర్తి—ట్యూషన్‌మాస్టర్ రామూర్తి !

బాబ్జి—భార్యావ్యాపారానికి ప్రత్యేకాధికారి బాబ్జి !

ఖాశిం—ఆఫీసు ఇరుగ్గా తోచే ఖాశిం !

మేనేజర్—పెదిమలు కదిలించేరూల్‌ని ఖచ్చితంగా పాటించే మేనేజర్ !

శకుంతల — యవ్వనాన్ని ప్రకృతిలో కలుపుతున్న శకుంతల !

రంగనాథం—'ఫ్రస్ట్రేటెడ్' సీనియర్ మోస్ట్' రంగనాథం !

ఒక్క మనిషి నవ్వడేం ?

ఒక్క మొహమ్మా మందారంలా వికసించదేం ?

బ్రతుకు బరువులూ, బాధ్యతలూ, బాధలూ వీళ్లం దర్నీ యంత్రాలుగా, నిరాశకు నిలయాలుగా మార్చి వేసినయ్యా ? అయితే, ఆ బాధలూ, వ్యధలూ వీళ్ల కొక్కళ్ళకేనావుంది ?

సాయంత్రం దాకా ఆలోచిస్తూనే వున్నాను వీళ్లందర్నీ గురించీ.

బెల్ మ్రోగింది. గేటుదాటి ఇవతలికి వచ్చేను.

బారులు తీర్చి వచ్చేస్తున్న వీర సైనికులు ఎదురయ్యారు.

అప్పుడే విరిసిన పువ్వుల్లాంటి వాళ్ళు, అప్పుడే కురిసిన వడగళ్లలాంటివాళ్ళు, అప్పుడే పులు గడిగిన ముత్యాల్లాంటివాళ్ళు అంతా పదేళ్లలోపు పిల్లలు అందరివీ ఒకటేరకం దుస్తులు, అందరి చేతు ల్లోనూ ఒకేరకం పెట్టెలు, అందరి మొహాల్లోనూ ఆనందపు పారిజాతాలు, అందరి కళ్లల్లోనూ అమాయకత్వపు కలువరేకులు.

నేను వివశుణ్ణయ్యాను. నామనస్సంతా ఏదో హాయి నింపుకుంది. మంచుపల్లకీలో వూరేగుతున్న ట్టనిపించింది. భావిభారత పౌరులు. రాబోయే వీళ్ల తరం కూడా వీళ్ళన్నంత అందంగా, ఆహ్లాదకరంగా వుండాలి !

—ఆ రోజు రాత్రి,

చాలా ప్రొద్దుపోయేవరకూ నాకు నిద్రపట్టలేదు. కళాకాంతీ లేని ఆఫీసు వాతావరణం, మొహాల్లో ఏ కోశానా నవ్వులేని ముసురు మనుషులు, హాసమూ, దరహాసమూ, వికాసమూ ఎరుగని మనసులు వాళ్లందరి మునమునలు, పెటపెటలు—ఇవన్నీ తలపుకురాసాగేయి. ఆ తర్వాత అప్పుడే విరిసిరినపూలు, అప్పుడే కురిసిన వడగళ్ళు, అప్పుడే పులుగడిగిన ముత్యాలు కళ్లముందు మెదిలేయి. బారులుతీరి వచ్చేస్తున్న బాలవీరులే. మదిలో నిలిచేరు.

మర్నాడు,

ఆఫీసుకు వెళ్లేనన్నమాటేగానీ మనసు మనసులో లేదు పనిచేయ మనస్కరించటంలేదు.

పన్నెండయింది.

రామ్మూర్తి డైరెక్టరు గదిలోనుంచీ బయటి కొచ్చి, అందరివైపూ అదోలా చూసి తనసీట్లో కెళ్లి కూర్చున్నాడు. అతనివెనగ్గా ఖాశింవచ్చి, ''రామూర్తి గారికి ప్రమోషన్ వచ్చిం''దంటూ వో ప్రకటన చేశాడు.

నేను చాలా హడావుడిగా లేచి గబగబారామూర్తి దగ్గరసా వెళ్ళి అభినందించేను. ''చాలా సంతో షంగావుంది రామ్మూర్తిగారు. కంగ్రాచ్యులేషన్స్'' అని నిండుగా నవ్వుతూ చేయందించేను.

అతను నావైపు నిర్వేదంగా చూసేడు.''దట్సాల్ రైట్'అని ముభావంగా అని ఏదో ఫైల్లో తల దూర్చేడు.


నేను గతుక్కుమన్నాను. రామ్మూర్తినిచూస్తుంటే మా చెడ్డ కోపం వచ్చింది. ''వోరి నీ మొహం మండ. ప్రమోషన్ వచ్చిందన్నా నీ మొహంలో కళ రాలేదు. ఇదేం మనిషివిరా !'

వచ్చి నా సీట్లో కూర్చున్నాను. అప్పటికి తెలి సింది నాకు ఈ వార్త ఎవ్వరిలోనూ ఏ విధమైన ఉత్సాహాన్ని, సంతోషాన్ని, సంచలనాన్నీ కలిగించ లేదనీ, ఎక్కడివాళ్ళక్కడ కూర్చుని మామూలుగా మొహాలు మాడబెట్టుకునే వున్నారనీను. ఈ జనా తరహాకీ, తత్వానికీ ఆశ్చర్యం, బాధ కలిగేయినాకు.

ఆ వేళ సాయంత్రమే రామ్మూర్తిని అభినం దిస్తూ పార్టీ జరిగింది. ఏదో 'తప్పనిసరి తద్దినం పెట్టినట్టు సాగిపోయింది. తతంగమంతా. మా మేనేజరు, డైరెక్టరు, మరో ఆఫీసరూ మాట్లా డేరు. మాట్లాడేరనేకంటే, పెదవులు కదిలించి మొహాన్ని నవ్వుసు పులుముకున్నారంటే బాగుంటుంది మా ఉద్యోగి బృందం మాత్రం పత్లేరు కాయల్లా మొహాలెట్టుకుని కూర్చుండి పోయారు.

ఈ సంఘటనతో మనసంతావికలమై పోయిందినాకు.

(45వ పేజీ చూడండి)


మీ పసిపాప
గట్టిపళ్ళు, పటిష్టమైన
ఎముకల కోసం
మీరు కాల్షియం-శాండోజ్ తీసుకోండి
పసిపాప పెరుగుదలకు తల్లే ఆధారం. కేవలం కాల్షియం మాత్రమే
పసిపాప యొక్క ఎదిగే పళ్లు, ఎముకలను వృద్ధి చెయ్యగలదు.
మీ పసిపాపకు కావలసిన కీలకమైన పాళ్ళలో కాల్షియం
ఇవ్వటం కోసం మీరు తప్పని సరిగా 3-4 కాల్షియం శాండోజ్
బిళ్ళలను రోజుకు 3 సార్లు చొప్పున చప్పరించాలి. కమ్మని,
రాస్‌బెరీ రుచి కలిగిన కాల్షియం-శాండోజ్ విటమిన్లు సి, డి
మరియు బి$_{12}$తో పుష్టివంతం చేయబడింది.
శాండోజ్‌ను విశ్వసించండి—వారు ప్రపంచంలో శుద్ధమైన
కాల్షియం తయారీలో ముందంజ వేసారు.
పాలిచ్చే తల్లికి మిగతావారి కన్న
3 రెట్లు ఎక్కువగా కాల్షియం
అవసరం. మీకు అవసరమైనంతగా
లభిస్తోందా?
కాల్షియం-శాండోజ్®
ప్రతి రోజు ప్రతివారికి
SANDOZ
dCP/CS/8d Tel.

ప్రశ్నావళి

— కె. రామలక్ష్మి

బి. సిహెచ్. ఆర్. పాతపట్నం.

మీరు మగవారు అనే స్వభావంతో అంతకక్షగా జవాబివ్వడం ఏం బాగులేదు.

మగవాళ్ళంటే కక్ష లేదునాకు. ఆడదాన్నొక జడ పదార్థంగా చూసే మగవాళ్ళంటేనే నాకు కక్ష.

బషీర్. కర్నూలు.

మానవుని జీవితం నీటి బుడగలాగా క్షణభంగురం అని తెలిసీ డబ్బుకోసం గడ్డి తింటాడు ఎందుచేత ?

ఆ క్షణ కాలంలోనే—సుఖపడదామన్న తాపత్రయం చేత.

బాలన్. మార్టేరు.

జర్నలిజం అదొక కోర్సా ? జర్నలిస్టు కావాలంటే ఏం చేయాలి ?

ఇప్పుడు డిగ్రీ కోర్సుగా వుంది జర్నలిజం. అది చదివినా జర్నలిస్టు కావచ్చు. కాని ఈనాడు చాలామంది పెద్ద పెద్ద జర్నలిస్టులు—స్వీయానుభవంతో జర్నలిస్టు లయ్యారు. వారి అనుభవం ముందీ కోర్సు అర్థవంతంగా కనుపించదు. అటువంటి వారి కింద పనిచేస్తూ పనినేర్చుకోవడమొక్కటే—జర్నలిస్టు కాడానికి దారి.

(లేదు ఉట్టి పేరే కావలిస్తే—లెటర్ హెడ్ వేయించేసుకోడమే!)

ఎమ్. ఆర్. ఎస్. ఆర్. కాకినాడ.

మనిషికి లక్ష్యం కూడా ముఖ్యం అనే దానిపై మీ అభిప్రాయం."

లక్ష్యమే ముఖ్యం. అదే—బ్రతుకు బాటని సుగమం చేస్తుంది.

రాంబాబు, ఎలమంచిలి.

నాకు కూతురు పుడితే మీపేరు పెడతాను, మీలాగ గర్విష్ఠి అవుతాగని భయంవేస్తుంది.

భయపడుతూ ఆడపిల్లని కనకు రాంబాబూ ఆ భయం ప్రాణానికి తెస్తుంది తరవాత. నాపేరెట్టుకు ఏ సోమిదేవమ్మ పేరో పెడితే నోట్లో నాలుక లేనట్టు..... చిన్నతనంలో పుట్టింటా, పెద్దతనంలో అత్తింటా తలూపుతూ కాలం వెళ్ళబుచ్చుతుంది !... మా నాన్నగారే వుంటే 'అలాంటి తలూపు రోగానికి మందులేదు. ముందునుంచీ కొంచెం వెన్ను నిలిచేలా చూడు' అని హెచ్చరించే వారే!

కె. యు. ఎమ్. ఆర్. తెనాలి.

బ్రతుకే బాధగా, లేచింది మొదలు అవమానాలు, అవహేళనలు జీవితం అంటే విరక్తితో ఏం చేయాలో తెలియక యంత్రంలా పని చేసే మనిషి రేపటిరోజు ఎలా స్వాగతం పల్కుతాడు. . .

ఈ రోజు లేచిన వేళా విశేషం—కాస్త బాధ తగ్గ అవమానంతగ్గి, అవహేళనలు తగ్గి జీవితం మీద కాస్తంత ఆశ కల్గితే. . . ఎంత హాయి—అనుకుంటూ యాంత్రికంగా పని ప్రారంభించడం అలవాటే మనిషికి.

సిహెచ్. పి. వలిగొండ.

నాకు జ్ఞాపకశక్తి తక్కువ.

శుభం. అంతకంటే సుఖం లేదు—ఈ గడ్డు రోజుల్లో.

జనశ్రీ తిరుపతి.

ఉన్నది లేనట్టు, లేనిది ఉన్నట్టు మాట్లాడే ఆడవారిని ఏమని పిలవాలి ?

జాణలు.

కవి హృదయం ఎలా ఉంటుంది ?

ఏం ? మామూలుగానే ఉంటుందే. అడపా తడపా—కాస్త ఎక్కువ స్పందిస్తుందేమో మరి !

ఎస్. పి. ఆర్. విశాఖపట్నం.

మీ కలంలో యింకు యింకేదెప్పుడో ?

మార్కెట్‌లో 'ఇంకు' దొరకనప్పుడు !

ఎమ్ ఎస్. ఎస్ సామర్లకోట.

తమ స్వప్రయోజనాల కోసం ఎన్ను లప్పుదారి పట్టించిన దుర్మార్గులకి, నా వ్యక్తిత్వానికి కళంకం తెచ్చిన వాళ్ళమీద ప్రతీకారం ఎలాచేయాలి ?

మళ్ళీ తమరు దారిలో పడ్డమే - చాలు. అదే ప్రతీకారం కాదా ?

కె. ఎస్. ఎన్. ఆర్. భద్రకాళి (ప. బె.)

జీవితంలో విలువయిన దశ చెప్పకలరా ?

ఏ దశకి ఆ దశలోనే— విలువ ఉంటుంది. పసితనం, చిన్నతనం, యవ్వనం, ప్రౌఢతనం, వృద్ధాప్యం . . . అన్నీ వాటి వాటి ఆనందాన్ని పంచుతూనే ఉంటాయి.

ఐ. కె. ఎమ్. ముదిగుబ్బ.

స్త్రీ పురుషునికంటే ఆకారంలో చిన్నది. మరి తెలివిలోను, పురుషునికంటే తక్కువే అంటారా ?

ఖడ్గమృగానికి శరీరం - కాసులనిసంత - పెదడెంత ఉంది ? ఏనుగ్కి కొండంత ఒళ్ళు. మరి మెదడెంత ఉంది ? బుద్ధి కుశలతని నిర్ణయించేది శరీరం సైజు కాదు—మెదడులోపి మేటరు !

ఎం. వి. ఆర్. బనారుగడ్డ.

మీ జవాబులలో స్త్రీలోకాన్ని ఎంకరేజి చేసి పురుషలోకాన్ని అవమానపరచటం బాగులేదు.

మీరు పొరపడుతున్నారు. స్త్రీ—పురుషుడు 50:50 అని నమ్మే నేను అర్ధ భాగాన్ని ఎలా అవమానిస్తాను ? ఎందుకు అవమానిస్తాను. వెనుకబడినవాళ్లంకదా — ఆడవాళ్లం ! అందుకే ప్రత్యేక సదుపాయాలు !

మధ్యలోకం మనిషి

కొడవంటి కాశీపతిరావు



కన్నెపిల్ల హుషారులా, కింది వర్గం వాళ్ల గంజినీళ్ల సంతృప్తిలా రోడ్డుపక్క కాలవలోని నీళ్లు కిలకిల నవ్వుతూ పరుగులెడుతున్నాయి. ఆ ప్రక్క నేలబారుగా వంగున్న గుడిసె వేయి ఉద్ధరిణులతో దేవుని తీర్థం ప్రజలకు పంచిపెడుతున్న పూజారిలా నిర్మలంగా తళతళలాడుతున్నాది.

రోడ్డుకి రెండోవైపు నున్న షెడ్డు రేకులవిూంచి కారుతున్న ధారలు లెక్కల మేష్టారు గీసిన లంబరేఖల్లా వున్నాయి. షెడ్డు సమాజంలోని విూది వర్గానికి ప్రతినిధి అయితే అందులోని కుళ్లులా ధార లెంత కారుతున్నా దాని ముందున్న కాలవలోనే మురుగుతోంది. ఇటు చేరదామా అటు పోదామా అని ఊగిసలాడుతున్న మట్టిగోడల పెంకుటిల్లు ఏపాటి చిన్న చినుకులు పడినా పడిపోయేలా వుంది. చూస్తూంటే సమాజంలో ఏలాంటి చిన్న మార్పు వచ్చినా బ్రతుకులు కూలిపోయే మధ్యతరగతి ప్రజలా వుందది.

దారంట పోతూ వర్షానికి దొరికిపోయి, స్కూటరుతోపాటు ఆ షెడ్డులో, చేరేడు ఆనందబాబు. నా బతుకు తెల్లారినా ఫర్వా లేదుగాని నా సైకిలు కేరేజికున్న ఫైళ్లు తడిస్తే మాత్రం ఇంతింతల వడగళ్ల వాన నా నెత్తిన పడుతుందేమో నన్న భయంతో ఆదరాబాదరా మరో గుర్నాధంకూడా అందులో చేరేడు.

ప్రారంభం తక్కువ శ్రుతిలో వుండి పోను పోను ఉచ్ఛస్థాయి నందుకునే సైరన్ కూతలా వాన జోరు హెచ్చయినట్టుంది. దాంతో గుడిసె ముందరి కాలవ ప్రవాహం ఎక్కువై ఆ వూరి చివరి ఫేక్టరీలో పనిచేసే కార్మికులు తాగే పదిపైసల టీ నీళ్ల రంగు తేలింది! షెడ్డు ముందరి కాలవలో మురుగు నీళ్లా ఫ్యాక్టరీకి తెచ్చే క్రూడాయిల్లా వుంది.

''వర్షం ఎక్కువైనట్టుంది'' అన్నాడు వర్షంలోకి చూస్తూ ఆనందబాబు ... ఎదురుగా గోడ లేదు కాబట్టి షెడ్డుతోనో, మట్టిగోడల పెంకుటిల్లుతోనో. మిన్నూ మన్నూ ఏకంచేసే శ్రామిక వర్గంలోని విప్లవాన్ని చూసి ఝడుసుకుని ప్రాణా లరిచేతిలో

పెట్టుకునే కేపిటలిస్టుల భయం అతని గొంతులో తొణికిసలాడింది.

వర్షాన్ని చూసి అప్పటికే గజగజలాడి పోతున్నాడు గుమస్తా గుర్నాథం. 'దీనికిదేం పోయీకాలం పట్టుగుంది. ఆఫీసు చేరేవరకైనా ఆగిందికాదు దొంగముండా వర్షం.' అనుకుంటూ వర్కర్సంతా సమ్మెలో దిగితే అటు వాళ్ళతో కలవనూ లేక సమాధానపరచనూ లేక మధ్య నలిగిపోయే ఆ వూరి చివరి ఫేక్టరీ మేనేజర్లా ఇబ్బంది పడిపోతున్నాడు. స్కూటరుబాబు ఎవరితో మాటాడేడా అని చుట్టూరా చూసి తనతోనే అని నిశ్చయించుకుని సంకట పరిస్థితిలో ఫేక్టరీ యాజమాన్యం దయతో మాటాడితే పొంగిపోయే మేనేజర్లా, రక్తంలేని నవ్వొహటి నవ్వేడు.

"ఎక్కడా తెరిపిచ్చేట్టు లేదు బాబూ." అన్నాడు చివరికి. వర్షం తగ్గితే బాగుండునన్న ఆశ, తగ్గదేమో నన్న భయం ఉందా గొంతులో. వర్షం పడకపోతే పంటలు పండవూ, పండకపోతే ధర లెక్కువైపోతాయేమో నన్న ఆలోచనా లేదు, అప్పటికా అవసరమూ లేదతనిలో. ఉద్యోగులు సమ్మె విరమిస్తే బాగుండుననే కాని, ఎందుకు చేస్తున్నా రెవరికోసం చేస్తున్నారని ఆలోచన లేని సమ్మె చేయని ఎన్జీవో మనస్తత్వం ఉందతనిలో.

నిశ్శబ్దంలో గడియారపు శబ్దంలా, పగలంతా శబ్దం చేసిన ఫేక్టరీలో రాత్రిపూట నిశ్శబ్దంలా నిశ్చలంగా ఒకే మోస్తరుగా పడుతోంది వర్షం.

నున్నని తార్రోడ్డుమీద పేలాపు గింజల్లా తుళ్ళుతున్న ఇంతింతలేసి చినుకులు చూస్తూండగానే ఆకాశమ్మీది దేవుళ్ళందరూ షాట్‌పుట్ ఆడుతూంటే దొర్లి కింద పడుతున్నాయా అన్నట్టు ఎంతంతలేసి చిన్నసైజు ఇనపగుళ్ళ వర్షంగా మారి బాదుతోంది.

ఆ చుట్టుపక్క లెక్కడో బేరం దింపేసేడు కాబోలు రంగన్న రిక్షాను షెడ్డులో దూర్చేసి తానుకూడా దూరేడు వర్షం ఎక్కువవ్వడంతో. దేవుడి విగ్రహంలా నల్లగా నిగనిగ లాడుతున్నాడు. అప్పటి కెంతసేపటి నుండి వర్షంలో నానుతున్నాడో నెత్తిమీది నుండీ, కట్టుకున్న బట్టల నుండీ నీళ్ళు కారుతున్నాయ్. బట్టలు పిండుకుని, చేత్తోనే మొహంమీదా, చేతులమీదా వున్న తడిని ఊడ్చుకుని దులుపుకొంటున్నాడు.

"ఒరేయ్ కళ్ళు కనపట్టం లేదేంట్రా?" అంటూ గర్జించేడు ఆనందబాబు. ఏవో రెండు దేశాల మధ్య యుద్ధం ఆపడానికి సమావేశమైన ఐక్యరాజ్య సమితి కార్యాలయం పక్కనే ఆ రెండు దేశాలూ కూడబలుక్కుని బాంబులు వేస్తే అదిరిపోయే సమితి కార్యదర్శిలా తుళ్ళిపడ్డాడు గుర్నాథం. మెల్లిగా తలకాయ తిప్పి "సూణ్ణేదు బాబూ... అనేసి మళ్ళా తన పనిలో మునిగిపోయేడు రంగన్న.

"దొంగ రాస్కెల్... మళ్ళా అదే పన్జేస్తున్నావ్... కళ్ళు నెత్తిమీది కొచ్చేయా?" అంటూ మరింత రోషంతో మెరుపులా వెళ్ళి పిడుగుల్లా పడపడ లాడించేసేడు ఆనందబాబు. సంగతేవిటో తెలీకపోయినా మూడో వాడు కాబట్టి ఆనందబాబు చేతులు పట్టుకుని వెనక్కి లాగేసేడు గుర్నాథం.

"సూణ్ణేదు బాబూ అన్నా ఇదేవన్నేయంరా దేవుడా...!" అంటూ గొణుగుతున్నాడు రిక్షా రంగన్న.

"రిక్షా తోలుకునే వెధవలకి ఎంత పొగరో చూడండి. చూడలేదంటూ మళ్ళా ఆ పనే చేస్తున్నాడు. ఒంటిమీది నీళ్ళాడ్చి నామీదే దులిపేస్తున్నాడు..." అంటూ ఆవేశంతో వగరుస్తున్నాడు ఆనందబాబు.

"ఈసారికి వాణ్ణి క్షమించెయ్యండి..." అంటూ ఆయనకీ, "ఏవిరా పక్కన ఎలాంటి మనుషు లున్నారో చూసుకుని దులపవూ — పైగా పెద్దాళ్ళతో తగువులు తెచ్చుకుంటారేంరా..." అంటూ రిక్షావాడికీ సర్ది చెప్పేడు గుర్నాథం.

"ఇలాంటి వాళ్ళని క్షమించాలా...? చిరెయ్యాలా...!" అంటూ ఇంకా పొడిగిస్తూ ఆనందబాబూ... "ఆ సీరేత్తావు!? ఏటి, నీకేనేటి బలవుంది... ! రిక్షావోల్లంతా ఏకవయితే మీ పొప్పురేటర్లందర్నీ ఉప్పెన్నాగా తుడిసేత్తాం..." అంటూ మీది మీదికి వస్తూ రిక్షావాడు దెబ్బలాడుకుంటున్నారు.

గుర్నాథం "ఏదో చిరాకులో ఉన్నారు కావొలాయన... దానిమీద నువ్వు నీళ్ళు దులవరించేసరి కోపవొచ్చింది. ఊరుకోరా నాయనా" అంటూ రిక్షావాణ్ణి సముదాయించేడు. తర్వాత తగ్గు గొంతులో... "తక్కువ్వాళ్ళ నోళ్ళలో నోళ్ళు పెట్టకూడదు బాబూ... మనకే పరువు తక్కువ..." తగువు లెప్పుడూ ఉన్నవాడికీ లేనివాడికీ వస్తాయ్యా, తగ్గించినా హెచ్చించినా వాటి బాధ్యత మాత్రం మధ్యవాడిదే నన్నంత సహజంగా ఆనందబాబుకి కూడా బోధపర్చేడు గుర్నాథం.

దాంతో ఇద్దరూ శాంతించేరు. కాని సంస్కారం తగ్గిపోయి ప్రతి చిన్న విషయానికీ తగువులు తెచ్చుకుని అవి యుద్ధాలుగా మార్చేసుకునే మానవజాతి మీది అసహ్యాన్నంతా భళ్ళున కక్కేస్తోంది ప్రకృతి. యుద్ధ సమయాల్లో దాని తీవ్రతని ఎక్కువ చేసి తద్వారా డబ్బు చేసుకునే కేపిటలిస్టుల్లా వర్షం చేస్తున్న ఆర్భాటాన్ని రెండింతలు చేసి చూపుతోంది రేకుల షెడ్డు. ప్రపంచం అల్లకల్లోల మైపోతున్నా చెక్కుచెదరని గడ్డిపరకలా చీకటిని పొట్టలో దాచుకుని అలానే వుంది గుడిసె. మట్టిగోడల పెంకుటిల్లు మాత్రం ఏ మైపోతానో అన్న భయంతో ప్రకృతికి ఉడతాభక్తిగా ఒక్కో పెంకూ, ఒక్కో మట్టిపెళ్ళా సమర్పించుకుంటోంది.

వాళ్ల మెదళ్లలో ఐక్యరాజ్య సమితి కెన్ని సమస్యలున్నాయో అన్ని ఆలోచనలూ ముళ్ళు వేసుకుంటున్నాయి. ప్రపంచంలో అల్లర్లూ, యుద్ధాలూ ఎక్కువైపోతూంటే ఆ సమస్యలు మరింత జటిలమైపోతున్నట్టుగా, వర్షం ఎక్కువౌతున్నకొద్దీ ముగ్గురికీ వాళ్ల

రక్తదానం !

ఆస్పత్రులలో కలుషిత రక్తం రోగుల శరీరాలలోకి ఎక్కించబడే ప్రమాదం ఉన్నదని, రక్తదానానికి డబ్బులు ఇస్తున్నందువల్ల కొందరికది 'వృత్తి' అయిందనీ, రోగాలున్నా చెప్పరనీ, కలుషితరక్తం ఎక్కించడం వల్లే పచ్చకామెర్ల వ్యాధి పెరుగుతోందనీ, భారత్ రెడ్‌క్రాస్ సంస్థ హెచ్చరించింది. ఈ ప్రమాద నివారణకు ఆరోగ్యానికి సంబంధించిన వివరాలన్నీ క్షుణ్ణంగా తెల్సుకున్న తరువాతనే రెడ్‌క్రాస్ సంస్థ రక్తం తీసుకుంటోంది. రక్తదానానికి 18 - 25 వయస్సుగల యూనివర్శిటీ విద్యార్థులు మాత్రమే ముందుకొస్తున్నారట. ప్రభుత్వాధికారులు, పారిశ్రామిక కార్మికులు చాలా తక్కువగా ముందుకొస్తున్నారు అని కూడా సీరి పరిశోధనలో వెల్లడైంది.

వాళ్ల ఆలోచనలు మరింత పిచ్చెక్కిస్తున్నాయ్.

ఇవాళ్ల ఫేక్టరీ ఇన్‌స్పెక్టరు పదోగంటకల్లా వస్తానన్నాడు. తొమ్మిదిగంటలకే తను చేరుకుని ఏ సెప్షనూ గి సెప్షనూ ఇచ్చేసి ఒద్దరగొట్టేస్తే తనకు మేకు దిగ్గొట్టించకుండా వుంటాడు. అసలే వాడు చండశాసనుడు. స్టాఫ్‌తో చెప్పేడు తను. కాని వాళ్లకేం పోయింది. బాధ్యతగా ఆయనకి సదుపాయాలు చూస్తారన్న నమ్మకమేముంది. పైగా ప్రొప్రయిటరు లేడుకదా అని ఈ యూనియన్‌వాళ్లు లేనిసీ పోనిపీ చెప్పెయ్యొచ్చు. పోనీ స్కూటరక్కడే లాక్ చేసేసి రిక్షాలో వెళ్లిపోదామా అంటే వెధవ వీడెక్కడే వున్నాడు. పైగా ఇప్పుడే దెబ్బలాట జరిగింది. తను పిలుస్తాడా... ఛఛ ప్రిస్టేజి పోతుంది. ఊరుకుంటూంటే అప్పుడే పదిన్నర అయిపోయింది. కిందా మీదా పడుతున్నాడు ఆనందబాబు.

రెండు రోజులుగా జమాబందీ జరుగుతోంది. ఇవాళ్టి ఫైల్సు రాత్రంతా యింటి దగ్గర కూర్చుని అప్ టు డేట్ చేసేడు. ఎంత తొందరగా వెళ్దామన్నా పాడుముండా వర్షం పట్టుకుంది. ఏవిటి చెయ్యడం. తెగించి వెళ్లిపోదామంటే ఫైల్సుకి రక్షణే లేదు. సైకిలు షెడ్డులోనే వదిలేసి రిక్షాలో పోదామంటే, సైకిలుకి లాకూ లేదు జేబులో డబ్బులూ లేవు. దేవుడా ... వర్షం తగ్గించు అని ప్రార్థించడం తప్ప యింకేం చెయ్యగలను ... అంటూ నిస్సహాయంగా వాపోతున్నాడు గుమస్తా గుర్నాధం.

వారసంలో చేరం గ ది తే బాగ్గిట్టుబాటవుద్ది. ఇందాకటి బేరం రెండ్రూపాలు కిట్టింది. ఇంత పెద్ద వానయితే ఎవలూ రిక్షా ఎక్కరు. తడిసిపోతారు. కసింత తెరిపిచ్చినాదంటే బేరం తగులుద్ది. ఇయ్యాల ఎందుసేపలు కొనాల. మాపటికి ఓ గళాసు ఎక్కువేసుకోవాల. మరింకేటి తడితే మాత్రం జొరంగిరం మందాపల కొలాదేటి అనుకుంటూ బేరం కోసం ఎదురు చూస్తున్నాడు రిక్షా రంగన్న.

బుద్ధిగా పన్జేసే వాడెవ్వడూ బాగుపడ్డన్న సంగతి తెలీదుకామోసు. గడియారం ముళ్ళు ఎండా వానా చూడకుండా తెగ పరిగెడుతున్నాయ్. పదిన్నరల్లా పదకొండయింది. ఇక ఆనందబాబు ఆగలేకపోయేడు.

"మేస్టారూ... మీ రెక్కడి కెళ్ళాలి ?" అంటూ గుర్నాధాన్నడిగేడు. ఉన్న వాడు ఆరుస్తాడా తీరుస్తాడా అనుకున్నా ఎప్పటి కప్పుడు వాడు మాటాడ్తే భుజాలు పొంగిపోతాయి మధ్యవాడికి.

"తాలూకాఫీసుకు బాబూ..." అన్నాడు వినయంగా.

ఒక గడియ చెప్పడమా మానడమా అంటూ ఆలోచించి నీళ్లు నమిలి కాస్త హోదాలో... "చిన్న హెల్ప్ చేస్తారేవిటి... మరేంలేదు ఆ రిక్షా కాస్త కుదురుస్తారూ... మీకూ అర్జెంటైతే ఈ రిక్షాలోనే వద్దురు గాని" అన్నాడు.

మీదివాడికి తెలుసు ఎవర్నెక్కడ గురి చూసి కొడితే ఎలా పన్జేస్తాడో. "అబ్బెబ్బే... నే నెందుకండీ... పైగా నా సైకిలూ... రిక్షా మాటాడులానుండండి... ఇంతకీ మీ రెక్కడి కెళ్ళాలి బాబూ..."

"మా ఫేక్టరీకి..." అంటూ ఇంకేదో చెప్పబోయేడు ఆనందబాబు.

"ఓహో..." అనుకుని "ఒరేయ్ బాబూ పూరి.చివర ఫేక్టరీక్కడతావురా" అంటూ "ఎంత ?" అనడిగేడు గుర్నాధం.

'ఏటి నువ్వు రిక్షా ఎక్కుతావేటి. మొహం సూడ్రా' అన్నట్టుగా చూసి, "మూడ్రూపాలు" అన్నాడు కేర్‌లెస్‌గా రిక్షా రంగన్న.

"ఎంత వర్షమైతే మాత్రం అంతెక్కువేమిట్రా... ఆ బాబూ రోజూ వెళ్తున్నదే గదా రూపాయిన్నరకి..." అన్నాడు గుమస్తా.

"అలాగవుతే మూడ్రూపాలే... ఇష్టవయితే ఎక్కమను. కష్టవయితే మానీ." అంటూ కుండ పగలేసేడు 'నీకని వుంటే అద్దురూపాయైనా తగ్గిద్దునేమో' అన్నట్టుగా.

ఆనందబాబు స్కూటర్ లాక్‌చేసి మాటాడకుండా దర్జాగా రిక్షా ఎక్కిపోయేడు. "మీరూ రండి ... డ్రాప్ చేస్తాను." అన్నాడు తొంగిచూస్తూ ఫార్మాలిటీకి ... మనసులో మాత్రం 'వీడు రాకపోతే బాగుణ్ను' అనుకుంటూ.

"అబ్బే లేదు బాబూ. మీరు వెళ్లిరండి ... ఒరేయ్ లాగించరా రిక్షా..." అంటూ సగం ఏడుపు ముఖంతో రిక్షావాణ్ణి కేకేసాడు.

బంగాళా దుంపలతో ఊరగాయ

కావలసిన వస్తువులు :

బంగాళాదుంపలు 1 కె.జి., మెంతిని ఉప్పు 1/8కె.జి., ఆవనూనె 1/2కె.జి, నిమ్మకాయలు 1/2 కె.జి.. శనగ పప్పు 2 టేబిల్ స్పూనులు, మినపపప్పు 2 టేబిల్ స్పూన్లు, తెల్ల ఉల్లి (వెల్లుల్లి) నాలుగు పాయలు, ఎండు మిర్చి 6, ఆవాలు 2 స్పూన్లు, మిరపపొడి (కారం) 1/8 కె. జి., పసుపు ఒక చెంచా, కరివేపాకు కొంచెం.

చేసే విధానం:—

దుంపల్ని శుభ్రంగా కడిగి ఒక్కొక్కదాన్ని నాలుగు లేక ఆరు ముక్కలుగా తరిగి కొద్ది సేపు ఎండబెట్టి ఉప్పు, కారం, ఆవపిండి, పసుపు, 300 గ్రాముల నూనె, ఒక వెడల్పాటి బేసిన్‌లో వేసి బాగా కలిపి జాడీలోకెత్తి బాగా మూతి బిగించాలి. 2 రోజులు అట్టే పెట్టాలి.

మూడవ రోజు నిమ్మరసం తీసి పోసి, మిగిలిన 200 గ్రాములనూనెలో పోపు గింజలు పై చెప్పినవి (కరివేపాకుకూడా) వేసి చల్లారిన తరువాత వాటితో చేర్చి బాగుగా కలిపి 10 రోజుల తరువాత వాడుకోవచ్చు.

చేయడం సులువు. సంవత్సరం పొడువునా నిల్వ ఉంటుంది, ఖర్చు తక్కువే. ముక్కలు బాగా పూరి కొత్త ఆవకాయ ముక్కలా ఉంటాయి.

—శ్రీమతి లక్ష్మి సురేష్

గుమస్తా గుర్నాధం ఒక్కడూ మిగిలేడు. జమాబందీకి ఆలస్యం అయినందుకు పడే తిట్లూ, వచ్చే శ్రీముఖాలూ ఊహించుకుంటే పడుతున్న వర్షానికి నాలుగింతలుగా కనిపించని వర్షాన్ని కురిపిస్తున్నాయి అతని కళ్లు.

వర్షం ఇంకా బాదుతూనే వుంది. రేకుల షెడ్డు ఉన్నవాడిలా యింకా డబ్బాకొడుతూ డబడబ లాడుతూనే వుంది. దాని ఎదురుగా గుడిసె కూడా అలానే వుంది.

కాని ... కాని ... కరువొచ్చినా, ఖరీదులెక్కువైనా, యుద్ధాలొచ్చినా, ఉత్పాతాలు ముంచినా, విప్లవాలొచ్చినా, వింతలు జరిగినా, సమ్మెలు చేసినా, షోకులు మారినా, నలిగిపోయేదీ... చితికిపోయేదీ ... చివరికి ఆహుతయేదీ ... మధ్యతరగతివాడే నన్నంత సహజంగా ఆ పక్కనున్న మట్టిగోడల పెంకుటిల్లు మాత్రం కూలిపోయింది.

కున్న నిర్మాత జయకృష్ణను, సహనిర్మాత కె. ఎస్. వాయుడ్ని అభినందిస్తున్నాను.

కార్యనర్తి, బాలవర్తి వేషాలకు సరితూగే వ్యక్తులను పెట్టినప్పుడే కథ రాణిస్తుంది. బాల నాగిమ్మకు జమున నూరుశాతం సరిపోతుంది. సంగుగా కాంచన ఎనభై శాతం సరిపోతుంది. మా య ల ఫ కీ రు గా సత్యనారాయణ కరెక్టుగా వుంటాడు.

కృష్ణ, జమునల విలాస యాత్ర

అన్యోన్య దాంపత్యానికి నిలయమై, అను రాగాను బంధానికి ఆలయమై, నీతి — నిజాయితీకి ప్రతిరూపమై జీవితాన్ని సాగించే పవిత్ర దంపతులు కృష్ణ, జమునలు. వీళ్ల కడుపున యిద్దరబ్బా యిలు, ఒక అమ్మాయి పుట్టారు. ప్రాథమిక పాఠ శాలలో చదివే వయస్సు వాళ్లది. స్కూలుకి సెల వులు యిచ్చారు.

తమ పాప, బిడ్డలతో అలా దేశాన్ని విహరించ డానికి ఆ దంపతులు బయల్దేరారు. మొదటి మజిలీ భాగ్యనగరం. రెండవ క్యాంపు కోవలం. మూడవది మహాబలిపురం.

''ఇది విలాస యాత్ర
ఇది వినోద యాత్ర
పిల్లలతో పాపలతో
చల్లగ సాగే విహార యాత్ర'' అంటూ

పిల్లల్ని ఆడిస్తూ, నవ్విస్తూ, అనురాగాన్ని చవి చూపిస్తూ ముచ్చటగా మూడురోజులు గడిపారు. ఈ వుల్లాస పయనం గోపాలకృష్ణా ప్రొడక్షన్స్ వారి ''దీర్ఘసుమంగళి'' చిత్రంలో కనిపిస్తుంది.

హీరో కృష్ణకు యిటీవల యింత మంచి పాత్ర ఏ సాంఘిక చిత్రంలో దొరకలేదంటే అబద్ధం అవదు. ఎంతో హుందాగా, నిండుగా, నిగ్రహంగా రఘు పాత్రలో కృష్ణ రాణించాడు. జానకిగా జమున అద్వితీయంగా నటించింది. ఒక పవిత్ర మైన చిత్రాన్ని తీసిన గోపాలకృష్ణకు, దర్శకత్వం నెరపిన హేమాంబరధరరావుకు ప్రజా దీవెనలు లభించుగాక !



జమునకు చెంపదెబ్బ!

ఇంత ధైర్యం ఎవరికి వుంది ? నాకూ ఆశ్చర్యం వేసింది. కానీ జరిగిన సంఘటనను కళ్లారా చూచాను. అందుకే ధైర్యంగా వ్రాయ గలుగుతున్నాను.

సిరిసంపదలకు లోటులేదు. కానీ ఆమెకు మెకానిక్ ఎదలో చోటుకావాలి. అతడి ప్రేమను పొందాలనుకుంది. అతడ్ని వెంటాడింది. మొత్తా నికి అతగాడికి సన్నిహితురాలైంది.

ఒకరోజున ఆయన మహాబలిపురం వెళ్లాడు. అతడికి పూలమ్మే పిల్లగా సాక్షాత్కరించింది. పేదపిల్ల అనుకుని, ఆమెనతనుకూడా ప్రేమించాడు.

కానీ ఒకరోజున కథ అడ్డం తిరిగింది. ఆమె ఒక శ్రీమంతురాలు అన్న నిజం బయటపడింది. తన తల్లి నుదుట కుంకుమబొట్టుకు చోటులేకుండా చేసిన దుర్మార్గుడి కూతురు అని తెలిసింది. ప్రళయ కాల రుద్రుడయ్యాడు. కోపంలో ఏం చేశాడో తెలుసా ? ఆమెను లాగి లెంపకాయ కొట్టాడు. ''కట్'' అన్నారు దర్శకుడు ప్రత్యగాత్మ.

ఈ హృద్యమైన ఘట్టం పద్మజా మూవీస్ వారి ''దీక్ష'' చిత్రంలో కనిపిస్తుంది. మెకానిక్‌గా మా అభిమాన నటుడు రామారావు, శ్రీమంతుడి కుమార్తెగా జమున నటించారు నటరత్నకు సవతి తల్లిగా అంజలీదేవి, సవతి చెల్లెలుగా కె. విజయ, ఆమె ప్రేమికుడిగా రాజబాబు అగుపిస్తారు. ఈ చిత్రాన్ని కె. కుటుంబరావు, వజ్జె సుబ్బారావు నిర్మిస్తున్నారు.

బాలనాగమ్మగా జమున!

గత వారం ''బాలనాగమ్మ'' చిత్రం గూర్చి కొంత వ్రాశాను. అప్పుడు బాలనాగమ్మ పాత్రను పోషించేది ఎవరో వ్రాయలేదు. ఇప్పుడు అందిన సమాచారంబట్టి బాలనాగమ్మగా జమున నటిస్తు న్నట్టు తెలిసింది.

మాయల మరాఠీ పాత్రను స్వర్గీయ గోవింద రాజుల సుబ్బారావు అద్వితీయంగా పోషించారు. మహానటుడు ఎస్వీరంగారావు అసమానంగా నటించారు. ఇప్పుడు సత్యనారాయణకు అట్టి క్లిష్ట మైన వేషం లభించింది. ఆ పాత్రలో తన ప్రత్యేకతను చూపెట్టగల ప్రతిభ సత్యానికి వున్నది. అతడ్ని కవ్విస్తూ, ప్రేమవర్షాన్ని కురిపిస్తూ, హృద యానికి దగ్గరగా వుండే సంగు పాత్రను కాంచనకు యివ్వడం సమంజసంగా వుంది. దీనిని ఒక అపూర్వ చిత్ర కావ్యంగా రూపొందించే శక్తి, శ్రద్ధ సి. ఎస్. రావుకు వుంది.

ప్రజలు ఎక్కువగా ఆదరించే కథలలో బాల నాగమ్మ ఒకటి. ప్రజలు యిష్టపడే కథను ఎన్ను

''ఇంటి కోడలు''లో వరలక్ష్మి, రంగారావు



ఫోటో ఎంతపని చేసింది ?

వాణిశ్రీ యింటికి కృష్ణకుమారి, రాజసులోచన వచ్చారు. ఇంటికొచ్చిన అతిథులకు ఆమె రాజోపచారం చేసింది. ఏమీ తోచడంలేదమ్మా అంటే, ఈ ఆల్బం చూస్తూవుండండి అంటూ తన వద్దనున్న దాన్ని వాళ్లకు యిచ్చింది. వాళ్ల ఫోటోలు తిరగేస్తూ ఒకచోట ఆగారు. ఇది నీ పెళ్లినాటిదా ? అని ఒక ఫోటో తీసి ప్రశ్నించింది, రాజసులోచన "కాదు. నేను, మా అన్నయ్య తీసుకొన్నది" అంది వాణిశ్రీ. ఏమిటీ, అప్పుడే మూడడం అయిపోయిందా ? అంటూ వాణిశ్రీ వాళ్ల సరసన కూర్చుంది. కాసేపు పిచ్చాపాటీ జరిగింది. నిద్ర వస్తుందమ్మా అంటూ కృష్ణకుమారి, రాజసులోచన పడక గదిని ప్రవేశించారు. గుడ్‌నైట్ చెప్పి వాణిశ్రీ తన గదిలోకి వెళ్లింది.

పడకలో పడుకున్నదేగాని, రాజసులోచన బుర్ర అంతా ఆల్బంమీదే. మెల్లగా లేచింది. బీరువా తెరిచింది. అందులోంచి ఆల్బం తీసింది. ఒక ఫోటోను తస్కరించింది. ఆ ఫోటోను తన అత్తమామలకు చూపించి మరిదిగారి జీవితంతో చెలగాట మాడింది. తను దొంగిలించిన ఫోటోను ఎక్కడో వున్న శోభన్‌బాబుకు పంపించింది. అతడు ఆ ఫోటోను చూచి నిర్ఘాంతపోయాడు. తను ప్రేమించిన రాణి (వాణిశ్రీ) యింతపని చేసిందా అని తల్లడిల్లిపోయాడు. ఇంతకీ ఆ ఫోటోలో వున్నది ఆడవేషంలో వున్న (దివాకర్) శ్రీధర్ అని తెలిసి నప్పుడు శోభన్ కుమిలి కుమిలి ఏడ్చాడు. ఈ గమ్మత్తయిన ఘట్టం సురేష్ మూవీస్ వారి "చక్రవాకం" వర్ణ చిత్రంలో కనిపిస్తుంది. ప్రముఖ నిర్మాత రామానాయుడు నిర్మిస్తున్న ఈ చిత్రానికి విక్టరీ. మధుసూదనరావు దర్శకుడు.

ఒకమ్మాయి కథ

కిశోర్ పిక్చర్స్ నిర్మిస్తున్న చిత్రం పేరు యిది. దీనిలో విజయలలిత ధరిస్తున్న పాత్ర ఆమె నట జీవితంలో కొత్త మలుపును తెస్తుందట. ఈ చిత్రానికి కథ, మాటలను కనకమేడల వ్రాసి, అతడే దర్శకత్వం కూడా చేస్తున్నాడు.

గిరిబాబు గ్రేడు

ఇంతవరకు విలన్ వేషాలను మాత్రమే వేస్తూ వచ్చే గిరిబాబుకు యిప్పుడు గ్రేడు పెరిగింది. హీరో అయ్యాడు "ఒకమ్మాయి కథ" చిత్రంలో. ఈ చిత్రానికి బి.గోపాలంసంగీతాన్ని,మోహన్ కృష్ణ ఛాయను, సోమనాథ్ కళను నిర్వహిస్తున్నారు.

మైసూర్ షూటింగు !

ప్రీమియర్ స్టుడియోలో యిప్పటికి రెండుసెట్లలో పని పూర్తయ్యే సరికి, పదిరీళ్ల చిత్రం వచ్చినట్టు అధికార వార్త. ఈ చిత్రంలో డాక్టర్ రెడ్డి (తిరపతి నివాసి) దుష్ట పాత్రను ప్రతిభావంతంగా పోషిస్తున్నట్టు వార్త. ఉపపాత్రలను కె. వి. చలం, ఉదయలక్ష్మి, జయ విజయ, వెంకటేశ్వరరావు ధరిస్తున్నారు.

రచయితగా వుండి, జర్నలిస్టుగా వుండి, ప్రింటింగ్ ప్రెస్ వుండి యిప్పుడు దర్శకుడి హోదాను కూడా అందుకున్న కనకమేడలకి అతడి పేరులోని రుచిని దేవుడు చూపించుగాక !

జులై 25 న బలిపీఠం

ప్రసిద్ధ రచయిత్రి రంగనాయకమ్మ రాసిన నవలకు రంగుల రూపం యిస్తున్నది రవిశంకర్ ఆర్ట్ పిక్చర్స్. ఈ నవలను చదివిన కొందరు మొదటి రెండు వందల పేజీల వరకు కథ సారస్యంగా లేదని చెపుతున్నట్టు నిర్మాత వై. సునీల్ చవుదరి చెప్పారు.

కథా ప్రారంభం

"బలిపీఠం" చిత్ర కథ నవలలో 197వ పేజీ నుండి ఆరంభ మవుతుంది. పతాక సన్నివేశం కూడా సినిమా టెక్‌గా మార్చబడింది. ఈ చిత్రానికి దాసరి నారాయణరావు మాటలను వ్రాసి, దర్శకత్వాన్ని చేపట్టారు. షూటింగు జులై యిరవై అయిదున ఆరంభం.

ఏడు మాసాల షూటింగు

జులై నుండి డిశంబరు వరకు షూటింగు జరుగుతుంది. ఈ చిత్రంలో శోభన్, శారద, రాజబాబు, రోజారమణి, అల్లు రామలింగయ్య ముఖ్య పాత్రధారులు. దీనికి చక్రవర్తి సంగీతాన్ని, రాము చవుదరి ఛాయను, సత్యం కూర్పును, కొసరాజు సుబ్బారావు నిర్మాణ బాధ్యతను నిర్వహిస్తున్నారు.

ఈ నవల కోసం ఎందరో ప్రయత్నించారు. ఎడిటరు సత్యం ద్వారా సునీల్ చవుదరికి లభించింది.

జేబులు జాగ్రత్త!

ప్రజలారా ? కాస్త హెచ్చరికగా వుండండి. లేకపోతే మీ జేబులు కత్తిరించే మనిషి వస్తున్నాడు. తర్వాత బాధపడి ప్రయోజనం లేదు. బరువుగా కనిపించే జేబులను కత్తిరించి, బలహీనంగా వుండే జేబులను నింపడానికి కంకణం కట్టుకున్నాడు. ఎవరని అడగరేం ?

జేబు దొంగ ఎవరు ?

ఖైదీగా మిమ్మల్ని మెప్పించిన శోభన్‌బాబు జేబు దొంగగా రాబోతున్నాడు. ఇంతవరకు చెయ్యని వేషం యిది. అడుగడుగునా సంభ్రమాశ్చర్యాలను కలిగించే పాత్ర యిది. వైవిధ్యం వున్న, వింత మనస్తత్వం గొన్న విచిత్రమైన పాత్ర యిది. ఇది శోభన్‌కి పెద్ద వెరైటీ. ఈ చిత్రానికి విక్టరీ మధుసూదనరావు దర్శకుడు.

సమత ఆర్ట్స్

"జేబు దొంగ" నిర్మాతలు యిద్దరు. చటర్జీ, వి. ఆర్. యాచేంద్ర. మొదటి మనిషిదే కథ కూడా. మాటలను ముళ్ళపూడి, సంగీతాన్ని చక్రవర్తి, కూర్పును అంకిరెడ్డి, కళను కుదరవల్లి చేపట్టారు. ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మితమయ్యే యీ చిత్రానికి ఎస్. వెంకటరత్నం ఛాయాగ్రహణ దర్శకుడు. ఈ చిత్రంలో మంజుల, రాజబాబు, రావు గోపాలరావు ముఖ్య పాత్రధారులు.

అగస్టులో షూటింగు ఆరంభం. డిశంబరుకు సమాప్తం. యువతరాన్ని పురూత లూగించే హుషారయిన కథ యిది.



— "మంచి మనుషులు"లో





"నృత్యకళ్యాణి" ప్రారంభోత్సవం : చంద్రకళ, మంజుల, కళ్యాణి

విస్కీ తెచ్చిన వనిత !

ఆ రోజు విజయలలితకు తొలిరేయి. అప్సరస కాంతలా ముస్తాబై విస్కీ బాటిల్‌తో శోభనపు గదిని ప్రవేశించింది. పడకపై పవళించి యున్న కృష్ణంరాజుకు చేతనున్న బుడ్డిని అందించింది.

"స్వాగతం, దేవీ, స్వాగతం ! ఇంతవరకు ఏ భార్య చెయ్యని వింత కార్యాన్ని నువ్వు చేసి కొత్త అధ్యాయాన్ని ఆరంభించావు. భర్త మనస్సును ఎరిగి, విస్కీ తెచ్చిన నిన్ను మనసారా అభినందిస్తున్నాను.

"రా, దగ్గరకు రా. ఇవాళ నీ అందాన్ని జుర్రుకుని తాగా లనిపిస్తుంది." అంటూ ఆమెను తన బిగి కౌగిలిలో బంధించాడు. ఆమె అదంతా నిజం అనుకొని, మైమరపించే పాటతో, ఆటతో కృష్ణంరాజును కవ్వించింది. నాట్యం చేస్తూ అతడ్ని చుంబించడానికి ప్రయత్నించింది. ఆమెకు గూబ గుయ్ మనేట్టు చేశాడు, కృష్ణంరాజు. "కట్" అన్నారు దర్శకుడు సత్యం. ఈ విచిత్ర దృశ్యం వాశిరాజు ప్రకాశం నిర్మిస్తున్న "పల్లె పడుచు" చిత్రంలో కనిపిస్తుంది.

ఈ చిత్రంలో శారద, ఆవు, అంజలీదేవి, రాజబాబు, రమాప్రభ, మిక్కిలినేని, త్యాగరాజు ముఖ్య పాత్రధారులు. కధ దేవర్ దయితే, మాటలు బొల్లిముంత వయితే, సంగీతం రాజేశ్వరరావు దయ్యింది.

గోవు చేసిన సాహస కృత్యాలను యీ చిత్రంలోని ప్రత్యేకతగా చెప్పుకొంటున్నారు.

దొరబాబు విశేషాలు !

ఫణి మాధవీ కంబైన్స్‌వారి ఈస్ట్‌మన్ కలర్ చిత్రం "దొరబాబు" అక్కినేని అభిమానులకు షడ్రసోపేతమైన విందు భోజనం లాంటిది. విందులో ఎన్ని రకాల వంటలు వుండి, జిహ్వకు రుచిని కలిగిస్తాయో, దొరబాబులో అన్ని రసాలు వుండి అన్ని తరగతుల ప్రేక్షకులకు ఆనందోత్సాహాన్ని కలిగిస్తుంది. ఇందులో కనిపించే సెట్ల సౌందర్యం, వినిపించే సంగీత మాధుర్యం మరెందులోనూ వుండదేమో ? నాగేశ్వరరావు నిత్య యువ్వనుడిగా కనిపించి, మహా నటుడిగా నటించిన చిత్రం "దొరబాబు". మంజులతో శృంగారం, చంద్రకళతో అనురాగం, సత్యనారాయణతో భీభత్సం... యిలా వ్రాయాలంటే చాలా వుంది. రాజేంద్రప్రసాద్ సుబ్బారావులు నిర్మించిన యీ చిత్రానికి తాతినేని రామారావు దర్శకుడు.


నటరత్న చిత్రానికి దాసరి

ఆదిత్య చిత్ర నిర్మించబోయే చిత్రంలో నటరత్న నటించడానికి అంగీకరించారు. కథను ఆర్. కె. ధర్మరాజు యిచ్చారు. "దీక్ష, నిత్య సుమంగళి" కథలు కూడా యీయనవే.

ఆర్ట్ డైరెక్టరు రాజేంద్రకుమార్ తలపెట్టిన యీ చిత్రానికి దాసరి నారాయణరావు దర్శకుడు. ఎన్టీ ఆర్ చిత్రాన్ని దర్శకత్వం చెయ్యడం యిదే ప్రథమం.

రామారావు వితరణ !

ఒకప్పుడు "శ్రీ రామాంజనేయ యుద్ధం" చేస్తానని రాజేంద్రకుమార్‌కి మాట యిచ్చారు.



తారకరామా పిక్చర్స్‌లో వాణిశ్రీ, రామారావు



"కొత్త కాపురం"లో ఒక దృశ్యం

ఒక పాట కూడా రికార్డింగ్ జరిగింది. తను యిచ్చిన మాట ప్రకారం, రామారావు యిప్పుడు యీ సాంఘికంలో పని చెయ్యడానికి ఒప్పుకొన్నారు. మాటకు విలు విచ్చే మహా మనిషి గాబట్టే, రాజేంద్రకుమార్‌కి అంగీకరించారు.

కథ ప్రకారం రెండు పాత్రలను నటరత్న పోషించగలరేమో అనిపిస్తుంది. ఆయనకు అర్ధాంగిగా, తల్లిగా నటించడానికి సరిపోయే వాళ్లు మన హీరోయిన్లలో ఎవరున్నారో ఆలోచించండి. ఆమే యీ చిత్రానికి నాయికగా వుంటుంది.

రామ్ - రహీమ్

రాజలక్ష్మి కంబైన్స్ నిర్మించిన యీ చిత్రంలో 'నటరత్న' గారి చిరంజీవులు హరికృష్ణ రహీంగా, బాలకృష్ణ రామ్‌గా నటించారు. ఈ చిత్రానికి రుక్మాంగదరావు నిర్మాత. బి. ఏ. సుబ్బారావు దర్శకుడు.

అలనాడు నాగేశ్వరరావు, రామారావులను "పల్లెటూరి పిల్ల" చిత్రంలో నటింపచేసిన బి. ఏ. సుబ్బారావే యీనాడు రామారావుగారి యిద్దరు కుమారులను ఒకే చిత్రంలో కలిపారు. ఈ చిత్రంలో 'షావుకారు' జానకి, రోజారమణి, నిర్మల, అనురాధ, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, చంద్రమోహన్, రేలంగి ముఖ్య పాత్రలను పోషించారు.

"రామ్ – రహీమ్" చిత్రం షూటింగు 45 రోజులలో పూర్తయింది. ఈ చిత్రంలో రామ్‌గా చిరంజీవి బాలకృష్ణ అద్భుతంగా నటించినట్టు వార్త. ఒక గొప్ప నటుడు జనించాడు అని ఒక విమర్శకుడు అన్నాడు. తండ్రిని మించిన తనయుడయ్యా అన్నాడు ఒక థియేటర్ యజమాని. ఈ చిత్రంలో మహ్మద్ రఫీ పాడిన పాటలు చాలా బాగున్నాయట.

బి. ఏ. ఎస్. పూర్వ వైభవాన్ని యీ చిత్రం వెలుగులోకి తీసుకురావడం తథ్యం అన్నారు చిత్రం చూచిన సమీక్షకులు.



నోము

ఆమెకు సర్ప దోషం వుందని చెప్పేవారు. ప్రతి రోజూ పాముకు పాలాభిషేకం చేసి ఆ దోషాన్ని పోగొట్టుకుంది. పామును రోజూ ప్రత్యక్షం చేసుకుని, నమస్కరించేది.

ఎస్టేటు జమీందారైన రామకృష్ణ, చంద్రకళను పెండ్లి చేసుకొన్నాడు. చిలకా గోరింకల్లా కాపురం చేశారు. రామకృష్ణ పామును చూస్తే చాలు, మండిపడేవాడు. ఒక రోజు పాము వున్న యింటిని దగ్ధం చేశాడు. కానీ పాము తప్పించుకుని, చంద్రకళకు దర్శన మిచ్చింది.

"తల్లీ, నాకు నువ్వూ కావాలి! నా భర్త అనుగ్రహం, అనురాగం కావాలి! ఆయన వుండే వేళ నువ్వు కనిపించకు. కానీ, నే నిచ్చే పాలు నువ్వు రోజూ ఆరగించడానికి రావాలి" అంటూ నాగదేవతకు నమస్కరించింది. అది సరే నన్నట్టు తలూపి వెళ్ళిపోయింది.

ఈ విచిత్ర సంఘటన ఏ. వి. ఎమ్. వారి "నోము" వర్ణ చిత్రంలో అగుపిస్తుంది. ఈ చిత్రానికి పట్టు దర్శకుడు.

"నోము" చిత్రంలో పాము చేసే వింత పనులు ప్రేక్షకులను సంభ్ర మాశ్చర్యాలలో ముంచెత్తుతాయి. నమ్మేవాళ్లకు పాము మంచి చేస్తుందేగాని, చెడు తలపెట్టదు అనెడి నిజాన్ని చాటి చెప్పే కథ యిది. దీనిని మురుగన్, కుమరన్, శరవణన్ నిర్మిస్తున్నారు.

నీరజ

రచనలో రమణీయత వున్న సి.ఆనందారామం రాసిన "నీరజ" కథ ఒక ప్రముఖ మాస పత్రికలో వచ్చింది. ఆ కథ సినిమాకు పనికొచ్చేదిగా పలువురికి అనిపించింది. ఎవరు కొన్నారో యిటీవల తెలియవచ్చింది.

"సత్యానికి సంకెళ్ళు" చిత్రాన్ని నిర్మించినరామకృష్ణరావు "నీరజ"ను కొన్నట్టు నాతో చెప్పారు. అయిదారు మాసాలలో షూటింగు కార్యక్రమం ప్రారంభం అవుతుంది అన్నా రాయన.

జీవితంలో మరపురాని రోజు !

ఎడిటరుగా ప్రసిద్ధి బడసిన టి. కృష్ణ "ఖైదీ బాబాయ్" చిత్రాన్ని అపురూపంగా రూపొందించి, పెద్ద డైరెక్టర్ల లిస్టులో చేరారు. ఈ చిత్రం అయిదు చోట్ల వంద రోజులు ప్రదర్శింపబడింది. విజయవాడ, హైద్రాబాదు కేంద్రములందు 125 రోజులు దిగ్విజయ యాత్ర సాగించింది.

125 రోజులు ఆడిన సంతోష సంరంభాన్ని హైద్రాబాద్ వెంకటేష్ టాకీసులో ఎంతో వైభవంగా జరిపారు, శ్రీ బాలాజీ చిత్ర అధినేతలు బాబుల్ నాథ్, లక్ష్మణరావుగార్లు – ఈ సభకు విఖ్యాత హిందీ నిర్మాత ప్రేమ్‌జీ అధ్యక్షత వహించారు. 'ఊర్వశి' శారద బహుమతీ ప్రదానం చేశారు. చిత్రంలో పాల్గొన్న నటీనటులు, సాంకేతిక నిపుణులు యథోచితంగా ప్రసంగించారు.

"జీవితంలో మరపురాని రోజు, మధురాను భూతిని కలిగించిన రోజు యిది. నేడు నేను యింత గౌరవాన్ని అందుకోవడానికి హీరో శోభన్‌బాబు, నాయిక వాణిశ్రీ, షావుకారు జానకి, జగ్గయ్య, మహదేవన్, లక్ష్మీసిలిండ్ శివరామకృష్ణయ్య,నిర్మాతలు బాబుల్ నాథ్, లక్ష్మణరావుగార్లు యిచ్చిన సహాయ సహకారాలే. ముఖ్యంగా లక్షలాది ప్రేక్షకుల ఆదరణ ఆశీర్వాదాలను నేను మరువగలనా" అన్నారు దర్శకుడు కృష్ణ. "నాకు తోడుగా, నీడగా వుంటూ నా శ్రేయస్సును, పుత్రుల భవిష్యత్తుకు ప్రార్థించే నా అర్ధాంగి శకుంతలకే నేడు నా కొచ్చిన అన్నీ చెందుతాయి", అన్నప్పుడు సభంతా కరతాళ ధ్వనులతో మారు మ్రోగింది.



"ఆడంబరాలు—అనుబంధాలు"లో విజయలలిత

మా ఇంటి దేవుడు

ధర్మపత్ని చిత్ర నిర్మాత జయరామరెడ్డి చక్రపాణి మూవీస్ పేరిట ఈ పేరుగొన్న చిత్రాన్ని ప్రారంభించారు. కథ, దర్శకత్వంను బి.వి. ప్రసాద్ చేపట్టారు. ఈ చిత్రంలో ప్రభ నాయిక. పూర్తి అవుట్‌డోర్ చిత్రం యిది. స్టుడియో వాసన తగలదట. పెద్ద తారలు బహుశా వుండరని తెలిసింది.

— శ్రీనివాస్

(గత సంచిక తరువాయి)

భానును చూస్తూనే సత్య కళ్ళు ఆనందంతో మెరిసాయి ఆప్యాయతగా రెండు చేతులు చాచి చెల్లెల్ని కౌగలించుకుంటూ "యిలా చిక్కిపోయావేం భానూ" అంది

"ఈ మధ్య జ్వరం వచ్చి యిలా అయ్యానంతే కాని నువ్వేమిటి యిలా అయిపోయావ్ ?" అంది చిక్కిపోయిన సత్యను చూస్తూ జవాబుగా నవ్వేసింది సత్య

భాను స్నానం చేసి, భోజనం అయిందనిపించి, సత్య గది చూపించడంతో ప్రయాణం బడలిక తీరేలా నిద్రపోయింది

భాను నిద్ర లేచేసరికి యిల్లంతా ఎంతో నిశ్శబ్దంగా వుంది

"యిల్లంతా యింత నిశ్శబ్దంగా వుందేం ?" అంది భాను

"మీ బావగారింకా రాలేదు" అంది సత్య వంట ప్రయత్నాలు చేస్తూ

స్టేషన్ నుంచి భానును యింటికి తీసుకువచ్చి ముక్తసరిగా రెండు మాటలు మాట్లాడి వెళ్ళిపోయాడు విశ్వనాథం అతని ముగ్గురు చెల్లెళ్ళు, ఫస్ట్ షో సినిమాకు వెళ్ళిపోయారు విశ్వనాథం తండ్రి యింట్లో వున్నా లేనట్టే మంచం మీది నుండి కదలకుండా పడుకుంటాడు భానును పలకరించకుండా వెళ్ళిపోయిన వాళ్ళందరిని ఏమీ అనలేక, కోపం బాధగా వున్నా, బయటికి కన్పించనీయకుండా భానుతో కబుర్లలో పడిపోయింది సత్య

రాత్రి తొమ్మిదిదాటింది సినిమాకు వెళ్ళిన విశ్వనాథం చెల్లెళ్ళు వచ్చి భోజనాలు ముగించుకొని ఎవరి గదుల్లోకి వాళ్ళు వెళ్ళిపోయారు ముసలాయన సుష్టుగా భోజనం చేసి నిద్రలోకి జారిపోయాడు పత్రంలోని మనుషుల్లా ఒకరి కొకరు సంబంధం లేకుండా మసలేవారి తీరు చూసి విస్తుపోయింది భాను

"నువ్వు భోజనం చేసి పడుకో భానూ !" అంది సత్య భాను విస్తుపోతూ చూడ్డం చూసి, యింకేమేమి భాను చూడవలసి వస్తుందోనని

"బావగారు రానీ అక్కయ్యా ! ముగ్గురం కలిసి తిందాం" అంటూ కనీసం విశ్వనాథం అయినా సరదాగా మాట్లాడతాడనుకున్న భాను మాటలకు సత్య, విశ్వనాథం ఏ రెండిటికో గాని, రాడని తెలిసి, "నీకు ఆకలిగా లేదు భానూ !" అంటూ బలవంతంగా లేవదీసింది

"అదేం బావగా రిప్పుడే రారా ?" అంది భాను

"వాళ్ళ స్నేహితుడి భార్య ఊళ్ళో లేదు అతనితో కలిసి బహుశా ఏ సినిమాకో వెళ్ళి వుంటారు" అంది ఎలాంటి భావం మొహంలో కదలాడనీయక భాను మౌనంగా లేచింది



కాని, భాను వున్న రెండురోజులు కూడా ఆ యింట్లో ఎలాంటి మార్పూ కనిపించలేదు సత్య మాటలమీద భానుకు నమ్మకం పోయింది

"స్నేహితుణ్ణి యింటికి వెళ్ళనీయకుండా రోజు అర్ధరాత్రి వరకు సినిమాకు నాటకానికి తీసుకు వెళ్ళే ఆ మంచి స్నేహితుడెవరక్కయ్యా ?" అంది

"అదికాదే భానూ ! వాళ్ళావిడ పురిటికి వెళ్ళింది"

"అలా అని బావగారిని సినిమాలకు, నాటకాలకు తీసికెడుతున్నాడా ! ఆయన భార్య పురిటికెడితే మంచిదే కాని నువ్వు వెళ్ళలేదుగామరి అతనికి ఈ విషయం తెలీకున్నా, బావగారికి తెలుసుగా!" అంది

భాను వెళ్ళిపోయాక, "మీరీ రెండు రోజులైనా యింటికి త్వరగా వస్తే బావుండేది. భాను ఎంతో బాధపడింది" అంది

"ఆవిడ బాధపడుతుందని నా సరదా మానుకోమంటావా ?" అన్నాడు విశ్వనాథం అతని జవాబుకు సత్యకు కోపం వచ్చింది "మీకు మీ సరదా తప్ప ఎదుటివారి బాధను గుర్తించే తీరిక లేదని దానికి తెలీదుగా" అంది విసురుగా యిచ్చిన సత్య జవాబుతో విశ్వనాథం కోపం పట్టలేకపోయాడు ఫలితంగా, సత్య చెంపలు రెండు ఛెళ్ళుమనిపించాడు

సత్య ఏడవలేదు అలా దెబ్బలుపడడం అలవాటైపోయిందామెకు "అంతకంటె మించి సుఖపడతానని ఊహించలేదు నా జీవితానికి ఇంతకు మించిన సుఖం లభించదు" అనుకుంది

ఆ యింట్లో కులం, సాంప్రదాయం అన్నీ వున్నా, ఆ యింట్లో సత్య అందరి అవసరాలను కనిపెట్టి తీర్చే మనిషిగానే బ్రతుకుతోందే తప్ప, ఆ యింటి కోడలిగా గౌరవం, విలువ పొందలేకపోయింది ఆదరణ, ఆప్యాయత లేక ఆమె కన్నీటికి రవంత జాలి, సానుభూతి కరవైన ఆ యింట్లో, "యిక యింతే" అన్న అభిప్రాయానికి ప్రాణంపోసి దృఢపరచుకొని, గుండెదిటవు చేసుకున్న సత్య ఒక వేళ వాళ్ళు జాలి అందిద్దామన్నా అందుకునే స్థితి దాటిపోయింది

"చిన్నక్కయ్య ఎలా వుంది ?" భాను ప్రశ్నకు సంతృప్తికరంగా జవాబు యిచ్చింది రాధ ఉన్న ఒక్క అత్తగారు, బావగారు అక్కయ్య నెంతో బాగా చూసుకుంటారని విన్న భాను సంతృప్తి పడిపోయింది

రాఘవకు కొడుకు పుట్టాడని, సుమిత్రమ్మ కోడలిని మనవడిని అపురూపంగా చూసుకుంటుందని తెలిసి, భాను ఆలోచనలు ఒక్కసారి గతంలోకి వెళ్ళాయి

"నాన్న పొరపాటు చేసాడు రాధక్కా ! కులం సాంప్రదాయం అంటూ పెద్దక్క మెడలు వంచి మరో పెళ్ళి చేసాడు ఏం సుఖ పడిపోతోం దిప్పుడు? మనిషి సుఖంగా శాంతిగా బ్రతకడానికి, ఈ కులం, సాంప్రదాయమే అవసరం అయితే అక్కయ్య సుఖపడేది కాని మనిషి సుఖానికి, శాంతికి ఇవేం అక్కర్లేవు ప్రేమించే మనసు, అర్థం చేసుకొని అనురాగాన్ని పంచే మనిషి తోడు, కావాలి, కాని అవి అక్కయ్యకు యిక లభ్యం కావేమో !"

భాను మాటలకు సత్య గురించి ఏమిటేమిటో ఊహించుకుంటూ, వణికిపోయింది రాధ

"పరిస్థితులకు తలవంచి అక్కయ్య రాజీపడినా, సుఖ పడలేకపోతోంది ఎందుకూ ?"

కాని రావు — యింటి పెద్దకోడలు బరువు బాధ్యత అనేవి వుంటాయ్ సత్య ఆ యింటి కోడలు కావడమే అదృష్టం సత్య సుఖ పడకపోవడమేమిటి ? అనుకుంటాడు, ఎప్పుడైనా సత్య దగ్గరికి వెళ్ళి "బావున్నావా తల్లీ !" అంటూ అడిగిన ప్రశ్నకు, కళ్ళనీళ్ళతో సమాధానం చెప్పే సత్యను చూసి

"రాధకు మంచి సంబంధం వచ్చింది కుర్రాడు బుద్ధిమంతుడు మంచి, మర్యాద, కులం, సాంప్రదాయం గల కుటుంబం వాళ్ళే వచ్చి అడిగారు

జరిగిన కథ 5 : జగన్నాధరావు చెల్లెలు అన్నపూర్ణ పిల్లల బాధ్యత అన్నపూర్ణ కప్పగించి కన్నుమూస్తుంది జగన్నాధరావు భార్య మహాలక్ష్మమ్మ భాను తన ముగ్గురక్కలవలె కాక నిర్భయంగా మాటాడుతుంది తండ్రితో క్రొత్తగా ఆ వూరు వచ్చిన పురుషోత్తమరావు మాస్టారు జగన్నాధరావు ఇంట్లో ఉంటూ వారి పిల్లలకు ట్యూషను చెప్తూంటాడు భానుకు మాస్టారంటే చాలా ఇష్టం స్కూలు వార్షికోత్సవం నాటకంలో భాను పాల్గొనటానికి అతి కష్టంమీద అంగీకరిస్తాడు రావు వేడి పాల గిన్నె అందుకోటంలో అన్నపూర్ణతో పరిచయమౌతుంది పురుషోత్తమరావుకు రావు గారి ఆవు కుమ్మగా గాయపడిన మాష్టారును చూడటానికి వెళ్ళిన అన్నపూర్ణ అతను ఒంటరివాడని తెలుసుకొని మనసిస్తుంది రావుగారు చెల్లెలికి వేరేసంబంధం చూస్తుంటాడు తన దృఢ నిశ్చయాన్ని అన్నగారికి చెప్పి పురుషోత్తమరావుతో వెళ్ళిపోతుంది అన్నపూర్ణ రాఘవను ప్రేమించిన సత్యకు విశ్వనాథంతో వివాహం బలవంతంగా చేస్తాడు రావు పెళ్ళినాడు దుఃఖిస్తున్న రుక్కుకు ఆ పెళ్లి యిష్టంలేదని అనుకుంటుంది భాను రాధతోపాటు భాను కూడా కాలేజీలో చేరుతుంది

చూస్తూ చూస్తూ ఈ సంబంధాన్ని చదువు కోసం... ఎలా వొదులుకోగలం ?" అన్న తండ్రి మాటలకు తండ్రి వొదులుకోలేనిది, బుద్ధిమంతు డైన కుర్రాడినో, లేక కులం, సాంప్రదాయాన్నో అర్థం కాలేదు భానుకు చిన్నప్పటి నుండి అర్థం కాని జవాబు దొరకని, రావు జవాబు చెప్పలేని ప్రశ్న అది.

ఎలాగైతేనేం ఆ సంబంధం తప్పిపోయింది. ఆ బుద్ధిమంతుడైన కుర్రాడు మరో అమ్మాయిని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడని తెలిసి, "పోనిలెద్దు. వెధవ సంబంధం రాధ చదువు పూర్తయ్యేసరికి రాజాలాంటి సంబంధం తీసుకువస్తాను" అంటూ తనకు తానే నచ్చచెప్పుకున్నాడు రావు.

15

తిరిగి కాలేజిలు తెరిచారు ఆ రోజు ఆదివారం కావడంవల్ల, విజిటర్స్ రూమ్ సందడిగా వుంది.

"నీ కోసం ఎవరో వచ్చారన్న" వార్త వింటూనే, రాధ వెళ్ళింది విజిటర్స్ రూమ్‌లో కన్పించిన వ్యక్తిని చూస్తూనే అతను తనకోసం ఎందుకు వచ్చాడో అర్థం కాలేదు.

"సుజా మిమ్మల్ని తీసుకురమ్మంది" అంటూ ఓ చిన్న కాగితం అందిచ్చాడతను "రాధా! నేను స్వయంగా వచ్చి నిన్ను ఆహ్వానించనందుకు క్షమించు. చంద్రం అన్నయ్యను పంపిస్తున్నాను. తప్పకుండా నా యింటికి వస్తావు కదూ!" రెండు పంక్తుల్లో ముగించిన సుజాత ఉత్తరం చదువుకొని జవాబు చెప్పకుండా అతని వంక చూసింది

"సుజా పెళ్ళి చాలా ఆకస్మాత్తుగా జరిగి పోయింది. మిమ్మల్ని పిలిచే అవకాశం లేకుండా పోవడం వల్ల క్షమించి మీా రిప్పుడు రావాలి" అంటున్న చంద్రం మాటలకు ఉలిక్కిపడి, "సుజా పెళ్లయ్యిందా ?" అంది రాధ.

"ఆ విషయం వుత్తరంలో రాయలేదా ?" అన్నాడు చంద్రం

"ఊహూ" అంటూన్న రాధను చూసి, "త్వరగా బయలుదేరుతారు కదూ!" అన్నాడు, రాధ జవాబివ్వకుండా వెనక్కి తిరిగి వచ్చింది.

"ఆ రోజు మనం ఊరు వెళ్ళేముందు కన్పించ లేదు. సుజా వాళ్ళ అన్నయ్య. అతను వచ్చాడు" అంటూ, ఉత్తరం చూపించి, బలవంతంగా భానును బయలుదేరదీసింది రాధ

భానును చూస్తూనే పలకరింపుగా నవ్వాడు చంద్రం

"మమ్మల్ని పెళ్లికి పిలవకుండా, ఇప్పుడు మిమ్మల్ని పంపించడం ఏం బావులేదు" అంది భాను.

"సుజా పెళ్లి చాలా సడెన్‌గా జరిగిపోయిం దండి. పెళ్లి అయ్యేవరకు ఎవ్వరికీ తెలీదు." అన్నాడు చంద్రం.

"అదేమిటి ?"

"సుజాత ప్రభాకర్...ఇద్దరికి ఒకరంటే ఒకరికి చాలా ఇష్టం కాకపోతే — బాబాయ్‌గారికి ఇష్టం లేదు ప్రభాకర్ హరిజనుడు. కాని . సుజా మనసిచ్చిన మనిషి. అందుకని వాళ్ళిద్దరు రిజిస్టర్ మ్యారేజ్ చేసుకున్నారు ఆ తరువాత కాని ఎవ్వరికి తెలీలేదు" అన్నాడు చంద్రం కారు నడిపిస్తూ, సైడ్ మిర్రర్‌లో కన్పిస్తున్న భాను మొహాన్ని చూస్తూ. భానుకు అన్నపూర్ణ గుర్తొచ్చింది.

"సుజా చేసిన పనిని మీరు సమర్థిస్తున్నారా?" అంది. అన్నపూర్ణ వెళ్ళిపోయినప్పుడు బంధువు లందరు పనిగట్టుకు మరీ వచ్చి, తండ్రి ముందు అన్నపూర్ణను నిందించడం గుర్తుకు వచ్చి, భాను ప్రశ్నకు నవ్వి, 'అవును' అన్నాడు.

"కులం సాంప్రదాయం అంటూ మనం నిర్మించుకున్న ఈ అడ్డు గోడలకు మనం ఏనాడు తాపీవాళ్ళం కాకూడదు. మనది యువతరం, పేర్చు



పాతుకుపోయిన ఈ అడ్డుగోడలను, మనిషి మనుగడకు సుఖాన్ని, శాంతిని యివ్వలేని వీటిని మనం అంతం చేస్తే ముందు తరం వారైనా."

"హియర్! హియర్!" అంటూ అల్లరిగా చప్పట్లు కొట్టిన భాను, రాధ గట్టిగా గిల్లడంతో, "అబ్బా!" అంటూ ఆగి కోపంగా రాధ వంక చూసి, రాధ కళ్ళతో హెచ్చరించడంతో, "సారీ అండీ!" అంది. అదంతా సైడ్ మిర్రర్‌లో నుండి చూసిన చంద్రం నవ్వుతూ, "భాను చాలా అల్లరి పిల్ల. గలగల పారే సెలయేరు లాంటిది" అనుకున్నాడు సుజాత యిల్లు దగ్గరి కొచ్చేయడంతో కారు ఆపాడు

"పెద్దలు నిర్ణయించి చేసినా, ప్రేమించి పెళ్లి చేసుకున్నా, యిద్దరి మధ్య సహృదయత, ఎదుటివారి నర్థం చేసుకునే శక్తితోపాటు, సహనం వుంటే, వాళ్ళ జీవితాలు వారి కెప్పుడు భారం కావు సంఘం విమర్శిస్తుంది ఎన్నాళ్ళు? ఓపిక వున్నంత వరకు దగ్గరికి చేరనీయదు. అదీ తాత్కాలికమే

అన్నపూర్ణ

అలా అని భయంతో జీవితాన్ని వంచనపాలు చేసుకోలేం?" అంది సుజాత, కూర్చొని మాట్లాడుతూ.

సుజాత మొహంలో గర్వం, సంతృప్తి, చూసి, భాను, ఆలోచన్లో పడిపోయింది. "బహుశా అత్తయ్య యిలాగే ఆలోచించి వుంటుంది" అనుకుంది.

"నిజమే సుజా! అలా జీవితాన్ని వంచనపాలు చేసుకోవడం పిరికివాళ్ల లక్షణం జీవితంలో అతి ముఖ్యమైన మలుపు ఇది. ఈ మలుపులో మనం ఓ నిర్ణయానికి వచ్చి ఒక్క క్షణం, ఎంతో విలువైంది ఆ క్షణాన్ని మనం ఎంతో జాగ్రత్తగా ఉపయోగించుకోవాలే తప్ప భయానికి, అవివేకానికి, ఆవేశానికి తావు ఇవ్వకూడదు ఎందుకంటే జీవితంలో ఒక్కసారి పోగొట్టుకున్న వ్యక్తిని మరెప్పుడు పొందలేం. అంతా జరిగాకా బాధ పడ్డం మరీ అవివేకుల లక్షణం! జీవితంలో తన జీవిత భాగస్వామిని, ఎన్నుకునేటప్పుడు.. ఈ పిరికితనాన్ని తరిమేయాలి." చంద్రం మాటలకు భాను పరీక్షగా చూస్తూ వుండిపోయింది.

హఠాత్తుగా తల తిప్పిన చంద్రం, భాను తన వంకే చూడ్డంతో, భాను పరిశీలనా చూపులను తట్టుకోలేక, "మీ రేదో ఆలోచిస్తున్నారూ!" అన్నాడు భాను మనః ఫలకం మీద కదులుతున్న అన్నపూర్ణ, సత్య రూపాలు కరిగిపోయాయి. ఉలిక్కి పడుతూ, "అబ్బే! ఏం లేదు!" అంది.

వాళ్ళలా మాట్లాడుతూ వుండగానే ఇద్దరు యువకులు పండ్లు బుట్ట తీసుకొని లోపలికి వచ్చారు వాళ్ళిద్దరిలో ఒకరు ప్రభాకర్ మరొకరు సురేష్

"ఇతను మా పెన్ని కొడుకు పేరు సురేష్" అంది సురేష్ నవ్వుతూ చేతులు జోడించాడు సురేష్‌ను చూడగానే రాధ కలవర పడిపోయింది. ఆ రోజు సుజాత యింటికి తొలిసారి వెళ్ళినప్పుడు, అత నెంతో చొరవగా దగ్గరికి వచ్చి, "రాధాదేవి గారూ! మీరు మీ రెంతో అందంగా వున్నారు. అజంతా శిల్పంలా అప్సరసలా" అంటున్న అతని మాటలకు భాను ఏం చేసేదో కాని, రాధ మాత్రం, మొహం ఎర్రబడిపోతుండగా తల వాల్చేసుకుంది అక్క డున్నంతసేపు, అతని రెండు కళ్ళు తన ప్రతి కదలికను గమనిస్తున్నాయని తెలుసుకున్న రాధకు అక్కడ్నించి పారిపోయి రావాలనిపించింది మరోసారెప్పుడు అతడి కళ్ళకు కన్పించకూడ దనుకుంది కాని యిప్పుడు

రాధకు ముళ్ళమీ దున్నట్టుగా అన్పించసాగింది మరో గంట గడిచాకా, "మరి వెళ్తామండి" అంటూ భాను లేవడంతో, సుజాత అడ్డుకోబోయింది కాని, రాధ కూడా లేచి, "నోట్స్ రాసుకోవాలి" అంటూ వచ్చేసింది

"రాధా! నీతో ఓ ముఖ్య విషయం మాట్లాడాలి! ఒకసారి తీరిగ్గా వస్తావు కదూ!" సుజాత మాటలకు ఉలిక్కి పడ్డది రాధ

16

ఆ తరువాత రెండు మూడు సార్లు సుజాత ఫోను చేసింది రాధ వెళ్ళలేదు మరోసారి సుజాతే వచ్చి రాధను బయలుదేరదీసింది భాను వెళ్ళలేదు వెళ్ళి సాయంత్రం వరకు వుండి వచ్చిన రాధ, ఆ రాత్రంతా నిద్ర పోలేదు. దిండులో మొహం దాచుకొని పడుకున్న రాధ కళ్ళలో నుండి ఆమెకు తెలీకుండానే నీళ్ళు రాసాగాయి

"రాధాదేవిగారూ! మీ మౌనంలో ఏదో ఆకర్షణ, మీ అందాన్ని మరింత పెంచుతోంది. నిజంగా మీ అందం " ఆ మాటలు అత నెంతో మృదువుగా, మర్యాదగా, ఆమె మొహంలోకి ఆరాధనగా చూస్తూ అన్నాడు ఆ మాటలకు రాధ కన్నెమనసు ఆనందంతో పొంగిపోవడానికి బదులుగా భయంతో వణికిపోయింది దేవి ముందు, ఉపాసకుడిలా, ఎదురుగా కూర్చొని, తనతో మాట్లాడ్డానికి ప్రయత్నిస్తూ, తన చిరునవ్వును సైతం మైమరచి చూసే అతడ్ని చూస్తుంటే — తనలో ఏదో మార్పు, అంతలోనే ఆ మార్పు తలచుకుంటూ, భయం, నీడలా తనను వెన్ను తట్టడంతో, నిలువునా కంపించిపోయింది.

స్ట్రీకింగ్ కాదు 'స్ట్రింగ్'

బ్రెజిల్ దేశంలో 'రియోడి జెనేరియో' సంద్రతీరాన దేవతా వస్త్రాలు కట్టుకున్న జలకన్యలు కొంత మంది రొమ్ముల మీద 'ఆచ్ఛాదన' లేదన్న కోపం వచ్చి మిలటరీ పోలీసులు ఒక అమ్మాయిని అరెస్ట్ చేశారట!

'బికినీలు' అంటే ఈత దుస్తులు వొంటి మీద బరువైపోయి, బరువైన వొంపులు గ్రటా



హాయిగా ప్రదర్శించటానికి చట్టం అడ్డం వచ్చేసరికి, మంచి ఆరోగ్యం అందం గల తమ శరీర సౌష్టవాన్ని ప్రదర్శించటానికి వేరే కొత్త మార్గాలు వెతికారట అక్కడి పడుచుపిల్లలు! వీళ్ళు కొత్తగా కనిపెట్టిన, "మినీ బికినీల" పేరు స్థానిక పారిభాషిక పదకోశం లోకి "టాంగా"గా నమోదైందికాని దీన్ని "స్ట్రింగ్" అనే అమెరికాలో అంతా వ్యవహరిస్తారు. సముద్రపొడ్డున ఈ "స్ట్రింగ్"లు కట్టుకొని అమ్మాయిలు జలక్రీడలాడి, అలా అలా పచార్లు గ్రటా చేస్తూంటే అప్సర్సల్లా వున్నారని దారిన పోయే రసిక మహాజనం తలపోస్తున్నారట!

ఇంచుమించు యిదోమాదిరి "స్ట్రీకింగ్"లా తయారైంది ఇంతకీ ఈ "స్ట్రింగ్" లేదా "టాంగా" లేదా "మినీ బికినీ"కి సోర్స్ ఆఫ్ ఇన్స్పిరేషన్ అనగా "ఆధారం" మన దేశంలో సాధువులు, పేద రైతులు ధరించే "కౌపీనము" లేక "పుట్ట గోచీ" అని పరిశోధకులు ఉద్ఘోషిస్తున్నారు

ఈ "మినీ బికినీ"లో రెండు "ముక్కలు"— అంటే "పీలికల"న్న మాట వుంటాయి. పైముక్కని 'రొమ్ముల'మీంచి వెనక్కి కట్టుకునే తాడువుంటుంది క్రింది 'ముక్క'కికూడామొలత్రాడు లాంటి నడుం తాడుంటుంది "చట్టం" నోరు మూసుకుందికి, మగ ప్రపంచం "కళ్ళు" తెరిచేందికి చాలినంత సైజులో తయారయే, ఈ "అమెరికన్ గోచీ"ల వ్యామోహం ఎంత పెరిగిపోయిందిటంటే, బ్రెజిల్‌లో దీని వెల ఆరు డాలర్ లయితే (దీనికోసం కేవలం రంగు రంగుల నూలు వస్త్రాన్నేగాని టెరీకాట్ టెరిలీన్ లాంటివి వాడరు) మాన్‌హట్టన్‌లో ఆర్డర్ యిచ్చి వారం రోజులు తరువాత కొనుక్కోగలవారికి నలభై డాలర్ లయిందిట!

కాలిఫోర్నియా నుంచి న్యూయార్క్ దాకా కొంచెం రోజుల్లో ఈ "స్ట్రింగ్" ప్రాకిపోయి జలకన్యల "టాంగా"ల గిరాకీ ఇంకా పెరుగుతుందని, ఫ్యాషన్ పండిట్‌ల అంచనా! [ఒక 'స్ట్రింగర్']


జీవితం కనుగొనుట కావచ్చు



'క్లిక్' చేసి గుర్తుంచుకొనగలరు

SIMOES/AG/32/TL

ధర
రూ **70.25**
ఎక్సైజు సుంకంతో
సహా మిగతా పన్నులు
అదనం.



నమ్మకంగా పనిచేసే క్లిక్ III ఎప్పుడూ దగ్గర ఉంచండి జీవితంలో అమూల్యమై, అంతరించి పోయే మధుర క్షణాలను కలకాలం, మీరు గుర్తుంచుకునేటట్లు సరిగ్గా వాటిని నిలుపుకోండి. ఆగ్ఫా క్లిక్ 'గురిపెట్టి నొక్కు' కెమెరా, ఆచరణ యోగ్యం, యదార్థత, వాడకం తేలిక మరియు పొదుపుగా పనిచేయుటకు తగినది.

- ప్రతి 120 ఫిల్మ్‌రీల్ పైనా 12 పెద్ద (6X6 సెం మీ) ఫోటోలు వస్తాయి.
- ప్రత్యేకమైన ఎవర్-రెడీ లెదర్ కేస్ పోర్ట్రెయిట్ లెన్స్, మరియు ఫ్లాష్‌గన్ అదనపు ధరలో లభిస్తాయి

సుస్పష్టమైన ప్రింట్లు మరియు ఎన్‌లార్జ్‌మెంట్లు కోసం ఆగ్ఫా-గెవార్ట్ ఫోటో పేపరునే కావాలని అడగండి

ఆగ్ఫా-గెవార్ట్ అధీకృత విక్రయదారులు అందరివద్ద దొరుకుతాయి అగ్ఫా-గెవార్ట్, ఎ జి. లివెర్కుసెన్ వారి సహకారంతో, ది న్యూ ఇండియా ఇండస్ట్రీస్ లి ,చే తయారుచేయబడినది.

సోల్ డిస్ట్రిబ్యూటర్లు ·

Agfa®

ఆగ్ఫా-క్లిక్ భారతదేశపు అత్యంత జనాదరణ గల కెమెరా

AGI

ఆగ్ఫా-గెవార్ట్ ఇండియా లిమిటెడ్,
బొంబాయి, క్రొత్త ఢిల్లీ, కలకత్తా, మద్రాసు
® ఫోటోగ్రాఫిక్ వస్తువుల ఉత్పత్తిదారులైన ఆగ్ఫా-గెవార్ట్, ఆంట్‌వెర్ప్ లివెర్కుసెన్ యొక్క రిజిస్టర్డు ట్రేడ్‌మార్కు

అన్నపూర్ణ

రోజులు గడిచిపోసాగాయి. సంక్రాంతి సెలవు లిచ్చారు. రాధా, భాను, రావు మరీ మరీ రాయడంతో నాలుగు రోజుల పాటు వుండి రావడానికి బయలుదేరారు.

ఇద్దర్నీ చూసి రావు కళ్ళు మెరిసాయి. సత్య తల్లి కాబోతుంది అన్న వార్త చెబుతూ, "నా కూతురు" అంటూ ఎంతో నిండుగా, మరింత గర్వంగా నవ్వాడు రావు. భానుకు అన్నపూర్ణ జ్ఞాపకానికి వచ్చింది.

ఆ సాయంత్రం ఎంతో ఉత్సాహంగా, మాట్లాడుతున్న తండ్రి ప్రక్కనే చేరి, "నాన్నా! ఒక్క మాటడగనా? కోపగించుకోవు కదూ!" అంది.

"ఏమిటమ్మా!" ఆప్యాయతగా కూతురి తల నిమురుతూ అడిగాడు రావు.

"అత్తయ్య ఎక్కడుందిట నాన్నా! ఈ మధ్య ఏమైనా వివరాలు తెలిసాయా?" ప్రతిసారి సెలవుకు వచ్చినప్పుడల్లా భాను వేసే ప్రశ్న అది. సామాన్యంగా రావు చెప్పకుండా దాటేస్తాడు. కాని ఆదమరచి చెప్పేస్తాడేమో నన్న ఆశే భాను ప్రతిసారి అడిగేలా చేస్తుంది. రావు, ఏ మూడ్‌లో వున్నాడో కాని జవాబు చెప్పాడు.

"బాగానే వుందిట. సుఖంగా!" అన్నాడు. ఎందుకో ఆ మాట అంటున్నప్పుడు ఆయన గొంతు వణికింది.

"భానూ! ఆనాడు కేవలం తన సుఖం చూసుకొని, పసిపిల్లవైన నిన్ను వదిలి స్వార్థంగా వెళ్ళిపోయింది... ఆమెకు ఓ పాప పుట్టిందిట" రావు కోపంగా చెప్పాలని ప్రయత్నించి ఓడిపోయాడు. భాను అదేం గమనించలేదు. "అత్తయ్యకు పాప..." అన్న మాట మనసు నిండా సంతోషాన్ని పెంచడంతో సర్వాన్ని మర్చి "నిజంగానా నాన్నా... అత్తయ్యకు ఓ పాప... పాప" అంది.

కాని భాను ఆనందం క్షణంలో కరిగిపోయింది.

"ఆ పాప పుట్టిన మూడు నిమిషాలకే చచ్చిపోయిందిట. ఆ తర్వాత యిక పిల్లలు పుట్టరని చెప్పారట. డాక్టర్లు" రావు గొంతు పూడిపోయింది.

'పాప ... పాప పుట్టి చచ్చిపోయిందా?' భాను కళ్ళలో నిండుగా నిండిన నీటిని చూస్తూనే రావు మనసులో దాచుకున్న ఆవేదన, గంభీరత క్రింద అణిచిన చెల్లెలిమీద అభిమానం కళ్ళ నీళ్లతో నింపబోయి, అంతలోనే ఏదో అడ్డు నిలిచి హెచ్చరించడంతో, లేచి అటూ యిటూ పచారుచేస్తూ, "నిన్ను నిర్దయగా వొదిలి వెళ్లినందుకు తగిన శాస్తి జరిగింది... నీ కన్నీళ్లు... నీ ఉసురు తాకి."

"నాన్నా!" గట్టిగా అరిచింది భాను. "వద్దు నాన్నా! అలా అనకు. చెల్లెలిగా మమత, అభిమానం నువ్వు చంపుకోవచ్చు. బంధాన్ని తెంచుకోవచ్చు. కాని ఆవేశంలో ఆ మాట మాత్రం అని అన్యాయంగా అత్తయ్యను నిందించకు నాన్నా! ఒకవేళ పెద్దక్కయ్యకే..." భాను మాట పూర్తి కాలేదు.

"భానూ!" ఆవేశంలో తానేం చేస్తున్నాడో మరచి విసురుగా భాను చెంప చెళ్ళుమనిపించాడు రావు. విసురుగా కొట్టిన ఆ దెబ్బకు వెనక్కి తూలి పడ్డ భాను తలకు వరండాలోని స్తంభం, తలకు తాకి నుదురు చిట్లి రక్తం వచ్చింది.

సత్యమీద అతనికుండే ప్రేమ, అభిమానం, కూతురుపైనుండే మమకారం, కూతురునలా ఊహించలేని మమత, ఆ మాటలు విని భరించలేని మనసు, అతణ్ణి వివేకశూన్యుణ్ణి చేసాయి.

భాను కూడా తానెంత తొందరపడిందో, ఎంతో కటువుగా, — ఏం తండ్రి తన కూతురు గురించి విని భరించలేని మాట అందో అర్థంచేసుకొని, సిగ్గుపడిపోతూ, మండుతున్న బుగ్గను, రక్తం చిమ్ముతున్న నుదుటిని లక్ష్యపెట్టక, "నన్ను క్షమించండి నాన్నా!" అంటూ గబగబా లోపలికి వెళ్లిపోయింది.

తానెంత మూర్ఖంగా ప్రవర్తించాడో గుర్తించిన రావు, సత్యను మాటవరసకు అలా అన్నందుకే బాధపడ్డాడు. కాని అత్తయ్యకు పాప పుట్టిందంటూ సంతోషపడిన భాను, తల్లిలా పెంచిన అన్నపూర్ణను అలా అనడం ఎలా భరిస్తుంది? కాని...

"వద్దు నాన్నా! అలా అనకండి!" అన్న భాను మాటలు గుర్తుకువచ్చిన రావుకు భాను నుదురు చిట్లిన విషయం స్ఫురణకు వచ్చి, లోపలికి వెళ్లాడు. భాను తన గదిలో తలుపులు వేసుకొని పిలిచినా పలకలేదు. రావు, యింకేం అనలేక, బయటికి వచ్చేసాడు.

తండ్రి కొట్టిన చెంపదెబ్బకంటే అతను అన్న మాటలు, అన్నపూర్ణకు జరిగిన అన్యాయం గుర్తుకువచ్చి, లోలోపలే బాధపడిపోయింది భాను.

అత్తయ్య ఆ పాపమీద ఎన్ని ఆశలు పెట్టుకుందో? మరో చిన్నారి భాను పుట్టిందనుకుందేమో? ఆ పాపను ఎంత అభిమానంగా, అపురూపంగా పెంచేదో! మాస్టారెంతగా లాలించేవాడో ... కాని ... యిప్పుడు తనకు జరిగిన అన్యాయానికి అత్తయ్య ఏవిధంగా ఊహించుకుందో? ఏ కారణాలు వెతుక్కుందో? నాన్నలాగే, భాను కన్నీళ్లు, ఉసురు తాకాయనుకుందా! భగవాన్! ఆనాడు అత్తయ్య నన్ను వొదిలివెడితే, నా పసి హృదయం బాధతో ఏడ్చిందేతప్ప, శపించలేదు. తను కన్నీళ్ల కార్చింది, అత్తయ్య వెళ్లినందుకు కాదు. నిర్దయగా నాన్న వెళ్లగొట్టినందుకే. ఈనాడుకూడా అత్తయ్య తనను అన్యాయంగా వొదలి, మమత మరిచి వెళ్లిందన్న ఆరోపణ చేయలేదు తను. అలాంటప్పుడు తన కన్నీళ్లు, ఉసురు ఎలా తాకాయి? పాప ఎలా చచ్చిపోయింది? కారణం ఏమిటి? ఎవరూ?

భాను గుండె అవిసేలా ఏడ్చింది. విషయం తెలిసి, రాధ ఏడ్చినా, "తానేదో నేరం చేసినట్లు" లోలోపలే కుళ్లి కృంగిపోసాగింది భాను.

అర్ధరాత్రి దాటింది. నుదుటికి పసుపు అద్దడంవల్ల మంటగా వుండి, ఏడ్వడంవల్ల తల నెప్పిగా వుండి భాను పక్కమీద పడుకోలేకపోయింది. మెల్లిగా లేచి పెరట్లోకి వచ్చి కూర్చుంది.

భాను నుదుటికి కట్టిన బొప్పిని, రక్తం కారినచోట అద్దిన పసుపును, చూసిన రావు, మనసు బాధతో నిండిపోయింది. ఆ రాత్రి భోజనం చేయకుండా పడుకున్న భానును తలుచుకుంటున్న రావు, పెరట్లో అలికిడి కావడంతో లేచి వచ్చాడు. తండ్రిని చూస్తూనే గుంజకు తలానించి ఏడుస్తున్న భాను కళ్ళు గట్టిగా తుడిచేసుకొని లేచి లోపలికి పోబోయింది.

"భానూ!" అంటూ కూతురును దగ్గరికి తీసుకుంటూ, "నెప్పిగావుందా తల్లీ" అన్నాడు ఎంతో లాలనగా పసిపిల్లను గుండెలకు హత్తుకొని ఓదార్చేలా అడుగుతున్న తండ్రి మాటలకు భాను బావురుమని ఏడుస్తూ, తండ్రి గుండెల్లో వొదిగిపోతూ, "అత్తయ్యను క్షమించలేవూ నాన్నా!" అంది.

"ఆ విషయం మరిచిపో భానూ!" అన్నాడు నిర్లిప్తంగా.

"అత్తయ్య ఒకనాడు నీ కూతురుగానే పెరిగింది. నేను అక్కయ్య నన్నానని ఆవేశపడ్డావ్ ... కాని..."

"వద్దు భానూ! అక్కయ్యను మరెవ్వరితో పోల్చకు. నాకు మీరు నలుగురు తప్ప మరెవ్వరు లేరమ్మా!" అన్నాడు.

"నాన్నా! అత్తయ్య నీకేమీ కానప్పుడు, నీ చెల్లిగా మిగలనప్పుడు, అత్తయ్యను అలా అనే అధికారం, అన్యాయంగా తిట్టే హక్కు నీకుంటుందా నాన్నా!" సూటిగా అడిగింది భాను.

తాను కొట్టిన దెబ్బకంటె, బలంగా చాచి కొట్టినట్టనిపించింది రావుకు. అంత నిష్పక్షపాతంగా, నిర్మొహమాటంగా మాట్లాడే భాను అంటే, అతనికి లోలోపలే ఏ మూలో భయం కలగసాగింది.

తండ్రి మొహంలోకి ఒక్కసారి చూసి, "నాన్నా! నీ మాటకు మనసుకు చాలా దూరం నాన్నా! అందుకే అత్తయ్య నీ మాటల్లో దూరమైనా, నీ మనసులో అలాగే వుంది. నిజం చెప్పు నాన్నా! నువ్వు పాప చచ్చిపోయిందని తెలిసినపుడు బాధ పడలేదు? నీ కళ్ళలో నీళ్ళు చిప్పిల్లలేదు. ఏ మూలో భద్రంగా దాచుకున్న అభిమానం పొంగలేదూ అయ్యో అని ఆక్రోశించలేదా?" అంది భాను రావును చదివేస్తూ.

భాను ముందు ఓడిపోవడం రావు కిష్టంలేదు. తనను స్పష్టంగా చదివేస్తున్న భాను మాటలకు — "నే నెవ్వరి గురించి బాధ పడడం లేదమ్మా! పడను కూడా! నువ్వన్నట్టు ఆవిడ నాకేం కానప్పుడు, నా కెందుకు బాధగా వుంటుంది? నేనెందుకు బాధపడాలి? ఆవిడను అనే అధికారంతోపాటు, బాధపడే అవసరం కూడా లేదు." అంటూ ఆగి, "వెళ్ళి నిద్రపో భానూ! జ్వరం వస్తుందేమో! రేపొద్దునే డాక్టర్‌ను పిలిపిస్తాను" అంటూ భాను మంచం మీద వాలేవరకు వుండి, కళ్ళు మూసుకున్న చాలా సేపటికి కదిలాడు రావు.

(ఇంకా వుంది)

దేవళం అరుగుమీద బీడీ తాగుతూ కూర్చొని వున్నాడు పెదిరెడ్డి వ్యక్తులు. దూరంగా కొండల మధ్యలో క్రుంగి పోతున్నాడు సూర్యుడు.

చేత కెక్కిన అప్పులు [illegible] వస్తున్నాయ్

'రేయ్! సిద్దిగా' రేకేశాడు పెద్దిరెడ్డి.

మద్దతిస్తే పిటీషన్ను మీద పిటీషన్ను పెట్టిం కదా! జడి పెట్టాలిసి. ఏంలైంది. లెక్కలోకి 'లేకుండా పోతిం కదా. ఈ సాలందుకే ఊళ్లోకి

మట్టిగోడలు

పాలగిరి రామచంద్రరాజు



ఏడుపుగా చేతులు వొళ్లో పెట్టుకొని కింద కూర్చొని వున్నారు నలుగురు

రం మహాల్లో' ఉత్సాహంగా చెప్పుకున్నారు ఊళ్లోవాళ్ళు.

పెద్దిరెడ్డి నలుగుర్నీ సమావేశ పరిచాడు.

తను ఎంత కష్టపడ్డాడో, ఎవరెవరి కాళ్లు పట్టుకొని స్కూలు తెప్పించాడో వర్ణించాడు.

తన బాధ్యత తీరిపోయిందన్నాడు.

ఇక స్కూల్ని కాపాడుకొనే బాధ్యత మీదే నన్నాడు.

అందరూ పూనుకొని స్కూల్కి కొట్టం వొకటి వేయాలన్నాడు.

కొట్టానిక్కావాల్సిన కొయ్యలూ, వాసాలూ చేరవేసే బాధ్యత వెగడివారి కొప్పగించారు.

'ఇవేందోలెక్క. రేప్పొద్దుకూ వేయాల

కొందరు. ఇప్పుడిగ ఓ ఐదు మైళ్లు లవపుల్లోపడి నడిచి వెళ్లాలన్నారు.

ఫర్వాలేదన్నాడు.

మారుమూల గ్రామం అంటే ఎంతో ప్రశాంతంగా వుంటుదన్నాడు. ఊపట్నాల్లో మచ్చుకైనా దొరకని శాంతి, తృప్తి దొరుకు తాయన్నాడు.

లసలు ఉద్యోగమొచ్చింది అంతేచాలు, నరకంలో వేసినా ఆనందంగా వెళ్లగలనను కున్నాడు.

ఆమరునాడే ఆ గ్రామంలో రెక్కలు కట్టు కొని వాలాడు.

'పిల్లోండ్లకు చదువు చెప్పే అయ్యగా రాయనే' చెవులు కొరుక్కున్నారు ఆడంగులు.



ఆవుల్ని తోలుకొస్తూ వెనక 'హేయ్ హేయ్ ! ఊ...ఎందిన్నా చాల్దంటే దొంగ్గొడ్డుకి' అంటూ ఇంటి పక్కగా నున్న చిక్కుడు తీగను తింటున్న రెడ్డిగారి పుల్లావును తరలిస్తున్నాడు సిద్ధిగాడు.

'ఏంది సామీ!?' అంటూ వచ్చాడు తల కున్న రుమాలు తీసి దులుపుకుంటూ.

'ఏందిరా ? మా కర్రావు ఇయాలైనా ఒచ్చిందా ?'

రెడ్డిగారి ఆవొకటి తిరిగి రాలేదు ఆముందు రోజు. అడివి కెళ్లిన అన్ని జీవాలూ తిరి గొచ్చాయి గాని ఆ ఆవు జాడలేదు.

'నక్కపోతు కొట్నట్టుంద్సామీ! ఇయాలంతా ఎతికా. ఎక్కడా పత్తానేదు' చేతులు నులుముకున్నాడు సిద్ధిగాడు.

'ధూ ... ... కొడకా ! ఏం ... గొడ్లు మేపుతార్రా మీరు' అంటూ సిద్ధిగాడ్ని, వాడ్నికన్న వాడమ్మనీ నాయన్నీ అందర్నీ కలిపి బండ బూతులు తిట్టాడు

చేతిలోని బీడీని పారేసి 'ధూ' అని ఊశాడు

మెల్లగా జారుకున్నాడు సిద్ధిగాడు.

గొంతు సవరించు కున్నట్టు దగ్గాడు పెద్దిరెడ్డి.

'ఏందిరా...సుబ్బన్నా ! మళ్లీ ఎలక్షన్లు దంపడ్తా వుండయ్ ఊఁ... ...ఈ సారి కూడా మన ఊరి ఓట్లు వొక్కటీ పోకుండా మనవాళ్లకే ఎయ్యాల.. ఆ..'

'అది కాదబ్బో! 'నిరుపెలచ్చన్లప్పుడే' మనూళ్లో బడి పెట్తామంట్రి ఎలచ్చన్లు మల్లొస్తాండాయి గాని దాని ఊసెత్తేవాండ్లు లేకుండా పో యికదా!'

పెద్దిరెడ్డేం మాట్లాళ్లేదు

'అది నిజమేప్పా. ఊళ్లో వాండ్ల ఏలి బడొస్తేకావ్లి ఎవరికీ వోట్లేసిది లేదంటాం డారందరూ' మెల్లగా అన్నాడు(గురుమొళ్ల) నాగన్న.

'ఎవర్రా ఆ అనే నాయాండ్లు ?' గుర్రు మన్నాడు పెద్దిరెడ్డి.

'మన్వే నాయం సెప్పప్పా ? ... మా వోళ్లలో నాల్గు ముక్కల్చదిగినోడెవడూ్ంట. మా తాత గుడ్డలుతికాడు మా నాయన అదే సేసినాడు. నేనూ ఆ పన్జేస్తుండా కదా. కనీసం నా కొడుక్కన్నా "నాలుగచ్చరముక్క" లొస్తే, వోడి రేక బాగుండేదన్నా సిన్న కొలువొస్తే నూడాల్నుంద్సామీ' భవిష్యత్తులోకి ఆశల్తో చూస్తున్నాడు చాకలి నాగులు.

రెడ్డి గట్టిగా దగ్గాడు.

'మీ లాంటోళ్లకి సదువెందుకురా. మీరేం కలెక్టర్లు, మినిస్టర్లైపోయి దేశాన్నుద్ధరిస్తార్రా. మీ లాంటోళ్లంతా సదువుల కెగబడ పట్టే కదురా దేశం ఇలా వుంది' అంటూ దేశానికి పట్టిన దుర్గతిని గురించి వాపోయాడు. రెడ్డిగారి ఇద్దరి కొడుకులు తిరుపతిలో చదువుకొంటున్నారు. కనీసం సెలవులకైనా వాళ్లని ఊళ్లో అడుగు పెట్టనియ్యడు సాధ్యమైనంతవరకూ. కొడుకులు ఊళ్లో పిల్లల్తో కలిస్తే వాళ్లలాగే ఓగుపట్టి పోతారంటాడాయన. అందుకే సెలవుల్లో ఓ నెలరోజులు తనే కుటుంబంతో సహా వెళ్లి తిరుపతిలో గడుపుతాడు.

* * *

ఓ రోజు జీపువచ్చి ఆగింది ఆ వూళ్లో. అందులోంచి దిగారు బి. డి వో. గారు పరివారంతో. ఆ రాత్రికి నాలుగు కోళ్లు తెగాయి పెద్దిరెడ్డి ఇంట్లో. మరునాటి ఉదయం తన పటాలంతో కదలి వెళ్లిపోయారు బి. డి వో. గారు

'గవన్మెంటోళ్లు ఇస్కూలు పెట్తాండా కంతా అడివిలో కెళ్లొచ్చెయ్యమేంది' అంటూ తేల్చేశాడు ఈడిగ శ్రీరాములు. కప్పు కప్పడానికి సొప్ప నేనింతిస్తానన్నాడు పెద్దిరెడ్డి. మేమింతిస్తామంటూ ముందుకొచ్చారు మరికొందరు.

గోడలక్కావల్సిన మన్ను, రాళ్లు వగైరా సమకూర్చే బాధ్యత దిగవనీది వారి కొప్పగించారు.

రేపే రాళ్లుతోలడం మొదలెడ్తానన్నాడు నూకల చంగయ్య. అందరూ సై అంటే సై అన్నారు.

పదిరోజుల్లో ఊరికి మొగదాల కొట్టం లేచింది

* * *

ఆ ఊరికి పంతులుగా వచ్చిన క్రిష్ణమూర్తి కది మొదటి పోస్టింగు. సెకండరీ గ్రేడు టీచరు ట్రైనింగు ప్యాసై ఓ ఐదు సంవత్సరాలు ఇంటి దగ్గరున్నాడు. తల్లిదండ్రుల దెప్పిపోతలు భరించాడు. స్నేహితుల సానుభూతిని పొందాడు

చదివిన చదువును కసిగా తిట్టుకున్నాడు.

ఉద్యోగమొచ్చిందని తెలియగానే గాలిలో తేలిపోతున్నట్టు, ప్రపంచాన్నంతా జయించి నట్టూ ఫీలయాడు ఆ ఊరు ఎక్కడో మారుమూల విసిరేసి నట్టుందన్నారు అయ్యగారెక్కడుంటారన్న ప్రశ్న వచ్చింది.

పెద్దిరెడ్డి చిన్న సలహా ఇచ్చాడు.

ఆ రోజే స్కూలు కొట్టం పద్యగా తడికె వెలసింది

ఒక భాగంలో క్రిష్ణమూర్తి దిగాడు.

ఆపాయంత్రం ఇళ్లిల్లూ తిరిగాడు రజకుడు నాగులు వెంటరాగా.

పిల్లలందర్నీ స్కూలుకు పంపాలని అర్థించాడు. 'అగ్రారం సంత రేపేకదయ్యా పలకా పుత్తకాలవీ కొనిస్తా. మర్నాట్నించొస్తాడ్లే మా వోడు' అన్నాడు గురుమోళ్ల నాగన్న

'మడి దున్తాండామయ్యా. మా రెడ్డెన్నీ నాల్నినాలు పోం తర్వాత ఇస్కూలు కొస్తాడ్లే. అదేం మాయరోగమో గాని కుంచం వొంగి పన్జేస్తే నడుం పట్టేస్తాందికదబ్బో' వడుం మీద చేత్తో రాసుకుంటూ అన్నాడు పాపయ్య. పాపయ్యకేం రోగంలేదు. దిట్టంగా గుండ్రాయిలా వుంటాడు. నాల్గురూకలు చేతిలో పడ్తే [ఈడిగ] శ్రీరాములింటికి రంచనుగా వెళ్తాడు. పీకదాకా తాగుతాడు.

వీల్నుబట్టి ఏసడిజాముకాడోలేచి ఏమామిడి తోపుల్లోనో దూరతాడు. కావలివాళ్ల కళ్లలో

ఆవేదన!

—వద్దిరాజు రామ్మోహనరావు

ఉల్లాన చీకట్లు
ఉర్విపై సిగపట్లు
భారతి హృదయాన
'భగ్న' మను కుంపట్లు

ఊలూక వేషాలు
ఉత్తుత్తి రోషాలు

నేటి ప్రపంచాన
జరిగే తమాషాలు

ఏమౌను యీజాతి?
ఎక్కడున్నది నీతి?
మని షత్తు పెరిగెనా ?
మత్తు మరి విరిగెనా ?

కారం కొట్టి మోసేన్ని మామిడి కాయల్తో ఇల్లు చేగ్తాడు.

లేకపోతే ఎవరి మడిలోనో పడ్తాడు.

కొయ్యడాన్కి తయారుగా మున్న పంటను కానాల్సింత కోసుకొని దగ్గరున్న ఏ బండకో వెళ్లి కుప్ప కొట్టుకోని వడ్లసంచితో ఇల్లు చేగాడు.

వాట్ని తీసుకోని మబ్బుతోటే ఊరి పొలి మేరలు దాటేస్తాడు.

అంతే. ఆ వెళ్లినవాడు వాడికి రావాలని తోచినపుడు ఏ నెలకో, రెండెళ్లకో తిరిగొస్తాడు.

వాడిభార్య ఎంకటమ్మ నెత్తీనోరు బాదుకుంటుంది 'వీడి పాడెకట్టా. వీడ్ని నక్కపోతు కొట్ట. వీడు సత్తే కాని పీడరగదమ్మో' తిట్టిపొయ్యని రోజుండదు ఎనిమిదేళ్ల కొడుకును పట్టుకొని పున్న రెండుకుంటల మళ్లో నాల్గు వడ్లు చల్లిస్తుంది.

"హరిజనవాడ" వాళ్లు వింతగా చూశారు క్రిష్ణమూర్తిని.

"మాకెందుకు సామీ సదుగులు, నౌకిళ్లె యాలా, ఉద్యోగాలా" అంటూ మాట్లాడాడు హరిజన ఎంకడు.

క్రిష్ణమూర్తి నచ్చచెప్ప ప్రయత్నించాడు.

'మీలాంటి వెనుబడిన జాతుల కోసమై ప్రభుత్వం ఎన్నో సౌకర్యాలను, సదుపాయాల్ని కల్పించింది. ఎంతోమంది మీలాంటివారు పెద్దచదువులు చదివి గొప్ప ఉద్యోగాల్లో వున్నారు. ఇటువంటి అవకాశాల్ని సద్వినియోగం చేసుకోవాల'ని వివరించాడు.

నాలుగైదు దినాల్లోనే దాదాపు నలభై మంది దాకా వచ్చారు పిల్లలు.

చుట్టుప్రక్కల గ్రామాల్నించి కూడా రావడంచూసి చాలా సంబరపడ్డాడు క్రిష్ణమూర్తి.

ఓరోజు క్లాసులో బాగా వెనగ్గా మిగతా పిల్లల్తో కలవకుండా బిక్కుబిక్కుమంటూ కూర్చొనున్న నాలుగు కొత్త ముఖాల్నిచూసి ఆశ్చర్యపోయాడు.

'ఇలా ముందుకొచ్చి కూర్చోండి. ఎందుకలా మూలగాపోయి కూర్చున్నారు'

'వాళ్లు కదల్లేదు. అలా కళ్లప్పగించి క్రిష్ణమూర్తి వంక చూస్తున్నారు'

'వాళ్లు మాలోల్లండి' ముందు వరసలో కూర్చున్న కుర్రాడొకడు గబుక్కున అన్నాడు.

అలా మార్చిమార్చి చూశాడు ముందు వాళ్లనీ, వెనక వాళ్లనీ. కొన్ని క్షణాలు నిశ్శబ్దం ఆవరించింది. "వాళ్లు హరిజనులు" అని అంటూ క్రిష్ణమూర్తి మాష్టారు 'మీరులేచి ఇలారండి' అని ఆజ్ఞాపిస్తున్నట్టు అన్నాడు.

భీతావహులై అడుగులో అడుగు వేసుకుంటూ ఎదురుగా వచ్చి నిలబడ్డారు.

అక్కడ వెళ్ళి కూర్చొమ్మని వేలితో చూపించాడు.

భయం భయంగా వెళ్లి మిగతా పిల్లల మధ్యగా వెళ్లి కూర్చున్నారు.

ఆ మరుసటిరోజే ఊళ్లోవాళ్లతో చిన్న ఘర్షణపడ్డాడు క్రిష్ణమూర్తి.

'ఎంత సదుకుంటే మటుకూ ఈ అయ్యగారి కింత టెక్కా' కళ్లెగరేశాడు పెద్దిరెడ్డి.

'ఇలా సేడానికీల్లేదు. ఆళ్ల పిల్లోల్లు ఇడిగా కూసోల్సిందే' అన్నాడు. 'ల్యాకపోతే వోళ్లు బల్లోకి రానక్కల్లేదు' వంత పాడారు మరో నలుగురు.

క్రిష్ణమూర్తి నచ్చచెప్ప ప్రయత్నించాడు.

'ససేమిరా' అన్నారు. గుడ్డొచ్చి పిల్లనెక్కిరిస్తుందా అన్నట్టు చూశారు.

ఓడిపోయాడు క్రిష్ణమూర్తి. ఇక మీదట తన కక్కరలేని విషయాల్లో జోక్యం చేసుకోకూడదని ప్రతిజ్ఞ చేసుకున్నాడు.

ఐనా తప్పలేదు.

పెద్దరెడ్డితో మళ్లీ తగవు తెచ్చుకోవాల్సి వస్తుందని అసలు ఊహించలేదు క్రిష్ణమూర్తి.

రెడ్డిగారి ఆవుల్ని రాత్రిపూట స్కూల్లో కట్టెయ్యడం చూసి సహించలేక పోయాడు. ఆ మాటే ఖచ్చితంగా చెప్పాడు.

ఎర్రగా చూశాడు పెద్దిరెడ్డి.

'ఏందయ్యో. ఇంత చిన్నదాని కింత రాద్ధాంతం చేస్తావుండావ్. తెలియకుండా మా జీతగాడు కట్టేసినాళ్లే. చెప్తాన్లే వోడికి' అంటూ ఇంట్లోకి లేచి వెళ్లిపోయాడు.

*　　*　　*

ఎలక్షన్లొచ్చి వెళ్లిపోయాయ్.

ఊళ్లో వాళ్లందరూ ఓట్లేసి వచ్చారు.

కాలం దొర్లిపోతూంది. మూడు సంవత్సరాలు వెనక్కి జారుకున్నాయ్.

గడచిన కాలం పెద్ద మార్పేం తీసుకురాలేదు ఆ ఊరి వాళ్ల జీవితంలో.

పోతే ఇప్పుడు క్రిష్ణమూర్తి లేడు.

ఎక్కడో ఇంకో మారుమూల గ్రామానికి విసిరేశారు ప్రభుత్వం వారు.

అది పెద్దిరెడ్డి చేతి చలవే అంటారు అతనంటే కిట్టని వాళ్లు కొంతమంది.

తర్వాతొచ్చిన ఇద్దరు మాస్టార్లుకూడా రెండు, మూడు మాసాలపైన వుండ్లేదు.

ట్రాన్ఫరు చేయించుకొని వెళ్లిపోయారు.

ఇప్పుడున్న నారాయణకు మాత్రం ఆవూరి నీళ్లు బాగా పట్టాయి, ఊర్లో అడుగుపెట్టి కూడా సంవత్సరం దాటిపోతూంది.

స్కూలుకొచ్చే పిల్లలసంఖ్య కూడా బాగా దిగజారిపోయింది.

ఆ వచ్చే నలుగురూ కూడా ఒకో రోజు పూర్తిగా అంతర్ధానమై పోతుంటారు.

అసలు స్కూలు పెట్టింతర్వాత స్కూళ్ళ ఇన్స్పెక్టరెవరూ ఆవూరు ముఖం చూళ్ళేదు.

బస్సుదిగి నాలుగైదు మైళ్లుపడి నడవటమంటే ఎంతో కష్టంతో కూడుకొన్న పని మరి.

ఇప్పుడు పాపయ్యకూడా లేడు.

ఒకరోజు ఊరివెలుపలున్న అంకాలమ్మ గుడిలో పాపయ్య తల, మొండెం విడివిడిగా కన్పడ్తే ఊళ్లోవాళ్లందరూ ఆశ్చర్యంగా చెప్పుకున్నారు.


పాపయ్య పోయిం తరువాత మడి కోరు



ప్రొఫెసర్ మాక్స్ ముల్లర్ స్మారక తపాలాబిళ్ల (ఒక రూపాయి) ను జూలై 15 వ తేదీన తంతి—తపాలా శాఖవారు విడుదల చేశారు.

చూడండి
మామూలు పంపు నీటినుండి కల్మషములను ఫిల్టరుచేసి ప్యూరిటాస్ దానిని త్రాగుటకు ఎలా 100% సురక్షితము చేస్తుందో.

కలరా టైఫాయిడ్ రక్తవిరేచనములు,
గాస్ట్రో-ఎంటెరైటిస్ మొదలైన నీటి ద్వారా సంక్రమించే
జబ్బులు రాకుండా ఇంతకంటె మరో మంచి హామీ లేదు




1. పై గదిలో పంపు నీరు పోయాలి.

2. లాబొరేటరీలో పరీక్షింపబడిన కాండిల్ నీటిలోని సూక్ష్మజీవులన్నిటినీ ఫిల్టర్ చేస్తుంది.

3. అతుకు లేని, రసాయనిక-నిరోధమైన గీతలు పడని, ఇపోక్సీ-పూత వేసిన అల్యూమినియమ్ గది.

4. త్రాగటానికి తయారుగా ఉన్న 100% స్వచ్ఛమైన నీరు క్రింది గదిలో జమ అవుతుంది.



ప్యూరిటాస్ తేలికైనది ఒక చోట నుండి మరొక చోటికి తీసుకు పోవటానికి అనువైనది శుభ్రపరచుటకు వీలైనది



నేడే ఒక ప్యూరిటాస్ తీసుకోండి మీకు ఆప్తులైన వారి కోసం వాడదగినది.

ఉచిత చిన్న పుస్తకానికి ఈ క్రింది అడ్రసుకు వ్రాయండి

బల్సారా — సౌఖ్యమైన జీవనానికి ధునాతన సాధనాలు

BALSARA

CHAITRA BLS 19 TEL

కిచ్చేసింది ఎంకటమ్మ. చిన్న దోశెల వ్యాపారం పెట్టింది.

కొడుకు రెడ్డెన్నను క్రమం తప్పకుండా స్కూలుకు పంపిస్తోంది. 'ఈ అయ్యగారేం సద్వు సెప్పడు. పొద్దుకూకులూ అయ్యగారెమ్మేమో పన్జెప్తుంది' బడికెళ్లనని మొరాయిస్తుంటాడు వాడప్పుడప్పుడూ.

ఆవేళ అయ్యగారమ్మ కొట్టిందంటూ ఏడుస్తూ వచ్చిన కొడుకును చూసి అగ్గైపోయింది ఎంకటమ్మ.

కొడుకు రెక్కపట్టుకొని సరాసరి స్కూలు దగ్గరికి లాక్కెళ్లింది. రోలుముందుకూర్చొని ఏదో దంచుకుంటూన్న నారాయణమ్మతో 'ఏందే నీకు పోయేకాలం. నాబిడ్డను పట్టుకొని కొట్నావంట నీచేతులిరిగిపోను' అంటూ గొంతు పెంచింది.

'పోవే నువ్వెంత' అంటూ మాట్లాడింది నారాయణమ్మ.

'ఏమిటిదని'ని గద్దించి అడిగాడు అప్పుడే ఎక్కణ్ణించో వచ్చిన నారాయణ.

నీ పెళ్లాన్నడగవయ్యో. దీన్ని పెద్దరోగం ఎత్తుకపోనాని, నా బిడ్డను పట్టుకొని కొట్టుంది. సూడయ్యో బిడ్డ సెంపెట్లా కందిపోయిందో'

'హు' అంటూ మూతి తిప్పకొని లోపలికెళ్లిపోయింది నారాయణమ్మ.

'పారా పారా. ఈళ్లు సెప్పే పాదు సద్గొద్దు ఈళ్ల ముదనష్టబ్బడీ వద్దు' లాక్కెళ్లింది కొడుకుని.

ఇంతకూ జరిగిందేమిటంటే

బిడ్డనెత్తుకొని ఆడించమందట నారాయణమ్మ.

వాడేమో పిల్లడ్ని కిందదింపి సావాసగాళ్లతో బిళ్లంకోడి ఆటలో పడ్డాడు.

పిల్లాడు మట్టిలో దేకుతూ యథేచ్ఛగా మట్టి నోట్లో కుక్కోడం చూసిన నారాయణమ్మ రెడ్డెన్నను పట్టుకొని నాలుగు వడ్డించింది.

*   *   *

బయట ఎండలు మండిపోతున్నాయ్.

సంతకెళ్లే హడావిడిలోవున్నారుఊళ్లోవాళ్లు

స్కూల్లో నలుగురు పిల్లకాయలు గోలీకాయలాడుకుంటున్నారు.

సూర్యుడు కొట్టం కప్పలోంచి బాహాటంగానే లోపలికి చూడ్డానికి ప్రయత్నిస్తున్నాడు.

'ఒరే ఏందిరా ఆ గోల పుస్తకాల్తీసుకొని చదవండి' పక్కవాటాలోంచి కేకేసింది నారాయణమ్మ.

మట్టిగోడలు

ఇంతలో బయట్నుంచి కేకేశాడు చాకలి నాగులు.

'అయ్యగారు లేడా నారాయణమ్మో'

'లేడన్నా' అంటూ బైటకొచ్చింది చేతులు కొంగుకి తుడుచుకుంటూ.

'ఇంస్పెట్టరంట. ఇస్కూలు తనికీ కొచ్చినాడంట' ఎదురుగా నిల్చొన్న ఇద్దరి వ్యక్తుల్ని చూపించాడు.

నోట మాటరాకుండా నిలబడిపోయింది నారాయణమ్మ.

క్షణంలో ఊరంతా పాకింది వార్త.

సంతకు పోయే వాళ్లంతా ఆగిబళ్లోకి తొంగి చూస్తున్నారు.

కుర్చీ ఒకటి తెచ్చేశాడు చాకలి నాగులు పెద్దిరెడ్డి ఇంట్లోంచి.

అందుతో ఆసీనుడయ్యాడు జయరాం.

వెంట వచ్చిన ప్యూను మంచినీళ్లు తెచ్చిచ్చాడు గ్లాసుతో.

జయరాం ఈమధ్యే ట్రాన్స్‌ఫరై వచ్చాడు ఆ బ్లాక్ డెవలప్ మెంటు ఆఫీసుకి.

చార్జి తీసుకొన్న పదిరోజుల్లోనే ఎవరూ తలపెట్టని కార్యం తలపెట్టాడు. ఆ ఊరికి సర్‌ప్రైజు విజిట్ వేసుకున్నాడు.

'అయ్యగార్యాడికి పోయినాడు' అక్కడ చేరిన జనం ప్రశ్నించుకుంటున్నారు.

'అయ్యగార్ని దిగవ చెరువు కాడ చేపలు పట్తాంటే సూశా' నన్నాడు బాలగుండోళ్ల కిట్టడు.

ఇంతలో 'అద్గో ఆడొస్తున్నాడయ్యగారు' స్కూలు వెనగ్గానున్న దారి వైపు చూపించాడు నాగులు.

ఒక చేతిలో గాలపు సివ పట్టుకొని, ఇంకోచేతిలో బుట్టతో వడివడిగా వస్తున్నాడు నారాయణ.

మహా ఆనందంగా వున్నాడు.

ఎవడి మొగం చూశానో గాని ఇయాళ చాలా చేపలు పడ్డాయనుకుంటూ బుట్టవైపు గర్వంగా చూసుకొన్నాడు.

ఒక్కసారిగా స్కూలు ముందు కూడిన గుంపుని చూసి అయోమయంలో పడిపోయాడు.

'ఏమైంది' ఆత్రుతగా అడిగాడు దగ్గర చేరిన వెంటనే.

'ఇస్కూల్లి ఇంస్పెట్టరొచ్చినాడొయ్యో' లోపలికి చూపించాడు నాగులు.

అంతలోనే జయరాం లేచి బయట కొచ్చాడు.

బుట్ట, గాలపుసివ జారి క్రిందబడ్డాయ్ నారాయణ చేతుల్లోంచి.

ఎండలో పడొచ్చాడేమో కళ్లు బైర్లు కమ్మాయ్.

'హోయ్! హోయ్' అంటూ, బైటపడి ఎగిరెగిరి పడుతున్న చేపల్ని పట్టుకోడంలో నిమగ్నమై వున్నారు పిల్లలు అమితోత్సాహంతో.

లోపలికి రమ్మని ఆహ్వానించాడు జయరాం.

తాగడానికి మంచి నీళ్లిప్పించాడు ప్యూనుచేత.

తర్వాత దాదాపు రెండు గంటలున్నాడు జయరాం.

పెద్దిరెడ్డి టిఫినుకు ఆహ్వానించినా టైంలేదంటూ వచ్చినదారినే వెళ్లిపోయాడు.

*   *   *

జయరాం, నారాయణ కల్సి ఏం మాట్లాడుకున్నారు ? ఆ తర్వాత జయరామేం చేశాడు ? నారాయణేం చేయగల్గాడు? మొదలగు ప్రశ్నలు సహజమేగాని వాటికి జవాబు మిగిలిన మట్టిగోడలు మాత్రమే! ఆ ఊళ్లో స్కూలెత్తేసినారనగానే కొట్టంపై ఇంతో అంతో మిగిలున్న పొప్ప మాత్రం తీయించుకొని తన గొడ్ల కొట్టంపై కప్పించుకున్నాడు పెద్దిరెడ్డి.


కొయ్యలూగత్రా మేమేసిందే అంటూ తలావొకటి చేతపట్టుకు పోయారు ఎగవవీధి వాళ్లు.

దిగవవీధివాళ్లు మాత్రం తాంప్పెట్టిన మట్టిగోడల్ని నిరర్థకమైనవిగా ఎంచి వదిలేశారు.

ఎండకు ఎండి, వానకు తడిసి కూలిపోయి చితికిపోతూ వున్నాయ్ ఇప్పుడవి !!

ఐనా పిల్లలు అప్పుడప్పుడూ దొంగాటాడుకోవడానికి మాత్రం ఉపయోగపడుతున్నాయ్ ...

విటమిన్లు మరియు ఖనిజములు మీ కుటుంబము యొక్క ఆరోగ్యమునకు ఎంతో అవసరము



వారికి తగినన్ని లభిస్తున్నాయా?

విటమిన్లు మరియు ఖనిజముల లోపముతో మీ కుటుంబపు ఆరోగ్యము పాడవవచ్చును అలసట జలుబు ఆకలి లేకపోవడము నిరుత్సాహము చర్మము మరియు పళ్ళ బాధలు మొదలైనవన్నీ అవసరమైన విటమిన్లు మరియు ఖనిజముల లోపమువల్ల మామూలుగా కలుగుతాయి

విటమిన్లు మరియు ఖనిజముల లోపము సమృద్ధియైన ఆహారములో కూడ ఉండవచ్చును కనుక మీ కుటుంబములో ప్రతి ఒక్కరికి నిశ్చయముగా యీ అవసరమైన పోషక పదార్థములు కావలసిన పరిమాణములో లభించుటకు వారికి రోజూ ఒక విమ్‌గ్రాన్ బిళ్ళ ఇవ్వండి

విమ్‌గ్రాన్‌లో ముఖ్యమైన 11 విటమిన్లు మరియు 8 ఖనిజ పదార్థములు ఉన్నాయి ఇనుము—రక్త వృద్ధికి చురుకుదనమును యిచ్చుటకు కాల్షియమ్—ఎముకలను మరియు పళ్ళను బలిష్ఠముగా చేయుటకు విటమిన్ — జలుబు రాకుండా అడ్డుటకు విటమిన్ ఎ—తేటయైన కళ్ళు మరియు ఆరోగ్యమైన చర్మమునకు విటమిన్ బి12—ఆకలిని అధికము చేయుటకు మరియు శరీర ఆరోగ్యమునకు ఇంకా యితర ముఖ్యమైన పోషక పదార్థములు ఉన్నాయి

విమ్‌గ్రాన్®

వివిధ విటమిన్లు మరియు ఖనిజములుగల బిళ్లలు
11 విటమిన్లు + 8 ఖనిజ పదార్థములు



SQUIBB®
SARABHAI CHEMICALS PVT. LTD.

® ఇ.ఆర్. స్క్విబ్ & సన్స్ ఇన్‌కార్పొరేటెడ్ వారి రెజిస్టర్డ్ ట్రేడ్ మార్కుకు చిహ్నం. దీని లైసెన్సుదారులు ఎస్‌సిపిఎల్.

ఒక విమ్‌గ్రాన్ మిమ్మల్ని రోజంతా శక్తివంతముగా ఉంచుతుంది

Sh Ipl HPMA 2A/74 T 1

అంతకని అనుబంధాలు

సీరియల్

పి యస్ శాస్త్రి

(గత సంచిక తరువాయి)

శ్యామసుందరం ఆలోచనల్లో పడి కొట్టుకు పోతున్నాడు. శిల్పం వెనక శిల్పాన్ని చూస్తూంటే అతని మనస్సు ఆ మధుర కళాఖండాల్ని సృష్టించిన వారి భావనా ప్రతిభకు, కౌశల్యానికి, దృఢదీక్షకు మౌనంగా జోహారు లర్పిస్తోంది.

"ఒరేయ్ శ్యామసుందర కవీ !" లక్ష్మీపతి కొంచెం గట్టిగానే పిలిచాడేమో హాల్లోని జనమంతా శ్యామసుందరంవైపుకు తిరిగారు తన ఆలోచనల్లోంచి బయటపడిన శ్యామ సుందరం ఉలిక్కిపడి కంగారుగా లక్ష్మీపతి వైపుకు చూసాడు. ఎంత సేపటినుండి పిలుస్తున్నాడో లక్ష్మీపతి !

"తిరిగ్గా నువ్వు ఆలోచనలు చెయ్యొచ్చు కాని ప్రస్తుతం వీళ్ళకు యీ శిల్పాలను గురించి చెప్పు!" అని గట్టిగా అని "నువ్వు చెప్పకపోతే, చెప్పమని నా ప్రాణంతీస్తారు!" అన్నాడు మెల్లిగా.

వాళ్ళు చెప్పమని అడగటం సహజమే ! ఎవరో ఒకరు అనాటి బౌద్ధ ధర్మాలను, శిల్పాలను, జాతక కథలను, శిల్పాలలో ఉద్దే శించిన దానిని గురించి చెప్పకపోతే ఆశిల్పాల సౌందర్యాన్ని ఆస్వాదించటం సాధ్యంకాదు. మనదేశపు మ్యూజియమ్‌లలోని కళాఖండాలను గురించి రేఖామాత్రంగానైనా చెప్పే గైడ్స్ లేకపోవటం పెద్దలోపం. శిలాఫలకాలనుగురించి చిన్న వర్ణనలు అక్కడ అతికించిన మాట వాస్తవమే ! కాని దాని అంతరార్థం తెలియని వారికి అది ఫలానా అని తెలిసి లాభమేమిటి?

శ్యామసుందరం తన ఆలోచనల నుండి తేరుకొని ఆ శిల్పాల కాలంలోకి వెళ్ళిపోయాడు. ఇక్ష్వాకరాజులు, వారి ప్రజలు, వారి సంస్కృతి, కాళాభిరుచి, మతసహనం, రాజుల, రాణీల ఔదార్యం అన్నీ వివరంగా ఏకరువు పెట్టాడు. బౌద్ధపు తొలినాళ్ళలో బుద్ధునికి సంకేతంగాబోధివృక్షాన్ని,స్తూపాన్ని, పద్మాన్ని, ధర్మచక్రాన్ని వాడటం క్రమక్రమంగా మహాయానకాలానికి బుద్ధుని మానవ రూపంలో చూపించటం,బౌద్ధం హీనయాన, మహాయాన, వజ్రయానాలుగా చీలిపోయి, దేశ దేశాలలో వ్యాపించటం చెప్పాడు. జాతక కథల గురించి వివరంగా చెప్పి అక్కడవున్న శశ జాతకం, మాంధాత జాతకం, శిబి జాతకం వగైరాలను గురించి బోధపరిచాడు. తరచుగా అక్కడి శిల్పాలలో కనుపించే మహాభి నిష్క్రమణం. మహావీరి నిర్వాణం గురించి కూడా వివరంగా చెప్పాడు.

"గౌతమ బుద్ధుని తల్లి పేరు 'మాయా దేవి' " మెల్లిగా అని నవ్వుతున్నాడు లక్ష్మీపతి. మాయ అతని వైపుకు తల త్రిప్పి చూసి చిన్నగా నవ్వింది. మిగిలినవాళ్ళు కూడా వాళ్ల నవుల్లో పాలు పంచుకున్నారు.

"మీరిందాకా 'ఇక్ష్వాక రాజు' లన్నారు తెలుగులో వున్న సామెత 'ఇక్ష్వాకుల కాలం నాటిది' అనేది వీళ్ళని గురించే నాండీ?" సుమిత్ర శ్యామసుందరాన్ని ప్రశ్నించింది.

"అవునండీ! ఈ తెలుగు దేశపు ఇక్ష్వాకుల గురించినదే ఆ సామెత!..." అంటూ యింకా యేదో చెప్పబోతున్నాడు శ్యామసుందరం.

"నాయనా సుందరం ! ముందు టూకీగా యీ శిల్పాల్ని గురించి వీళ్లకు చెప్పేస్తే బయటకు వెళ్ళి వివరంగా మాట్లాడుకోవచ్చు. మన వెనకాల వాళ్లకి మనం అడ్డంగా వుండం. బయటకు పోదాం తొందరగా రా !" లక్ష్మీపతి హెచ్చరించాడు.

> *జరిగినకథ : 1* నవలా చిత్రీకరణ కొరకు స్నేహితుడు లక్ష్మీపతితో నాగార్జునసాగర్‌కు వచ్చిన శ్యామసుందరానికి తోటివిహారయాత్రికులు సౌమిత్రి, మాయ, కల్పన, కాంచనలతో పరిచయ మౌతుంది.

మొట్టమొదట కనిపించిన విహార, చైత్యాల ఫలకాలపై కనుపించినంత స్ఫుటంగా కనిపించవు, ఆ తరువాత శిల్పాలు. కనుక వాటిని గురించి కొద్దికొద్దిగా చెబుతూ శ్యామసుందరం వాళ్లని మ్యూజియం చుట్టూ త్రిప్పాడు. ఆ మ్యూజియం భవనానికి ముఖ ద్వారం కాక మిగిలిన మూడు వైపులా కూడా ద్వారాలున్నాయి. మ్యూజియంలో అటెండెంట్లు వున్నారు కాని శిల్పాలను, కళాఖండాలను యాత్రికులెవరూ ముట్టుకో కుండా చూడటమే వాళ్లపని !

చాలా బుద్ధ ప్రతిమలు కనిపిస్తాయి కాని చాలావాటికి శిరస్సులు లేవు. ఏ క్రూరులు చేసిన కిరాతక కృత్యానికో బలయ్యి ఉంటాయి వాటి శిరస్సులు. బద్ధుని భుజంపై వున్న వస్త్రాన్ని ఎంత అందంగా చెక్కారో ఆ నాటి శిల్పులు.

నాగరికతలో అత్యున్నత స్థాయికి చేరిన యీ ఆంధ్రజాతిలో అంతర్గతంగా కొంత కర్కశత్వంకూడా ఉండేఉంటుంది. అందువల్లే అద్భుత కళా ఖండాల్ని, సున్నం తయారు చేసుకోవటానికి కరిగించ కలిగారు, కొన్ని చోట్ల ! మరికొన్నిచోట్ల స్తూపాల, విహారాల లోని యిటుకల్ని పెళ్లగించి తమ యింటిగోడలకు వాడుకున్నారు. మరికొన్ని బౌద్ధ ఆరామాల్ని శిథిలమయ్యాక గొడ్లపాకలుగావాడు కుంటున్నారు. తమ ప్రాచీనతపై, సంస్కృతి పై కబుర్లలో చూపించేశ్రద్ధ, గొప్పగౌరవం. తమ ప్రాచీన సంస్కృతీ కేంద్రాలను, కళాఖండాలను భద్రపరచి కాపాడి, ఆచరణలో చూపిస్తే ఎంత బావుండును !

ఆలోచనల లోంచి, మ్యూజియంలోంచి వొకేసారి బయటపడ్డాడు శ్యామసుందరం ! అతని వెనకే అమ్మాయిలు, లక్ష్మీపతి కూడా బయటకు వచ్చారు.

"చరిత్రకందని రోజుల్లో ప్రజలుపయోగించిన ఆయుధాలు ఎంత వింతగా ఉన్నాయో !

కొంత నాగరికత రాగానె తయారు చేసిన మృణ్మయ పాత్రలు వేరువేరు రంగుల్లో ఎంత రాజాకుగా ఉన్నాయి! మానవ జాతి చరిత్ర మొత్తం, పరిణామాన్ని చెందుతూ ఏదో ఒక ఉన్నతలక్ష్యం వైపు సాగిపోవటంలా కనుపిస్తోంది!'' సుమిత్ర తన ప్రక్కనున్న మాయతో అంటోంది.

శ్యామసుందరం కుతూహలంగా ఆమెవైపు చూశాడు. నిజమే! సుమిత్ర చెప్పినట్టు మానవజాతి చరిత్ర పరిశీలిస్తే ఏదో ఉన్నత లక్ష్యం వైపుకు పురోగమించటమే .మానవుని కర్తవ్యంలా కనుపిస్తుంది. 'తృప్తి'అనేది లేదీ మానవుడికి! ఈ అమ్మాయిలో చక్కని విచక్షణాజ్ఞానం వుంది. బహుగ్రంథ పరిశీలనం మూలాన్ని కాని యీ విషయం తొందరగా బోధపడదు. కనుక యీ సుమిత్రలో భాహ్య సౌందర్యానికి తోడు తెలివితేటలుకూడా ఉన్నాయన్నమాట. తనఆలోచనకు తనకే నవ్వొచ్చింది శ్యామసుందరానికి. అందంగా వున్న వాళ్ళకి తెలివితేటలుండకూడదని శాసనమేమన్నా వుందా?

''ఒరేయ్ శ్యామసుందరం! ఆ మిగిలిన వేవో చూపించేస్తే అమ్మాయిలు వెళ్ళిపోతామంటున్నారు. లాంచీకి వేళమించి పోతూందని భయపడుతున్నారు!'' లక్ష్మీపతి శ్యామసుందరాన్ని హెచ్చరించాడు.

శ్యామసుందరం వాళ్ళని తీసుకువెళ్ళి మ్యూజియం భవనానికి దగ్గరలోనే వున్న రెండు చిన్న దేవాలయాలను చూపించాడు. వాటిలో విగ్రహాలులేవు. ద్వారపాలకుల్ని చిత్రించిన తీరునుబట్టి అందులో ఒకటి విష్ణాలయమని తెలుస్తోంది. నిరాడంబరంగా ప్రస్తుత దేవాలయాల గర్భగుడులను పోలి వున్న ఆ దేవాలయాలు దైవప్రార్థనకు కావలసిన ప్రశాంత వాతావరణాన్ని కలిగిఉండి ఉంటాయి. దక్షిణ భారత దేశంలో హిందూ దేవాలయా లన్నింటిలోను అతి ప్రాచీన దేవాలయాల అవశేషాలు యీ నాగార్జున కొండ లోయలోనే లభించాయట! 'సర్వదేవ దేవాలయం అష్టభుజస్వామి' అనే విష్ణు దేవాలయం శిథిలాలు యీ విషయాన్ని ధృవపరిచాయట!

అక్కడ నుంచి అంతా కలిసి పునర్నిర్మించిన స్నానఘట్టానికి వెళ్ళారు. శ్యామసుందరం వాళ్ళతో''ఈ స్నానఘట్టం ముందు క్రింద ప్రవహించే కృష్ణానదీ తీరాన్ని వుండేది కాని యిక్ష్వాకుల కాలం దాటాక కృష్ణానది ప్రవాహం మారిపోవటంతో యీ స్నానఘట్టం నీటికి దూరమై మట్టిలో కప్పబడి పోయింది. ఈ స్నానఘట్టం ఎంత పెద్దదో చూసారా? ఆనాటి ప్రభువుల కళాభిరుచిని తెలుపుతోందీ స్నానఘట్టం'' అంటూ ఆ మెట్ల మీదగా క్రిందకు దింపి దాని సౌందర్యాన్ని బోధపరిచాడు.

అందంగా వరుసలు వరుసలుగా ఉన్న ఆమెట్లు యీనాడే నిర్మించినంత సుందరంగా ఉన్నాయి. రిజర్వాయరు పూర్తి మట్టాన్ని చేరినప్పుడు నీళ్ళు ఆ మెట్లవద్దకు వస్తాయట. అప్పుడు మళ్ళీ ఉపయోగంలో పడుతుందా స్నానఘటం. ఈనాటి విహార యాత్రికులు అక్కడ స్నానాలు చేసినా, బుద్ధుని అనుయాయులొకవైపున బౌద్ధ 'త్రిరత్నాలను' పఠిస్తూంటే మరోవైపున వైదిక మతానుయాయులు సూర్యునికి అర్ఘ్యం సమర్పిస్తూ మంత్రాలు చదువుతూంటే, ఉన్నప్పటి అందం వస్తుందా అస్నాన ఘట్టానికి? శ్యామసుందరం ఆలోచనల్లో వున్నాడు.

ఎండ ఎక్కువగా ఉండటంతో ఆ స్నాన ఘట్టం మొత్తం తిరిగి వచ్చేసరికి అందరికీ నీరసాలొచ్చాయి. ఈ నాటి ప్రమాణాలతో చూసిన అది చాలా పెద్ద స్నాన ఘట్టమే!

''కోట గోడ దాటి లోపలికి వెళ్ళి మిగిలిన నిర్మాణాలు చూద్దామా?'' లక్ష్మీపతి అమ్మాయిల్ని ప్రశ్నించాడు.

''ముందు కడుపులో ఏమన్నా పడితేనే కాని నేనింక ముందుకు నడవలేను బాబూ!'' మాయ నవ్వుతూ జవాబిచ్చింది.

'అవును పాపం! 'అబలలు' అందులో అసూర్యంపశ్యలుకదా'లక్ష్మీపతిఎగతాళిచేసాడు.



"మేమేం అబలలంకాదు! ఈ కొండ అంతా తిరిగి వచ్చేకే కాఫీకి వెడతాం!" కల్పన, కాంచన రోషంగా జవాబిచ్చారు.

సుమిత్ర నవ్వుతోంది.

అతకని అనుబంధాలు

"నోనో! మీరింత సీరియస్‌గా తీసుకుంటారనుకోలేదు నేను! సరదాగా అన్నానంతే! ఇక్కడికి దగ్గరలోనే కేంటీన్ వుంది. అక్కడ టిఫిన్ చేసి తరువాత మిగిలినవి చూద్దాం" అంటూ లక్ష్మీపతి సర్దిచెప్పి వాళ్లని కేంటీన్ వున్న వైపుకు తీసుకు వెళ్లాడు.

మాయ కృతజ్ఞతా పూర్వకంగా లక్ష్మీపతి వైపుకు చూస్తోంది. సుమిత్ర ఆలోచనలో నడుస్తున్న శ్యామసుందరాన్ని పరీక్షగా చూస్తోంది. కల్పన, కాంచన తమలో తామేదో మాట్లాడుకుంటూ, మధ్య మధ్య వీళ్ల వైపుకు చూస్తున్నారు. మనుషులకి సాధారణంగా తమ వంటి స్వభావం వున్న వ్యక్తులు తొందరగా నచ్చుతారు! తమ మీద తమకి వుండే ప్రేమే మిగిలిన వారిపై కూడా ప్రసరించి వారి గుణగణాల్ని మెచ్చుతుందేమో! కనకనే ఒకే రకపు స్వభావాలున్న మాయ, లక్ష్మీపతి; శ్యామసుందరం, సుమిత్ర పరస్పరం, ఆకర్షించబడి వుంటారు.

కేంటీన్‌ను కొండ అంచుమీద నిర్మించారు. కొండ కొననుండి ముందుకు చొచ్చుకుపోయిన ఆ భవనం చూడటానికి బాల్కనీలా వుంటుంది. కోకోకోలా, లిమ్కావంటి కూల్ డ్రింక్సే కాకుండా ఫలహారాలుకూడా వున్నాయక్కడ. అది వొట్టి ఫలహారశాలగానేకాకుండా దృశ్య కేంద్రంగా కూడా ఉపయోగపడుతుంది. దూరంగా ప్రవహించే నదీప్రవాహాన్ని దాటి తూర్పుకనుమలు. వాటిని తాకుతూ చాలా నెమ్మదిగా ప్రవహించే నది. ఆ కొండల మీద కనుపించే పచ్చని చిట్టడవులు. మరీదూరంగా వున్నకొండలు నీలపు రేఖలా ఆకాశాన్నిభూమిని విడదీస్తున్నట్టుగా కనిపిస్తాయి. ఎండకు తళతళ మెరిసే రిజర్వాయరు నీరు, కళ్లను చెదరగొట్టి మనసును ఆకట్టుకుంటుంది.

ఆ దృశ్యంచూసి అమ్మాయిలంతాముగ్ధులై పోయారు.

"సౌందర్య దృష్టి వున్నవాళ్లు యిటువంటి అందాలకి ఎలా అంధులు కాగలరు? తిండియావ వున్న విహార యాత్రికులు ఎక్కడికి వెళ్లినా తిండి గొడవ మానుకోలేరు!" శ్యామసుందరం కేంటీన్‌లో సర్వరు టిఫిను తేవటం ఆలస్యమైందని కేకలు పెడుతున్న ఓ బడా సేట్‌గారిని చూసి తనలో తను అనుకున్నాడు.

మెల్లిగా కబుర్లు చెప్పుకుంటూ టిఫిను చేయటం పూర్తిచేసిన మాయ, కాంచన, కల్పనలు కూల్‌డ్రింక్ సీసాలు చేతిలో పట్టుకుని కేంటీన్ నాలుగువైపులాతిరుగుతున్నారు సుమిత్ర క్రింద నదీతీరంలో ఏదో గమనిస్తున్న శ్యామసుందరం దగ్గరకు వచ్చింది.

క్రింద నదిలోని నీటి అంచున ఓ నెమలి పురి విప్పి గంభీరంగా అటూ యిటూ కదులుతోంది. ఎండకు నెమలి కన్నులన్నీ అందంగా మెరుస్తున్నాయి.

"మాయా,కాంచనా రండిరండి! ఇక్కడో నెమలి వుంది."ఆనందంతోఅరిచింది సుమిత్ర.

మాయా,కాంచనలు కల్పననుకూడా తీసుకుని గబగబా వచ్చారక్కడికి.

"అబ్బ ఎంత బావుందో ఆ నెమలి" అని చప్పట్లు కొడుతున్నారు. వీళ్ల కోలాహలం చూసిన లక్ష్మీపతి కూడా అక్కడకు చేరాడు.

'జూ'లో నెమలిని చూడటం వేరు. ప్రకృతి సిద్ధ వాతావరణంలో స్వేచ్ఛగా సంచరించే నెమలిని చూడటం వేరు. ఎన్ని సౌకర్యాలు కలిగించినా ఎంత కృత్రిమంగా సహజ వాతావరణం కల్పించాలని ప్రయత్నించినా 'జూలోని నెమలికి' స్వేచ్ఛగా బయట తిరిగే నెమలి అందం రాదు! కనుకనే మన పూర్వీకులు 'స్వేచ్ఛా విహంగం' అన్నారు కాబోలు!

పురి విప్పిన నెమలి అందాన్ని చూసి మురిసిపోతున్న శ్యామసుందరానికి ఎవరో రాయి విసరి దాన్ని బెదరగొట్టడం బాధ కలిగించింది. కంగారుగా ఎగిరిపోయిందది. వెనుకకు తిరిగిచూస్తే తను చేసిన ఘన కార్యానికి పళ్లికిలుస్తున్న ఓ పెద్ద మనిషి కనిపించాడు. 'అందాన్ని చూసి సహించలేని మూఢులు' అని నిట్టూర్చాడు అతను.

మాయ, లక్ష్మీపతితో "ఏమండీ యింక కోట లోపలకు వెడదామా" అంటూ నవ్వింది.

"చిత్తం మహారాణీ!" లక్ష్మీపతి కూడా నవ్వాడు. అంతా గొల్లున నవ్వారు.

రాజులు, రాణీలు, ప్రాసాదాలు, కోట అన్నీ నశించిపోయాయి. కోట గోడ మాత్రం గంభీరంగా నిలిచింది!

ఆ విజయపురి కోటగోడ దాటించి శ్యామసుందరం వాళ్లని లోపలకు తీసుకుపోయాడు. లోపల ద్వీపం పొడవునా ఒక తారు రోడ్డు వుంది. ఆ తారు రోడ్డుకు రెండు వైపులా క్రింద లోయలో దొరికిన శిధిలాలని జాగ్రత్తగా పునర్నిర్మించారు. కోటగోడ దాటగానే నేలమీద రాతికీ రాతికీ మధ్య వున్న సందులలో వేసిన మొక్కలు, రక రకాల పుష్పాలతో గాలికి

అల్లల్లాడుతూ స్వాగతం పలుకుతున్న ట్లుగా తలలూపుతాయి. ఎక్కడ చూసినా 'బోగన్ విల్లాలు' తమ ఎర్రపువ్వులతో ఆకర్షిస్తాయి. నీళ్ళు, సంరక్షణా అక్కర్లేని ఆ చెట్లు అంత అందమైన పువ్వుల్ని అందివ్వటం ప్రకృతిలోని వింతల్లో వొకటి!

ఒకదాని వెనుకగా వొకటి పునర్నిర్మించిన, మహా చైత్యం, స్తూపాలు. సింహాళ విహారం, విశ్వ విద్యాలయం, చిన్న చైత్యం. పాత రాతి యుగపు సమాధులు, అశ్వమేధ ఘట్టం మొదలైనవికనిపిస్తాయి. ఇవి అన్నీ పునాదుల్లోనే మిగిలాయి చాలావరకు. ఒక చైత్యం మాత్రం మూడు అడుగుల గోడతో వుంటుంది. మరో విహారంలో బుద్ధుని నిలువెత్తు విగ్రహాన్ని నిల బెట్టారు. ఆ కట్టడాలలో చాలాభాగం ఇటుకల్తో నిర్మించినవి.

వాటి వివరాలు చెబుతున్న శ్యామసుందరం హటాత్తుగా ముందుకు వెళ్లి విహారపు యిటుకల్లో వొకదాన్ని పెల్లగించి జేబులో వేసుకు వెళ్లాలనుకుంటున్న వో సూటు వాలా చెయ్యి పట్టుకుని ఆపాడు.



ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు జూలై 14వ తేదీన పోచంపాడు ప్రాజెక్టు నీటిని విడుదల చేస్తున్న దృశ్యం.

"మీరు యిక్కడికి వచ్చిన చిహ్నంగా యీ యిటుకను తీసుకు వెడదామనుకుంటున్నారు. బాగానే వుంది. కాని మీలాగే ప్రతీవారూ తలో యిటుకా తీసుకువెళ్లితే చివరకు యిక్కడేం మిగుల్తుందో ఆలోచించారా? టిబెట్, చైనా, జపాన్ మొదలైన ప్రాంతాల్నించి యీ స్తూప, విహార, చైత్యాలను భక్తితో దర్శించాలని వచ్చే

వాళ్ళు ఎంత బాధపడతారో ఆలోచించారా ?" శ్యామసుందరం ఆవేశంగా అంటున్నాడు

"అయామ్ సారీ" అంటూ ఆ వ్యక్తి ముందుకు సాగిపోయాడు.

అతకని అనుబంధాలు

"చదువుకున్నవాళ్ళే మ్యూజియంలోని వస్తువుల్ని 'చూడాలే తప్పతాకరాదు' అని తెలిసినా వాటిని కూడా తీసుకువెళ్ళాలని ప్రయత్నిస్తే ఇంక చదువురాని వారెల్లా ప్రవర్తించాలి?" శ్యామసుందరం ఆవేశం యింకా తగ్గలేదు.

"చదువుకోనివారే నయం! ఆ దూరంగా వెళ్ళే పల్లెటూరి యాత్రికుల్ని చూడండి! ఎంతదూరంగా నడుస్తూ భక్తితో చూస్తున్నారో ఆశిధిలాల్ని! వాళ్ళనంటే వొప్పుకోను!" మాయ నవ్వుతూ జవాబిచ్చింది.

"ఒరేయ్ సుందరం! నువ్విలా ఆవేశపడి లాభంలేదు. జనంలో ప్రాచీన సంస్కృతీ, ప్రతీకల్ని భక్తితో చూసుకునే జాగృతి, వస్తే తప్ప ఎంతమందికని యిలా చెబుతూ కూర్చోగలవు?" లక్ష్మీపతి శ్యామసుందరం ఆవేశాన్ని తగ్గించబోయాడు.


"నువ్వన్నది నిజమే! కాని ఎవరో వొకరు వారికి చెప్పటం ప్రారంభించకపోతే ఎలా? ఈ శిధిలాలను యీ కొండపై పునర్నిర్మించడానికి మన శాస్త్రవేత్తలు ఎంత శ్రమించారో ఆలోచిస్తే, ఎవ్వరూ వాటిని తాకి, పెళ్ళగించి, పాడుచేయటానికి ప్రయత్నించరు! ఇంత పెద్దపెట్టున శిధిలాలను పునర్నిర్మించి వొకద్వీపం మొత్తాన్ని మ్యూజియంగా మార్చటం ఆసియాలో కంతటికీ యిక్కడ మాత్రమే జరిగింది తెలుసా! వాళ్ళశ్రమను అభినందించి, వేలేండ్ల శిధిలాలను మనకోసం భద్రపరిచిన శాస్త్రజ్ఞుల కృషికి కృతజ్ఞతతో శిరస్సు వంచుకుని, జోహార్లర్పించాలి మనం! దానికి బదులు వాటిని పెల్లగించటం, వాటిపైకి ఎక్కి గంతులు వేయటం, తమపేర్లు వాటిపై చెక్కుకోవాలని తహతహ లాడటం! సిగ్గులేదీ మనుషులకు! ఎందుకూ కాకపోయినా ఆ శిధిలాల ప్రాచీనతకైనా, గౌరవం చూపించ వచ్చునే!" శ్యామసుందరం గొంతు పూడిపోయింది ఆవేశంతో.

"ఆవేశపడకు సుందరం!" లక్ష్మీపతి శ్యామసుందరం దగ్గరకొచ్చి భుజం తట్టాడు.

"ఈ శిధిలాలకు వాచ్‌మెన్‌ను పెడితే బావుండేదేమో!" సుమిత్ర నెమ్మదిగా అంది.

"ఇన్ని అవశేషాలకు ఎంత మందిని నియమించగలదు మన బీద ప్రభుత్వం! ప్రజలలోనే పురావస్తువులపై గౌరవం పెరగాలి! భక్తిరావాలి! ఆరకం చైతన్యం వచ్చేవరకు

మృత్యువును ఎదిరించే "ప్రాణాంతక దుముకుడు"



దాని సంగతి అంతః స్విష్‌తో క్షౌరం చేసుకునే వారిని ఎవ్వరూ ఓడించ లేరు

(కాని అతని రాబోయే సాహస కృత్యంలో అతనితో కలిసి పనిచేయవచ్చును)

అతకని అనుబంధాలు

మనకు మోక్షంలేదు !" కాంచన గంభీరంగా జవాబు చెప్పింది.

శ్యామసుందరం ఆశ్చర్యంగా చూసాడు నిశ్శబ్దంగా ఉండే యీ అమ్మాయి యింత సునిశితంగా ఆలోచించ కలదా ? సరిగ్గా తన చెప్పబోయిన భావాన్నే ఆమె చెప్పింది మెచ్చుకోలుగా ఆమెవైపు చూసాడు శ్యామ సుందరం.

అక్కడ నుండి కదిలి వాళ్లు మెల్లగా మిగిలిన నిర్మాణాల వైపుకు వెళ్లారు. వాటిని గురించి తను చదివిన విషయాలను, తన దగ్గరవున్న పుస్తకంలోని వివరాలను శ్రద్ధగా చెబుతున్నాడు శ్యామసుందరం.

చైత్యగృహం దగ్గరకు చేరిన శ్యామసుందరం మనస్సు బాధతో మూలిగింది.

ఇద్దరు విహార యాత్రికులు ఆ చైత్య గృహంలోని స్తూపం ఎక్కి కూర్చుని ఇంకో మిత్రుడిచేత ఫొటో తీయించు కుంటున్నారు

ఆ స్తూపం తాము గొప్పగా చెప్పుకునే బుద్ధుని స్వరూపానికి ప్రతీక అని తెలియని అజ్ఞానులు వాళ్లు ! వేల యేండ్ల క్రిందట అనేక బౌద్ధ భిక్షువులు అమిత భక్తితో ఆరాధించిన ఆ స్తూపంపై చీకూ చింతా లేకుండా ఎక్కి కూర్చుని ఫొటో తీయించు కుంటున్నారంటే భారతీయులు తమ సంస్కృతిని, చరిత్రను, అధ్యయనం చెయ్యటంలో ఎంత వెనుకబడి వున్నారో తెలిసి ఏడుపు వస్తుంది! ప్రాచీన శిధిలాలను దర్శించాలను కున్నప్పుడు 'వేలం వెర్రి'గా కాక వాటి చరిత్రల్ని కొద్దిగానైనా చదివి బయలుదేరు దామనే సద్బుద్ధి మనవాళ్ల ల్లో ఎప్పటికి కలుగుతుందో! బాధతో కళ్లు మూసు కున్నాడు శ్యామసుందరం !

"అరె! టైమయిపోయింది ! లాంచీ వెళ్లి పోతుందేమో !" లాంచీ గుర్తుకువచ్చిన కల్పన కంగారు పడింది !

"అవునవును ! పదండి పోదాం ! అసలే వొక్క లాంచీయే వుందట ! ఇది తప్పితే రేపు ఉదయం వరకూ యిక్కడే వుండి పోవాలి !" లక్ష్మీపతి కూడా కంగారు పడ్డాడు.

గబగబా నడుస్తూ అంతా లాంచీల రేవు దగ్గరకు చేరారు.

(ఇంకా వుంది)

ఒక్క మనిషి నవ్వడేం ?

(16 వ పేజీ తరువాయి)

మరో వారానికి రంగనాథంకి బదిలీ అయింది అతని పిడోక్కలు సమావేశం కూడా ఎన్నో వెర్రి బాగుల వాడిగా నిరూపించింది కారణం — ఆ వేళ నేను మావాళ్ళందరినీ నవ్వించి తీరాలని నిశ్చయించుకుని, విఫలుణ్ణి కావటమే!

వీటన్నిటికంటే నన్ను పిచ్చెంక్కించేసిన సంఘటన గురించి చెప్తాను

రంగనాథంకు బదులుగా గుంటూరు నుంచి చలపతి వచ్చేడు అతనికి సీట్లో పనిగురించి తెలియజేసే బాధ్యత నా మీద పడింది రెండు రోజులు అతను నా ప్రక్కనే కూర్చున్నాడు నేను ఎన్నెన్ని విషయాలో మాట్లాడేవాణ్ణి ప్రసంగ వశాత్తూ నా వ్యక్తిగత చరిత్రా కొంత చెప్పేను అతన్ని గురించి విచారించేను కాని, చలపతికి మాత్రం — "ఆ — వూ" లు తప్ప సమాధానాలుండేవి కావు కొత్తగిదా కొంచెం "రిజర్వ్‌డ్"గా వుంటున్నాడనుకున్నాను

మరో పది రోజులు గడిచేయి

ఓ రోజు ఆఫీసుకు రాగానే — ఆ నాడు ఎందుకో నన్ను కలిగించిన — దినపత్రికలోని విశేషాలు చలపతితో ముచ్చటించసాగేను నేను రెండు క్షణాలు మాట్లాడిన తర్వాత అతన్నాడు, "సత్యంగారూ నాకు ఇలా మాట్లాడుతూ వుండటం యిష్టం లేదు"

నేను విస్తుపోయేను మరేమీ మాట్లాడలేక పోయేను

అంతే —

ఆ నాటి నుంచి నాలో తీవ్రమైన ఆలోచన బయల్దేరింది నా జీవితం ఇరుకైపోతున్నట్లు, నా బ్రతుకు గూటిలో చీకటి పరచుకుంటున్నట్లు, నా ఆయు ప్రమాణం తగ్గిపోతున్నట్లు! బాధ ఎక్కువ కాసాగింది

ఆ సాయంత్రం ఇంటి నుంచి ఉత్తరం వచ్చింది నాకు

అమ్మకు దగ్గుతెరలో రక్తం పడుతున్నట్టూ, తమ్ముడు కాలేజీకి వెళ్ళటం లేదనీ, చెల్లెలు శాంతకు మాట్లాడిన సంబంధంవాళ్ళు అమ్మ జబ్బు తెలుసుకుని — తమకే సంబంధం వద్దన్నారనీ చివర్లో నాన్న వ్రాసేడు — "నువ్వు ఎప్పుడు రమ్మంటావో రాస్తే — అందరం వస్తాము త్వరలో సమాధానం రాయగలవు" అని

రెండు రోజులు తర్వాత నాన్న కోరిక ప్రకారం ఆయనకు సమాధానం రాసేను

— నేనిప్పుడు ఒక ఇంగ్లీషుమీడియం ప్రైమరీ స్కూల్లో టీచర్ని!

నాముందు రోజుల్లో నవరత్నాలు రాశిగా రాలుతూ వుంటాయి!!

కనువిప్పువంటింది. శ్యామల—సుధాకర్ పాత్రలు మా హృదయాలలో చెరగని ముద్రవేసినవి.

ఈ కథను రచించిన శ్రీనివాస్— సినిమాల గురించి పూర్తి వివరాలు తెలుపుతున్న "శ్రీనివాస్ ఒకరేనా?"

ఇ. శివరాములు, ఇ. గాయత్రీ లత (షాద్‌నగర్)

[*ఒకరు కారు]

ఉత్తరాలు

(5 వ పేజీ తరువాయి)

"మాయదారి మల్లిగాడు" చిత్రం ద్వారా బాగ తెరకెక్కిన మంజుల ముఖ చిత్రం (12—7—74) చాల ఆకర్షణీయముగా యున్నది.

—కె. జగన్నాథరాజు పంతులు, గా॥ రాజు (చీపురుపల్లి)

"ధర్మపథం"

ఈ శీర్షికలో శ్రీ "ఎలుసు వేంకట రమణయ్య" గారు మాకు తెలియని విషయాలను ఎన్నింటినో తెల్పుచున్నారు. వీరికి మా ధన్యవాదాలు నిజంగా చెప్పాలనుకుంటే ఈ పత్రికలో మమ్మల్ని అందరిని ముఖ్యంగా ఆకర్షించేది ఇదే ఈ "ధర్మపథం".

19—7—74 నాటి వార పత్రికలో లోకంలోని జనుల గురించి చాలా బాగా వివరించారు. నిజంగా లోకంలోని జనులందరు ఒకే విధంగా ఉండరు కదా!

రావకొండ గంగాధర్ విద్యాధర్, చంద్రకళ (జగిత్యాల)

ఫాలాక్షుని డైరీ

(7వ పేజీ తరువాయి)

వల్ల మనదేశపు తేనెటీగలకు కూడా యీ జబ్బు పట్టవచ్చనీ, కనుక ప్రభుత్వం తగు శ్రద్ధ తీసుకోవాలని కూడా ఆశాఖ అన్నదట.

విదేశాల నాశ్రయించిన విజ్ఞానవేత్తలు!

మనదేశంనుంచి విజ్ఞానవేత్తలందరూ యునైటెడ్ స్టేట్స్ పోతున్నారని, అలా వారందరూ పోవడంవల్ల మన దేశానికి తట్టుకోలేనంత నష్టం వస్తోందని మన దేశపు తత్సంబంధ శాఖవారు బయల్పరిచారట. 1970 వ సంవత్సరంలో 3141 మంది డాక్టర్లు మనదేశం వదలి యునైటెడ్ స్టేట్స్‌లో స్థిరపడ్డారని, తత్ఫలితంగా భారతదేశానికి తీరని నష్టం వాటిల్లిందనీ, యీ డాక్టర్లవల్ల అమెరికాకు 6563 మిలియన్ల లాభం చేకూరిందనీ కూడా ఆశాఖ అన్నదట. మనదేశం వదలిపోయిన ఒక్కొక్క డాక్టరువల్లా దేశానికి 1, 72, 500 రూపాయలు నష్టమనీ, యు. ఎస్. కు 1875000 లాభమనీ కూడా ఆశాఖ అన్నాదట. బ్రెయిన్ డ్రెయిన్ నంగనెద్ది!

నూతిని త్రాగిన హరిజనుని అసువు

బిహార్‌కు చెందిన శ్రీ నిధి అనే హరిజన ఉపాధ్యాయుడు నోగ్రాం వెళ్లి అక్కడి బోరింగు నూతిలోంచి పంపుతో నీరు త్రాగితే ఆ వూరివారంతా చేరి హరిజనుడు నూతిని మైల పరిచాడని అతన్ని పట్టుకుని వృత్తి నుండి తొలగించడమేగాక అతని జేబులో నిడబ్బుని చేతివాచీని కూడా వూడలాక్కున్నారట ఇది జులై ఒకటోతేదీన జరిగిందట

* *

రామణపల్లెలో కూలీ చెల్లింపు విషయంమీద జరిగిన తగాదాలలో హరిజనులు ఆవూరి కామందులు పైవారిని కూలీలుగా తెచ్చుకోడానికి ఒప్పుకోనందువల్ల ఆవూరివారంతాచేరి హరిజనవాడను తగలబెట్టారట తత్ఫలితంగా నోనూరు పాకలు దగ్ధమయ్యాయట కత్తులు గొడ్డళ్లు రాళ్లుకూడా రువ్వుకున్నారట

Printed and Published by S NageswaraRao at the Andhra Patrika press MallikarjunaRao Street Gandhinagar Vijayawada 3 Editor S Radhakrishna

Regd. No. H/VJ-41 ANDHRA SACHITRA VARA PATRIKA

